

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 303 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, ఫిబ్రవరి, 6, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



### ఢిల్లీలో ప్రశాంతంగా ముగిసిన

# పోలింగ్

- మొత్తం 70 స్థానాలకు ఎన్నికలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 1.56 కోట్ల మంది ప్రజలు
- 5 గంటల సమయానికి 56 శాతం పోలింగ్
- ఉదయాన్నే ఓటు హక్కువినియోగించుకున్న ప్రముఖులు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా
- అరవింద్ కేజ్రీవాల్, అదితి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ
- మనిష్ సిసోనిడియా, పలువురు కేంద్ర మంత్రులు తొలి గంట లోనే ఓటింగ్



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు ఓటు హక్కు విని యోగించుకున్నారు. . ఈ ఎన్నికల ఫలితాలను ఫిబ్రవరి 8న ప్రకటించను న్నారు. సాయంత్రం 6:30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. కాగా నేటి మధ్యాహ్నం 5 గంటల వరకు 56 శాతం ఓటింగ్ నమోదైంది.. ఇది ఇలా ఉంటే ఈసారి ఢిల్లీ ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అదే సమయంలో, ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ జరుగుతుంది. ఇందుకు గానూ 13 వేల 766 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 1.56 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇక ఢిల్లీలో 58 జనరల్, 12 ఎస్సీ రిజర్వ్ సీట్లు ఉన్నాయి. 83.49 లక్షల మంది పురుషులు.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇక 20 నుంచి 29 ఏళ్ల వయసు ఉన్న యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలు కాగా ఇక 2.08 లక్షల మంది ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్నారు.



### కుంభమేళాకు పోటెత్తుతున్న

# భక్తజనం..

## పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి5 : అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు..

తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు.
మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.
ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమే ళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.



# కాంగ్రెస్ పార్టీ మీ అయ్య జాగీరా?



## నోటీస్ పై తీన్మార్ ఫైర్

**హైదరాబాద్,ఫిబ్రవరి,5, తెలంగాణ పత్రిక :**
"నాకు నోటీసులు ఇవ్వడానికి మీరెవరు, కాంగ్రెస్ పార్టీ మీ అయ్య జాగీరా?" అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తనకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ ఆశయాలతో కాంగ్రెస్ పార్టీని పది కాలాల పాటు కాపాడాలనుకునే వారికి తమతో ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన స్పష్టం చేశారు. "నాకు నోటీసులు ఇవ్వడానికి మీ అయ్య జాగీరా? కాంగ్రెస్ పార్టీ బీసీల పార్టీ" అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలదని ఆయన పేర్కొన్నారు.

### పార్టీలో ఉన్నావో.. లేదో

# డిసైడ్ చేస్కో

## తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క ఫైర్




**హైదరాబాద్,ఫిబ్రవరి,5, తెలంగాణ పత్రిక :**
కులగణననివేదికపై మంగళవారం అసెంబ్లీలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యా ఖ్యలు అధికార పార్టీని ఇరకాటంలోపెట్టాయి. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్చిం తపండు నవీన్ కులగణన నివేదిక తప్పులతడక అని కాల్చేయాలంటూ పిలునిచ్చారని సభకు దృష్టి తీసుకొచ్చారు. అదేవిధంగా మరోవైపు తీన్మార్ మల్లన్న కులగణన రిపోర్టును కాల్చేసిన వీడియో సోషల్ మీడియా లో విపరీతంగా వైరల్ అవుతోంది. తాజాపరిణామాలపై మంత్రి సీతక్క కులగణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణ మైన విషయమని మండిపడ్డారు.
తీన్మార్మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ గెలుపు కోసం తాము ఎంతగానో కష్ట పడ్డామని గుర్తుచేశారు. నవీన్ కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారో.. లేదో ఆయనే డిసైడ్ చేసుకోవాలని కామెంట్ చేశారు. అదేవిధంగా కులగణనలో తప్పు లు జరిగాయంటూ అసెంబ్లీ లో ఆరోపణలు గుప్పించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఆమె స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు )లు కులగణన సర్వేలో పాల్గొనలేదని ఆరోపిం చారు. సర్వేలో భాగస్వాములు కాని వారికి కులగణనపై మాట్లాడే నైతిక అర్హత లేదని ఫైర్ అయ్యారు. దేశంలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి చరిత్ర సృష్టించిందని, ఇది భారతదేశానికి దిక్సూచి అని మంత్రి సీతక్క అన్నారు.

### తెలంగాణ రైతులకు

# భారీ గుడ్ న్యూస్..

## అకౌంట్లలో రైతుభరోసా నిధులు జమ

**హైదరాబాద్,ఫిబ్రవరి,5, తెలంగాణ పత్రిక :**
తెలంగాణ రైతాంగానికిప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ ఆదేశాల మేరకు బుధవారం రైతుల అకౌంట్ల లో రైతుభరోసా నిధులను అధికారులు జమ చేశారు. ఈ విషయాన్ని సంబం ధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 17.03 లక్షల రైతుల అకౌంట్లలో నిధులు జమ చేసినట్లు తెలిపారు. ప్రారంభోత్సవం నాడు విడుదల చేసిన నిధులతో కలుపుకొని ఈరోజు వరకు మొత్తం1126.54 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఇప్పటికే రైతుబంధుకు 7625 కోట్లు, రుణమాఫీకి 20,616.89 కోట్లు, రైతుభీమాకు 3000 కోట్లు కేటాయించామని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఎన్నడూలేని విధంగా రూ. 14,



893 కోట్లతో20,11,954 మెట్రిక్ టన్నులపత్తిని మద్దతు ధరకు సేకరించినట్లు తెలిపారు. పత్తిపంటను పూర్తిగా సేకరించడానికి మంత్రి గడువు కోరారు. ఈ వానాకాలం రికార్డు స్థాయిలో వరిఉత్పత్తులు ఉన్నాయని అన్నారు. ఈయాసంగికి కూడా సన్నాలకుబోనస్ కొనసాగిస్తా మని స్పష్టం చేశారు. పసుపు, మిరపపంటలకు మద్దతు ధర నిర్ణయించ డానికి కేంద్రప్రభుత్వానికి విజప్తులు చేసినట్లు తెలిపారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా,విత్తనాలు,ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులుతలెత్తకుండా పకడ్బంది చర్యలు, కేంద్రప్రభుత్వంతో నిరంతరం ఎరువుల కేటాయింపుల కోసం విజప్తులు చేస్తున్నామని అన్నారు.

# కులగణన లెక్కల ఆధారంగా సంక్షేమ పథకాలు- మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,ఫిబ్రవరి,5, తెలంగాణ పత్రిక :** కుల గణనసర్వే నివేదిక లెక్కల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం పథకాల రూపకల్పన చేస్తుందని కులగణన కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిస్పష్టం చేశారు. అసెంబ్లీ కమిటీ హాలులో బీసీ కుల గణనపై ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ఇచ్చారు. కుల గణన సర్వే మీద కొందరు అపోహ లు..అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు కుల గణన సర్వే ఎలా జరిగింది అనేది ప్లానింగ్ డిపార్ట్ మెంట్ వివరిస్తుందన్నారు. స్వాతంత్ర్యం తర్వాత ఇంత శాస్త్రీయంగా, లాజికల్ గా దేశంలోని ఏ రాష్ట్రంలో కుల గణన జరగలేదని ఉత్తమ్ తెలిపారు.

# బీసీలపై కాంగ్రెస్ నిబద్ధత వంద శాతం నకిలీ: కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి,5, తెలంగాణ పత్రిక :**
తెలంగాణలో కులగణన నివేదికతో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ సర్కారు పూర్తిగా అబద్ధాలను ప్రచారం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన ఎన్నికల హామీలు, చెప్పిన గ్యారంటీలు, చేసిన డిక్లరేషన్లన్నీ బూటకమని తేలిపోయిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. నిన్నటి శాసనసభ సమావేశం.. తెలంగాణ ప్రజలకు రెండు విషయాలు స్పష్టం చేసింది. ఏడాది కాలంగా పూర్తిగా విఫలమవుతున్న ప్రభుత్వానికి దేనిపై కూడాస్పష్టత లేదు. బీసీ డిక్లరేషన్ పేరిట రేవంత్ సర్కారు పూర్తిగాఅబద్ధాలను ప్రచారం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఏడాది కాలంగా పూర్తిగా విఫలమవుతున్న ప్రభుత్వానికి దేనిపై కూడా స్పష్టత లేదు.





# ఎల్బీనగరలో ప్రమాదం

- సెల్లార్ తవ్వుతుండగా పైనుంచి పడ్డ మట్టిదిబ్బలు
- అక్కడికక్కడే ముగ్గురి మృతి...
- మృతులంతా బిహార్ వాసులుగా గుర్తింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి,5, తెలంగాణ పత్రిక :**
నగరంలోని ఎల్బీనగర్‌లో సెల్లార్ తవ్వకాల్లో అపశృతి చోటు చేసుకుంది. సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుంచి మట్టిదిబ్బలు కుప్పకూలాయి. ఈ క్రమంలో మట్టిదిబ్బలు పడటంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మట్టిదిబ్బల కింద నుంచి మూడు మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే రెండు గంటల పాటు శ్రమించిన తర్వాత అతికష్టం మీద మూడు మృతదేహాలను వెలికితీశారు. మృతి చెందిన ముగ్గురు బీహార్‌కు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.

## క్రికెటర్ గొంగడి త్రిషకు కోటి నజరానా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక):ఈరోజు హైదరాబాద్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని భారత మహిళా క్రికెటర్ గొంగడి త్రిష మర్యాదపూర్వకంగా కలిశారు ఐసీసీ అండర్ 90 %ు%20 ప్రపంచ కప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రిషను అభినందించిన సీఎం గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారు ఆమెకు కోటి రూపాయలు నజరానా అందించారు అండర్ 19 ప్రపంచ కప్ టీం లో మరో సభ్యురాలు ధృతి కేసరి టీం హెడ్ కోచ్ నౌషిన్ ట్రైనర్ శాలినికి 10 లక్షల చొప్పున ప్రకటించారు త్రిషను సత్కరించిన సీఎం భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని ఆశించారు టి20 వరల్డ్ కప్ టోర్నీ ఆరంభం నుంచి ఆల్ రౌండ్ ప్రదర్శనలో త్రిష అదరగొట్టింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఇల్లందు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోరం కనకయ్య గారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు

## ఉప్పల్ సర్కిల్ కి ఏ ఎమ్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రంజిత్ కు అభినందనలు కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక )ఉప్పల్ సర్కిల్కి ఏఎమ్హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రంజిత్ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాలగీతా ప్రవీణ్ ముదిరాజ్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలవడం జరిగింది .అనంతరం కార్పొరేటర్ వారికి శాలువాతో సత్కరించి ఉప్పల్ సర్కిల్లో బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్టియు చేయూత



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 05: పిఆర్టియుటీఎస్ సంఘ క్రియాశీల సభ్యులు లొత్తునూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పరి గంగయ్య (స్కూల్ అసిస్టెంట్ భౌతికశాస్త్రం) ఇటీవల అనారోగ్యంతో మరణించగా, పిఆర్ టి యు సంఘ బాధ్యతగా కుటుంబానికి ఆర్థిక%శీ%గా సహాయంఅందించారు.బుధవారం ఒక లక్ష రూపాయల చెక్కును పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి లు గంగయ్య కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, చీటి భూపతి రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నరేందర్, గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్, జగిత్యాల రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి విజయ్ రావులు పాల్గొన్నారు.

## సువాలి ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 05:భువనగిరి పట్టణంలోని సువాలీ ఎస్టేట్లో జ్యుక్షియో డేటా కన్సోలేషన్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 900 మంది ఉద్యోగస్తులను అకారణంగా సంస్థ యజమాన్యం తొలగించడం దారుణమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.బుధవారం ఉద్యోగస్తుల సమస్యలను స్థానిక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సంస్థ యజమాన్యం ఉద్యోగస్తులను మహిళలు అని చూడకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఎలాంటి నోటీసులు లేకుండా వారిని ఉద్యోగం నుండి తొలగిస్తున్నామని బలవంతంగా సంతకాలు చేయించి వారి మెయిల్ పాస్వర్డ్ లను తీసుకొని స్వచ్ఛందంగా ఉద్యోగాలను విరమిస్తున్నట్లు రాతపూర్వక ఒప్పంద పత్రాలను తయారు చేసి ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు.వెంటనే యజమాన్యంపై చట్టరీత్యా ఉద్యోగస్తులకు రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను కల్పిస్తూ తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వీరితోపాటు పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకులు షేక్ రియాజ్, సాజిద్, సోహెల్,ఫయాజ్, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి

# మెరుగైన వైద్య సేవలు అందించాలి..

### వైద్యులు మరియు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి -పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక) ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వాట్, గర్భిణీ స్త్రీల వార్డ్,మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. , ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు.



ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచిం చారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో కలె క్టర్ పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ రాంప్రసాద్, డాక్టర్లు శైలేష్, మోహన్ వంశీ, ప్రసాద్, రాంప్రసాద్, లావణ్య, నర్సింగ్ సూపర్డెంట్ సరళ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మిక కర్షకులు చలో హైదరాబాద్ కు కలుద్దాం:న్యూడెమోక్రసీ



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆర్ గ్యారంటీలో అమలు కోసం ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య పిలుపునిచ్చారు. కొత్తగూడెం డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఈరోజు రైటర్ బస్తి లోని ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు డివిజన్ నాయకులు కామ్రేడ్ మోత్కూరి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగింది.వారు ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు బస్సు ఫ్రీ పథకం తప్ప ఏ ఒక్కటి నెరవేర్చలేదని అమలు చేయలేదని వారు అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సర్వేలు నిర్వహించి గ్రామసభలలో వ్యతిరేకత వస్తుందని తెలిసి ఎన్నికల కోడ్ పేరుతో పకడ్బందీ పథకంతో వెనక్కి నెట్టారని వారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైందని దానికి నిదర్శనమే ఇందిరమ్మ ఇల్లులు అని వారన్నారు. తెలంగాణ అమరవీరులకు,తెలంగాణఉద్యమకారులకు,మీడియామిత్రులకు భూమిలేని, పేదలకు ఇల్లు లేని పేదలకు ఇండ్లు నిర్మిస్తామని, ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీలను విస్మరించారని వారు విమర్శించారు.రైతు భరోసా, రైతు బంధు నిరుద్యోగులకు ఉద్యోగాలు,విద్యార్థుల రియంబర్స్మెంట్ ఫీజు,ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు అటుకెక్కేయని వారన్నారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని వాటితో పాటు 420 హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదని వారు అన్నారు. గృహజ్యోతి,యువ వికాసం,పోడు భూములకు పట్టాలు,మహాలక్ష్మి పథకం,కౌలు రైతుల పథకం,సీతారామ ప్రాజెక్ట్ లాంటి సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని వారు అన్నారు.ఈ సమస్యల పరిష్కారంకై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని కార్మికులు కర్షకులు సంపన్న వర్గాలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే ఉమర్,డివిజన్ నాయకులు వల్లోజు రమేష్,ఐ ఎఫ్ టు యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు మంజుల, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సురేష్,మారుతి రావు,అలీముద్దీన్, నాయకులు నిర్మల, సంధ్య, కృష్ణ,నరసింహా, బుచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల గొంతుకనై మీకోసం పోరాడుతా. విద్యార్థులు, నిరుద్యోగులు, అందరూ ఒకటై ఓటు ద్వారా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05: మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్: అంజిరెడ్డి చిన్న మైల్ విద్యార్థులు, నిరుద్యోగులు, అందరూ ఒకటై ఓటు ద్వారా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని, నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన మీ గొంతుకనై ప్రశ్నిస్తానని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు హోటల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మాట్లాడుతూ. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించిన ప్రధాని మోడీ, పార్టీ అధ్యక్షులు నడ్డా, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గత 30 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేశానని, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీకి సేవలు అందించానన్నారు. టికెట్టు విద్యార్థుల ఉద్యోగుల నిరుద్యోగుల పక్షాన పోరాటం చేశానన్నారు. భారతీయ జనతా పార్టీ ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించామని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని నమ్మకం ఉందని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. అందుకు కేంద్రం పథకాలు ముఖ్య కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెప్పి, ఒక్క బస్సు తప్ప ఏదీ సరిగ్గా అమలు చేయలేదని అన్నారు. విద్యార్థులకు ఉద్యోగులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం లేదని, విద్యార్థులు, నిరుద్యోగులు అందరూ ఒకటై ఓటు ద్వారా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో 12 వేల పాఠశాలలు మాత్రమే నడుస్తున్నాయని,



8 వేల పాఠశాలలు మూతపడ్డాయని, ప్రవేట్ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం లేదని గత ప్రభుత్వంలో 6850 కోట్లు పెండింగ్ ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వంలో 7500 కోట్లకు పెరిగిందని అన్నారు. విద్యార్థులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారన్నారు. యువతకు కొత్తగా ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి పది లక్షల పెంచుతామని ప్రజలను మభ్య పెట్టారని, ఏ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందడం లేదన్నారు. బిజెపి పక్షాన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడ్డ నాకు విద్యార్థులు యోగులు మద్దతు తెలుపుతున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చేలా నా వంతు కృషి చేస్తానని అన్నారు. నిజామాబాద్ బిజెపి పార్టీ తరపున అత్యధిక మెజార్టీ వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చిన జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, పల్లె గంగారెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక)11-02-2025 మంగళవారం నాడు కొత్తగూడెం పట్టణం కేంద్రంలోని బీసీ భవనంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య సినిమా వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఆ తర్వాత మహనీయుల ర్యాలీ, 26 మంది సహనిర్మాతలకు సన్మాన కార్యక్రమం ఉంటుంది కనుక జిల్లాలోని అన్ని కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు దొడ్డి కొమరయ్య తెలంగాణ సమాజం కోసం తన ప్రాణాన్ని అర్పించాడని అన్నారు. జిల్లా చైర్మన్ దూడల బుచ్చయ్య మాట్లాడుతూ తెలంగాణ సమాజం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారు అలాంటి వారిని సమాజం ఎప్పుడు గుర్తుంచుకోవాలని అందులో భాగంగానే దొడ్డి కొమరయ్య పైన సబ్బండ వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సినిమా తీస్తున్నాం అని ఆయన అన్నారు. దర్శకుడు ఎం. సేనాపతి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమాని వెయ్యి మంది సహ నిర్మాతలతో నిర్మిస్తున్నామని ప్రపంచ సినీ చరిత్రలో ఇదొక సంచలన సినిమాగా నిలవబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్ జి సక్రు, ఇల్లందు నియోజకవర్గ దొడ్డి



కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్ కరెంటు శ్రీనివాస్ యాదవ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ కో చైర్మన్ బండి రాజు గౌడ్, కో కన్వీనర్ కురిమెళ్ళ శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి భూపతి శ్రీనివాస్, దొడ్డి కొమరయ్య సినిమా సహనిర్మాతలు పొడిచేటి కొండలరావు, బి.సుధాకర్, బాల్ దే కేశవులు, శనగపురం రామకృష్ణ, పితాని సత్యనారాయణ, ఎం.బిక్షపతి, విజయలక్ష్మి, కుల సంఘాల నాయకులైన సేవాలాల్ నాయకులు కాశీరాం, ఎం. రాఘవచారి, కేసరి నాగేశ్వర్, కె నాగేశ్వరరావు, పి వీరయ్య, కె శ్రీనివాస్, ఇస్లావత్ శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక )మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం సమర్పించిన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.

## రిపోర్టర్ డాకూరి రాజశేఖర్ జన్మదిన వేడుకలు



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఫిబ్రవరి 5 ) కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ పత్రిక రిపోర్టర్ జన్మదిన వేడుకలు టీజేయు సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమలాపూర్ టీజేయుప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ తెలంగాణదిన పత్రిక కమలాపూర్ మండల రిపోర్టర్ డాకూరి రాజశేఖర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని విలేకరి గా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని అయన అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి టీజేయు సభ్యులు రాజశేఖర్ ని ఆశీర్వదించారు. తెలంగాణ దిన పత్రిక రిపోర్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ నాకు పుట్టిన రోజుశుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులందరికి మరియు తెలంగాణ పత్రిక పాఠకులకు మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంగళ విజయ్, మండల సహాయ కార్యదర్శి ఎండి. సందాని, సహాయ కార్యదర్శి పుల్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిరితోట గ్రామంలో స్పెషల్ డ్రైవ్



ఎలిగేడు, ఫిబ్రవరి05, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండల్ ముప్పిరితోట గ్రామంలో బుధవారం రోజున సమ్మర్ వాటర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా వేసవి కాలం సమీపిస్తున్న దృశ్య త్రాగునీటిపై ఎలాంటి సమస్యలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శులకు మిషన్ భగీరథ ఏఈఈ, ఎంపీ ఓ ఎండి ఆరిఫ్, కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బందితో ఎప్పటికప్పుడు గ్రామంలో ఉన్న గేట్ వాల్ సమస్యలు, ఓవర్ హెడ్ ట్యాంక్, హ్యాండ్ బోర్లు, పైపు లీకేజీలు ఉండకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీ ఓ ఎండి ఆరిఫ్, మిషన్ భగీరథ ఏఈఈ, పంచాయతీ కార్యదర్శి శిరీష, కారోబార్ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది.

## నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు

గంగాధర ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక)కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేక%శీ% చేసారు. ఈ సందర్భంగా గంగాధర మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని, అలాగే 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు చేయడం వల్ల కోట్లాది మందికి ఊరట కలిగినదని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమ%శీ% లో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్, జిల్లా కోశాధికారి వైద రామాంజం, బిజెపి మాజీ అధ్యక్షులు కోల అశోక్, సదాల భాస్కర్, బొమ్మ కంటి రాజిరెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్, సుద్దాల రవీందర్ రెడ్డి,సర్వ శీను,తాళ్ల రాజశేఖర్ రాజేంద్రప్రసాద్,హర్ష రాజు,వొడ్నాల రాజు, ప్రణయ్, ప్రభాకర్ రెడ్డి,మహేష్ భార్గవ్,కట్ల వెంకటేష్,కుమార్ కొమురయ్య, అనిల్, శ్రీనివాస్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## వాణిజ్య పోరుకు తెర తీసిన ట్రంప్

డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల ముందు నుంచీ ప్రకటించినట్లుగానే ప్రపంచ వాణిజ్య పోరుకు తెర తీశాడు. తన పన్నులను వ్యతిరేకించే విదేశమైనా లేక అమెరికాలో ఉన్న కంపెనీ అయినా సరే వారంతా చైనా అదుపులో ఉన్నట్లే అన్నాడు. ఇది రాసిన సమయంలో చెప్పిన మాటలకు, పాఠకులకు చేరే సమయానికి మార్పులు, విస్తరణ జరిగే రీతిలో ట్రంప్ వేగం కనిపిస్తోంది. కెనడా, మెక్సికోల మీద విధించిన పన్నుల అమలు కొంత కాలం వాయిదా వేస్తామనంటతో పాటు 'ఐరోపా మీద త్వరలో విధిస్తా, వారు అమెరికా పట్ల భయంకరంగా వ్యవహరిం చారు, లాభాలకు ఒక అవకాశంగా తీసుకున్నారు, చైనా మీద ప్రకటించిన మొత్తాన్ని పెంచుతా' అన్నాడు. స్వంత జనాలు, కంపెనీలతో పాటు ప్రపంచ వృద్ధికి నష్టం. అమెరికా పలుకుబడికీ దెబ్బ అన్న అనేక మంది ఆర్థికవేత్తల హెచ్చరికలను ఖాతరు చేయటం లేదు. కెనడా, మెక్సికోలపై 25 శాతం, చైనా వస్తు దిగుమతుల మీద పది శాతం పన్ను విధిస్తూ ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉత్తర్వులు జారీ చేశాడు. ఇప్పటి వరకు వెల్లడైన వైఖరులను చూస్తే అదిరించి బెదిరించి దారికి తెచ్చుకోవాలన్న ఎత్తుగడ కనిపిస్తోంది. పన్నులను వ్యతిరేకిస్తున్న వారు ఎవరైనా కుహనా వార్తల వాల్‌స్ట్రీట్ జర్నల్, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే (హెడ్జ్ ఫండ్స్) వారు లేదా సంస్థలు చైనా అదుపుల్లో ఉన్నట్లే అన్నాడు. తన నిర్ణయాలకు అద్భుత స్పందన వస్తున్నదని చెప్పుకున్నాడు. ఇతర దేశాలకు రాయితీల రూపంలో అమెరికా లక్షల కోట్ల డాలర్లు నష్టపోతున్నదన్నాడు. జనాలకు ఆర్థికంగా కొంత నొప్పి కలగవచ్చుగానీ అమెరికా ప్రయోజనాలకు ఆ మాత్రం భరించక తప్పదన్నాడు. దక్షిణాఫ్రికా భూములను గుంజుకుంటున్నదని, కొన్ని సామాజిక తరగతుల పట్ల చెడుగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ఆ దేశానికి రానున్న రోజుల్లో నిధులు నిలిపివేస్తామని, గతంలో ఇచ్చిన వాటి మీద దర్యాప్తు చేస్తామని చెప్పాడు. ఖండనలతో పాటు యావత్ ప్రపంచం అప్రమత్తమై ఎలా ఎదుర్కోవాలా అన్న శోధనలో పడింది. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ నిరోధానికి జాతీయ అత్యవసర పరిస్థితిని ట్రంప్ ప్రకటించాడు. కృత్రిమ సింథటిక్, నల్లమందుతో తయారు చేసే నొప్పి నివారణ, మత్తు మందును ఫెంటానిల్ అని పిలుస్తున్నారు. దీన్ని ఔషధంగా వినియోగించటానికి అనుమతి ఉంది. మాదక ద్రవ్యంగా కూడా వినియోగిస్తున్నారు. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ అమెరికాలో లక్షల మంది ప్రాణాలు తీసిందని అధ్యక్ష భవన మీడియా కార్యదర్శి కారోలిన్ లీవిట్ ఆరోపించారు. డోనాల్డ్ ట్రంప్ అంటే అమెరికా, అమెరికా అంటే ట్రంప్ అన్నట్లుగా పరిస్థితి తయారు కావటంతో కొంత మంది ఇప్పుడు 'ట్రంపెరికా' అని పిలుస్తున్నారు. తాము చర్చలను తప్ప ఘర్షణను కోరుకోలేదని, కానీ ప్రతికూల చర్యలకు పూనుకోక తప్పటంలేదని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షిఏన్‌బామ్ ఎక్స్ ద్వారా ప్రకటించారు. మెక్సికో ప్రయోజనాల రక్షణకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని తమ ఆర్థిక మంత్రిని కోరినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల ముఠాలతో మెక్సికో ప్రభుత్వం కుమ్మక్కు అయినందునే తాము పన్నులు విధించాల్సి వస్తోందంటూ అధ్యక్ష భవనం చెప్పిన సాకును ఆమె ఖండించారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఏఏ వస్తువులను లక్ష్యంగా చేసుకోవాలో ఇంకా వెల్లడించలేదు. స్వతంత్ర మెక్సికో చరిత్రలో జరిగిన అతి పెద్ద దాడులలో ఇదొకటని, అమెరికా–కెనడా–మెక్సికో కుదుర్చుకున్న ఒప్పందానికి ఇది విరుద్ధమని పాలక పార్టీ నేత రికార్డో, ఆర్థిక మంత్రి ఎబ్రార్డ్ ప్రకటించాడు. తాము నష్టపడతామని, వారికీ అదే జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతుల్లో చైనాతో మెక్సికో పోటీ పడుతోంది. మూడో వంతు మెక్సికో జిడిపి అమెరికాకు ఎగుమతులపై ఆధారపడి ఉంది. ఎగుమతి, దిగుమతుల్లో మెక్సికో వాణిజ్య మిగుల్లో ఉంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే పంది మాంసం, జున్ను, వ్యవసాయ ఉత్పత్తులు, ఉక్కు, అల్యూమినియం వస్తువుల మీద ఐదు నుంచి 20 శాతం వరకు పన్నులు విధించాలని ఆలోచిస్తున్నది. బీరు, వైన్, పండ్లు, పండ్ల రసాలతో సహా అమెరికా నుంచి వచ్చే వస్తువులపై 25 శాతం పన్ను విధించనున్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడేవ్ ప్రకటించాడు. తొమ్మిది వేల కిలోమీటర్ల దూరం ఉన్న సరిహద్దులో ఇరు దేశాల వాణిజ్య లావాదేవీలు రోజుకు రెండున్నర బిలియన్ల డాలర్ల మేర జరుగుతున్నాయి. పన్నుల విధింపు తమ మీద ఆర్థిక యుద్ధం ప్రకటించటం, రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక బంధాన్ని ఉల్లంఘించటమే అంటూ దీన్ని తాము, కెనడియన్లతో కలసి ప్రతిఘటిస్తామని బ్రిటీష్ కొలంబియా ప్రధాని డేవిడ్ ఇబై ప్రకటించాడు. డాలర్‌కు డాలర్ అన్న పద్ధతిలో దెబ్బ తీస్తామని కెనడాలోని ఓంటారియో రాష్ట్ర నేతలు చెప్పారు. తమ మీద అడ్డగోలుగా పన్ను విధిస్తే గట్టిగా ప్రతిస్పందిస్తామని ఐరోపా యూనియన్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు. ట్రంప్ చర్యను ఖండిస్తూ చర్చలకు ద్వారాలను తెరిచే ఉంచామని చైనా వాణిజ్య, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ప్రకటించాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో పన్నుల విధింపును సవాలు చేస్తామని ప్రకటించాయి. ఫెంటానిల్ అమెరికా సమస్య. దాని మీద ఏ చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామని చైనా స్పష్టం చేసింది. తాము ఇప్పటికే అమెరికాకు సహకరిస్తున్నామని, గణనీయమైన ఫలితాలు కూడా వచ్చాయన్నారు. ట్రంప్ పన్నులు చైనా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ కాదని వాణిజ్య రంగ నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆర్థిక రంగం మీద అమెరికా పన్నులు ఎలాంటి ప్రభావితం కలిగిస్తాయో అన్న ఆందోళన చెందుతున్నట్లు జపాన్ ఆర్థిక మంత్రి కాటో చెప్పాడు. తమ మీద ప్రభావం ఎలా ఉంటుందో చూసి తగిన చర్యలు తీసుకుంటామన్నాడు. మెక్సికోలో ఉత్పత్తి కేంద్రాలున్న దక్షిణ కొరియా కంపెనీల మీద ఎలాంటి ప్రభావం పడుతుందో సన్నిహితంగా గమనించాలని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు చోరు శాంగ్ మోక్ ప్రభుత్వ సంస్థలను ఆదేశించాడు. కొన్ని కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి జరపాలని ఆలోచిస్తున్నాయి. పిజా, కార్ల ధరలు పెరుగుతాయి సిద్ధంగా ఉండండి అంటూ అమెరికా సెనెట్‌లో ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ చార్లెస్ షుమర్ హెచ్చరించాడు. కార్ల విడి భాగాల దిగుమతులపై పన్ను విధించి ధరలు పెరిగేందుకు దోహదం చేయవద్దని అమెరికన్ ఆటోమోటివ్ పాలసీ మండలి అధ్యక్షుడు మాట్ బ్లంట్ కోరాడు. పరిణామాలు, పర్యవసానాలను ఎదుర్కొనేందుకు భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ సిద్ధం కావాలని కోటక్ మహీంద్ర బ్యాంక్ స్థాపకుడు ఉదరు కోటక్ కోరారు. తమకు నష్టం చేసే దేశాలన్నింటి మీద పన్నులు వేస్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా వస్తువులను అన్యాయంగా భారత్ అడ్డుకుంటున్నదని ఆరోపించాడు. ట్రంప్ పన్నులతో జరిగేదేమిటి అన్న చర్చ ఎన్నికలకు ముందే ప్రారంభమైంది. బస్తీ మే సవాల్ అంటూ అన్ని దేశాల మీద తొడగొట్టిన కారణంగా మిగతా దేశాలన్నింటికీ కలిపి ఎంత నష్టం జరుగుతుందో ఒక్క అమెరికాకు అంత ఉంటుంది. ఏ ఏ వస్తువుల మీద పన్నులు విధిస్తారు, చేసిన ప్రకటనలు, ఇచ్చిన ఆదేశాలకు ట్రంప్ కట్టుబడి ఉంటాడా అన్నది కూడా చూడాల్సి ఉంది.

## మత్తు పదార్థాల నివారణకు
# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### డ్రగ్స్‌ఫ్రీ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ స్టేట్‌హూ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను బుధవారం తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సామాజిక బాధ్యతగా సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు ప్రయత్నించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు జర్నలిస్టు సంఘాలు ఇందు కోసం కృషి చేయాలని కోరారు. ఈ 2కె రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర నాయకులు లింగబత్తిని కృష్ణ, ముత్యం ముఖేష్ గౌడ్, వెల్తూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షల డప్పుల - వేల గొంతుల ప్రదర్శన వాయిదా



కొత్తగూడెం అర్బ ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 7న చేపట్టాల్సిన వేల గొంతులు – లక్షల డప్పుల సాంస్కృతిక మహాప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారు ప్రకటించారు. కనుక ఈ విషయాన్ని మాదిగ మరియు ఉప కులాల ప్రజలు గమనించాలని , ఎస్సీ వర్గీకరణకు శాసన సభ ఆమోదం చేసిన నేపథ్యంతో దానిలో జరిగిన లోపాలను సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాం.. ఇప్పటికే వాహనాలు బుక్ చేసుకున్న మాదిగ మరియు ఉప కులాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. నూతన తేదీని మళ్ళీ ప్రకటించడం జరుగుతుంది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొప్పుల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

## మంత్రి సీతక్క ప్రజా దర్బార్ కు
# చర్లపల్లి నాలా ఆక్రమణల భూ... బాగోతం..

### హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు .మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కు చర్యల నిమిత్తం మంత్రి సీతక్క సిఫార్సు.. చొరవ కనబరిచిన యువ నేత బూడిద ప్రేమ్ కుమార్- హర్షం వ్యక్తం చేసిన చర్లపల్లి కాలనీల సమాఖ్య సి సి ఎస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక) అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ యంగ్ లీడర్స్ బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ మంత్రి సీతక్క కు పిర్యాదు చిన్న చర్లపల్లి నుండి ఇందిరమ్మ కాలనీకి వెళ్లే దారిలో సర్వేనెంబర్ 30 లో ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు వెలిశాయి అక్రమ కట్టడాలు కాల్వ పక్కన నిర్మాణం జరుగుతున్న పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు మేడ్చల్ జిల్లా కాప్రా మండల చర్లపల్లి సర్వేనెంబర్ లో 30 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మానులపై రెవెన్యూ అధికారుల చర్యలేవి? చిన్న చర్లపల్లి నుండి ఇందిరమ్మ కాలనీ వైపు వెళుతుండగా కాల్వ పక్కన ఏకంగా కమర్షియల్ షెటర్లు వెలిశాయి దీనిమీద ఇరిగేషన్ అధికారులు చర్యలు లేవు ,? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్కన ప్రభుత్వ స్థలాలను కాపాడాలంటూ చీఫ్ సెక్రటరీ మరియు రెవెన్యూ అధికారులు ఎన్నో సార్లు చెప్పినప్పటికీ కాప్రా మండలంలో మాత్రం అది జరగడం లేదు. ఏకంగా ప్రభుత్వ స్థలంలో కమర్షియల్ షెటర్లు కట్టినప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనక రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి ఏంటో తెలుస్తుంది, కాల్వ పక్కన నిర్మాణాలు వెలిసిన ఇరిగేషన్ అధికారులు ఎందుకు స్పందించడం లేదో ? బుధవారం గాంధీ భవన్ లో నిర్వహించిన ప్రజాదర్బార్లో ఫిర్యాదు చేసిన చర్లపల్లి, లో వెంటనే అక్రమ కట్టడాలను కూల్చి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని మంత్రి సీతక్క ను కోరిన బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్.

## బాపూజీ వచనాలయ పాలకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05నిజామాబాద్ నగరంలో బాపూజీ వచనాలయం పాలకవర్గం ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే ధన్?పాల్? సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు వచనాలయంలో నిర్మిస్తున్న నూతన భవన వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో బాపూజీ వచనాలయం ప్రధాన కార్యదర్శి మీసాల సుధాకర్ రావు, సంయుక్త కార్యదర్శులు ఏఎస్ సాంబయ్య, పెంట దత్తాద్రి, సభ్యులు లక్కం రెడ్డి, ఆరెట్టి లక్ష్మీనారాయణ, మోహన్ రావు, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



నర్సంపేట ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక): ఇటీవల గీసుకొండ మండల కేంద్రంలో వీరాటి బుచ్చిరెడ్డి అనే నిరుపేద వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. మృతుని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ, ఎన్నారై సైంటిస్ట్ డా పసునూటి కళ్యాణ్ మానవత్వంతో స్పందించి చెరొక 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపగా, స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, అట్టి మొత్తం 10వేల రూపాయలు మృతుని భార్య, కూతుళ్లకు అందజేశారు. ఈకార్యక్రమంలో వీరితోపాటు స్థానికులు ముల్క సత్యనారాయణ,చాడ శ్రీనివాస్ రెడ్డి, వీరగొని అనిల్ , యాదగిరి కుమారస్వామి, వీరాటి మాధవరెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి చాపర్తి రాజమొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి



నర్సంపేట ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక): భారతీయ జనతా పార్టీ నర్సం పేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నేడు అమరవీరుల స్తూపం దగ్గర నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్. ప్రతి భారతీయుడి కలలను నెరవేర్చే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ తో పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ పద్దు దేశాన్ని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు. కానీ ఈ బ డ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపేందుకు, సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించింది" అని పేర్కొన్నారు.కొత్త ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విశ్వ కర్మలు, మహిళలు, స్వయంసహాయక సంఘాలు, ఎంఎస్ ఎం ఈలు, భారీ వ్యాపార సంస్థల అవసరాలు తీర్చేలా ఇండియా పోస్ట్ పనిచేస్తుందని తెలిపారు. 50 కోట్ల రూపాయలతో విద్యారంగం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. రానున్న ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులలో వైద్య సీట్లు 75 వేలకు పెంచాలనే లక్ష్యంతో వచ్చే సంవత్సరం కొత్తగా 10వేల అదనపు సీట్లు తీసుకురానున్నట్టు తెలిపారు.ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్, కమ్యూనిస్టులు, నేరగాళ్లు, మాఫీయా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వద్దేపల్లి నరసింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఆబోతు రాజు యాదవ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు శీలం రాంబాబు,జుర్రు రాజు,బోడ గోల్యా,జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిల్లా రామచందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణ, కొంపెల్లి రాజేందర్, నియోజకవర్గ బిజెపి నాయకులు జూలూరు మనీష్ గౌడ్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ నియోజకవర్గ బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలబిషేకం

నర్సంపేట ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు పార్లమెంట్ లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ జనరంజకమైన బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు గాను బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవి%ూ%బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు నేదురు రాజేందర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ సబ్బండవర్గాలను ఆదుకునే బడ్జెట్ అని రైతులకు,యువకులకు, మహిళలకు,ఎంతో ఉపయోగకారిగా ఉందని కొనియాడారు,అంతే కాకుండా వార్షిక ఆదాయం 2,50,000 నుండి 12,00,000 వరకు పెంచడం నిజంగా మధ్యతరగతి ప్రజలకు,వేతనజీవులకు ఎంతో ఊరట కలిగించే అంశం అని అన్నారు,ఇది పూర్తిగా వికసిత్ భారత్ అనగా 2047 లోగా అభివృద్ధి చెందిన దేశం అందులో భాగంగా ఏర్పాటులో భాగంగా వేసిన మొదటి అడుగుగా అభివర్ణించారు అంతేకాకుండా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బడ్జెట్ ను విమర్శించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని అన్నారు.రాష్ట్రాల కొరకు ప్రత్యేకంగా బడ్జెట్ ఉండదని యావత్ దేశానికి సంబంధించిన బడ్జెట్ ఇది అని,అలాగే రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టినపుడు మీరు జిల్లాలకు వేరు వేరుగా ప్రవేశ పెడుతున్నారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెల్పూరి రాజు ,మండల ప్రధాన కార్యదర్శి మొకిడే ప్రభాకర్ , మండల నాయకులు ముప్పారపు జగదీష్ , యాదగిరి నవీన్ పొగాకు దేవేందర్ , కతారాబాజీ చిరంజీవి , మాధం భాస్కర్ ,పొగాకు విగ్నేష్ ,అచ్యుత్ బత్తుల నాగరాజు ,చిరంజీవిగారు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల నిర్మూలన
# దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 5:– గురువారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈనెల 10వ తేదీన నిర్వహించబోవు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే అల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత సమస్య తగ్గుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడిలు సమన్వయంగా పనిచేసి ఏ ఒక్కరికి విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి, వయసులవారిగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మాత్రలు ఇంటికి ఇవ్వరాదన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రత్యేక షెడ్యూల్ ను ఏర్పరుచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలను అందరికీ అందివ్వాలన్నారు. 10 వ తేదీన మాత్రలు తీసుకొనివారికి 17వ తేదిన మాప్ అప్ డే నిర్వహించి మాత్రలను అందించాలన్నారు. జిల్లాలో దాదాపు 1 లక్షా 96 వేల మంది 1 నుంచి 19 సంవత్సరాల వయసు గలవారు ఉన్నారని తెలిపారు. అనంతరం జిల్లాలో గల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో జరుగుతున్న వైద్య చికిత్సల వివరాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్, ఖానాపూర్, భైంసా, నర్సాపూర్.జి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. ఆయా ఆసుపత్రుల్లో ఇప్పటివరకు జరిగిన సీజేరియన్, సాధారణ ప్రసవాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలు జరుగుతాయనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. సాధారణ కాన్పులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో అవసరమగు వైద్య పరికరాల, సిబ్బంది వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశాలలో డిఎంహెచ్ఓ రాజేందర్, డిఇఓ పి. రామారావు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, మెప్మా పిడి సుభాష్, ఏసిడిపిఓ నాగలక్ష్మి, వైద్యాధికారులు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడకగా కాంగ్రెస్ కులగణన

## బీసీ, ఎస్సీ కుల జనాభాను తగ్గించి అగ్రకులాల జనాభాను పెంచారు:: కొట్టి వెంకటేశ్వరరావు

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కులగణన మొత్తం తప్పుల తడకగా ఉందని దీన్ని బిఆర్ఎస్ పార్టీ తిరస్కరిస్తుందని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే పేరుతో చేసిన గణాంకాలకు, నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గణంకాలకు పొంతనలేదని ఈ సర్వేను తాము తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. 2014లో నుండి 2024 వరకు అగ్రకులాల జనాభా 5% శాతానికి పైగా జనాభా పెరిగినట్లు లెక్కలేసారని, బీసీ జనాభాను మాత్రం5% శాతం తగ్గినట్లు లెక్క చూపారన్నారు, ఇది బీసీలను అణచి వేసి కుట్ర అని ఎదేవ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా నేడు జరిగిన 17 శాతంగా తగ్గిస్తూ తప్పుడు లెక్కలు చెప్పారన్నారు, అగ్రకులాలలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉపాధి పరంగా



ఎస్సీ,ఎస్టీ, బీసీలు ఏ విధంగా నష్టపోతున్నారో ఈ సర్వే తెలుపలేదని, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు తూతూ మంత్రంగా సర్వే చేపట్టి 85 శాతం ఉన్న బహుజనులకు అన్యాయం చేశారని తెలిపారు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం తెచ్చుకున్నారని, ఏడు శాతం ఉన్న జనాభా కు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ ఎట్లా వర్తిస్తాయో ప్రజలు కుట్రను గుర్తించాలన్నారు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు కుల ఉద్యమాలతో పాటు రాజకీయ వాటాలను పెంచే ఉద్యమాలను బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక ):తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకున్న మేరకు తమకు అన్యాయం జరిగిందని మాలలు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి.సుధాకర్ గారి పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కొప్పరి.నవతన్ అధ్యక్షత వహించగా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం పూర్తిగా మాలలను మోసం చేయడమేనని,కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాపాడుతుందని మాలలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణలో అధికారంలోకి తీసుకువస్తే, తమ గొంతే కోస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పని పాట లేనట్టు పిల్లి తలకొరుగుతున్నాడని. ఎద్దేవా చేయడం జరిగింది. మాలలు మోసం చేసి అసెంబ్లీలో జన్మ ధన్యమైంది అని చెప్పి మాట్లాడే తెలంగాణ ముఖ్యమంత్రి,ఆయన ఇచ్చిన 420 హామీలను నెరవేర్చి ఆయన జన్మను ధాన్యం చేసుకోవాలి కానీ, ప్రజలను మోసం చేసి,నమ్మిన మాలలు గొంతు



కోసి జన్మ ధన్యమైంది అంటే సరికాదని,అది నీ జన్మ దహనమైనట్టు అని,రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదయడమే అజెండాగా మాల మహానాడు పనిచేస్తుందని, తెలంగాణలో రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడవట్లేదని బిజెపి మనువాద పార్టీ మోడీ కనుషన్నల్లో నడిచే బిజెపి ప్రభుత్వం నడుస్తుందని ఇకనైనా రేవంత్ రెడ్డి పందా మార్చుకోకపోతే ,తెలంగాణ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అధః పాతాళానికి తొక్కిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పగిడిపల్లి.శ్రీకాంత్, పి.ఎన్.మూర్తి,వాసుమల్ల. గౌతమ్, బద్దం.రాహుల్, దాసరి. అశోక్,పండగ.రాజేశ్వరరావు, గంధం.కల్పన, బద్దం.స్వర్ణలత తదితర మాల మహా నాయకులు పాల్గొన్నారు.

# పింఛన్ల సైట్ ఓపెన్ చేయాలి

## వృద్ధులకు వితంతువులకు 4000 వికలాంగులకు 6000 ఎక్కడ. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పొగడ పోతుంది

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక):భారతీయ గోర్ బం జార పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గ ప్రసాద్ నాయక్ఈరోజు జూలూరుపాడు మండల సూపర్డెంట్ తాళ్లూరి రవి కి మెమరాండం అందించి అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి వృద్ధులు వికలాంగులు పింఛలకు అర్హులయిండి సైట్ ఓపెన్ అవ్వక వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం సైట్ ఓపెన్ చేసి మండల వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్క పింఛన్దారుడికి తక్షణమే పింఛన్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఉన్నప్పుడు ఇదేవిధంగా కొత్త పింఛన్దారులకు సైట్ ఓపెన్ అవ్వక వారు ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ అప్లై చేసుకుని ఎదురుచూసిన పరిస్థితులు చాలా ఉన్నాయి అయినా కానీ సైట్ ఓపెన్ అవ్వక వారికి పింఛనందుకా ఎన్నో ఇబ్బందులు పడ్డారు వారి ఆగ్రహానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకూలిపోయింది అదే పోకడ ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పోతుంది ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు వితంతువులకు ఇప్పుడు ఉన్నటువంటి 2000 రూపాయల పింఛను కాకుండా 4000 పింఛన్



ఇస్తామని హామీ ఇచ్చారు అదేవిధంగా వికలాంగులకు ?4,000 పింఛన్ కాకుండా 6000 రూపాయలు పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చి ఇన్ని నెల అవుతున్న ఇంతవరకు ఏ ఒక్కరికి వారు హామీ ఇచ్చిన విధంగా పింఛన్లు ఇచ్చిన దాఖరాలు లేవని ఆయన అన్నారు ఇలానే మొండిగా ప్రభుత్వం వెళితే పింఛన్దారుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం కూడా గురికాక తప్పదు అని ఆయన అన్నారు

# రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ పత్రిక ప్రతినిధి 5 మహబూబ్నగర్ జిల్లా.: పట్టణ కమిటీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ మరియు ఓబీసీ కులగనన 50 రోజులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతేకమైన సానుకూలంగా చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందని పట్టణ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ ఏర్పుల నాగరాజు మరియు ఓబీసీ పట్టణ ప్రెసిడెంట్ బండి మల్లేష్ యాదవ్ ప్రభుత్వం నికి ప్రతేకమైన ధన్యవాలు తెలిపారు.తెలంగాణ రాష్టంలో వర్గీకరణ మరియు బీసీ కులగనన చేయడం చాలా సంతోషం అని అలాగే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నికి అన్ని విదల సహకరిస్తామని బహుజన వర్గాలు సీఎం రేవంత్ కి. జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యేకి. అలాగే యేన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కి ప్రతేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఇంకా అన్నివర్గాలకు సామానంగా న్యాయం చేయాలనీ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్




ప్రెసిడెంట్. మహేష్. జగదీష్. రాంచంద్రయ్య. గంజి ఆంజనేయులు. ము రళీదార్ గౌడ్. సంగీత శంకర్.అగ్బర్. శ్రీనివాస్. సంజీవ్ కుమార్. సిరిగిరి మురళి.టంకర కృష్ణయ్య. పిర హమ్మద్. చంద్రమౌళి. ఆంజనేయులు. చుక్కయాదయ్య. టీ. నాగయ్య.రాము వరికుంట. శ్రావణి. నర్సింహా.ఫైసల్. నక్క కుమార్. కిరణ్.జహిర్.అలీమ్. ఫహీమ్.నక్క శ్రీను.అలీ. తదితరులు పాల్గొన్నారు.

# ఎంపియుపిఎస్ ఆర్అండ్ఆర్ వన్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక): స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ ఎంపియుపిఎస్ ఆర్అండ్ఆర్ వన్ పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది విద్యార్థులు డిఈఓ నవీన్, ఎంఈఓ ఎం అఖిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహాదేవుని భాస్కర్ మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాటలు బోధించడం జరిగిందన్నారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు ఇదే తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు బాగా చదివి పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలపై ముఖ్య ప్రదర్శనలు, అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో యువతరం యువత అసోసియేషన్ వారి సహకారాలతో






వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5. వెంకటాపురం వాజేడు మండలాల్లో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో యువతరం, యువతరం అసోసియేషన్ వారి సహకారాలతో, వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫేడు సంస్థ ప్రాంగణంలో వెంకటాపురం వాజేడు మండలాల సంబంధించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నీటిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి జీవివి సత్యనారాయణ గారు హాజరై మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారు గ్రామీణ ప్రాంతాల్లోని యువతి యువకులకు ఆటలు నిర్వహించడం అభినందనీయమని ఈ ఆటల ద్వారా యువకులలో దేహదారుఢ్యం పెంపొందడమే కాకుండా ఆత్మస్థైర్యం పొందుతుందని ధైర్యము విలువలు పెరుగుతాయని తద్వారా యువకులలో మంచి ప్రవర్తన పెంపొందించబడుతుందని అన్నారు. ఆటలు యువకులకు స్నేహభావాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ కబడ్డీ షటిల్ రన్నింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించి ఆ ఆటల పోటీలలో గెలుపొందినటువంటి విజేతలకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి జయ ఓంకార్ హాజరై మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచి అలవర్చుకోవడానికి ఆటలు ఎంతో దోహదపడతాయని ఆటల ద్వారా మనోధైర్యం పెరుగుతుందని అన్నారు. కాఫేడు సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు హాజరై మాట్లాడుతూ యువకులకు ఆటల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని వివిధ ఆటల పోటీల ద్వారా బాలబాలికల్లో స్నేహభావం పెంపొంది మంచి నడవడికలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన సుమారు 150 మంది యువతీ యువకులు హాజరై ఆటల పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు బహుమతుల ప్రధాన చేయడం జరిగింది.

# మోడీ నియంత పాలనగా తీసుకువచ్చిన, మూడు వ్యవసాయక నల్లా చట్టాలు కార్మిక చట్టాలను దేశ ప్రజలు ప్రతిఘటించాలి

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మంచికంటి భవన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో. సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర రైతు కార్మిక సంఘాల ప్లాట్ఫామ్ జాయింట్ కమిటీల ఆధ్వర్యంలో మంచి కంటి భవన్ లో సలిగంటి శ్రీనివాస్, కుల్సోత్ ధర్మ,బుర్ర వెంకన్న, ఎస్ కే ఉమర్ భూక్య కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ఎస్ కే యం జిల్లా రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, ఏజె రమేష్, గుమ్మడి నరసయ్య, జడ సీతారామయ్య, కందగట్ల సురేందర్ లో పాల్గొని ప్రసంగిస్తూ ఈనెల 5న కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ మరియు వ్యవసాయక నల్ల చట్టాలు కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయాలని కేంద్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహణ జరిగింది. నరేంద్ర మోడీ కేంద్రంలో నియంతగా కొనసాగుతూ వ్యవసాయక మూడు నల్ల చట్టాలను, 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక కర్షకులకు కట్టు బానిసలుగా చేసే చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన వైఖరిని అన్నారు. 13 నెలలు వెముకలు కోరిక చలిలో 760 మంది రైతుల బలిదానాలతో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ నడి సెంటర్లో విరోచితమైన రైతాంగ ప్రతిఘటన పోరాటాలు జరిగాయని భారత దేశ చిత్రపటంలో సువర్ణ అక్షరాలతో అవి లిఖించదగినవని ఈ సందర్భంగా రైతు పోరాటాలను గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పెల్లుబుక్కిన రైతు పోరాటాలను చూసిన బిజెపి ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకుంటామని లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చి, తమ ఎన్నికల ప్రయోజనాల కోసం పచ్చి మోసకారితనాన్ని మోడీ ప్రభుత్వం దివాలా కోరు విధానాన్ని అనుసరించిందని బ్రహ్మలజాతి సామ్రాజ్యవాద గుత్త ఆధిపత్యం కొరకు దేశం పెట్టుబడిదారులకు ఆదానీ అంబానీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా మోడీ సంస్కరణ




ఆర్థిక విధానాలు ఉన్నాయని ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. దానికి నిదర్శనమే దేశ ఆర్థిక బడ్జెట్ రూపకల్పన గా ఉంది, బీహార్ తదితర ఎన్నికల నేపథ్యంలో సూసంపన్నుల గెలిపించుకోవడం కోసం తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికల బడ్జెట్ సంపన్నుల కోసం ఏర్పాటుచేసిన విధంగా ఉన్నది తప్ప అట్టడుగు వర్గాలకు పేదలకు పనికొచ్చే బడ్జెట్ లాగా లేదని విమర్శించారు. ముఖ్యంగా ఆదాని అంబానీ కార్పొరేషన్ ప్రభుత్వ ఆస్తులను సంపదను దోచిపెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ జేబులు నింపుతుందని మండిపడ్డారు ఈ దేశానికి రైతే రారాజు రైతే వెన్నుము కని చెప్పే కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరిచి, పెట్టుబడుదారులకు కట్టు బానిసలుగా చేసే నల్ల మూడు వ్యవసాయక చట్టాలను, 44 కార్మిక చట్టాలను బ్రిటిష్ కాలం నాటి చట్టాలను కార్మికులకు మెడకు ఉరిత్రాడుల బిగించే క్రూరమైన చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన వైఖరిని ఈ వైఖరిని ప్రతి ఒక్కరు ఎండగట్టాలని మోడీ ఆర్థిక పారిశ్రామిక సంస్కరణ విధానాలని ప్రజలు దేశవ్యాప్తంగా ప్రతిఘటించాలని, ఈ పోరాటంలో అందరూ భాగస్వామ్యమై మోడీ అనుసరిస్తున్న సామ్రాజ్యవాద బహుళ జాతి విధానాలని తూర్పాల పట్టాలని దేశ ప్రజలకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ జాబ్ మేళాలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలోని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటోనామస్)లో బుధవారం జరిగిన జాబ్ మేళాకి విశేష స్పందన లభించిందని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలను స్థానిక నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల రసాయన శాస్త్ర విభాగం, టిఎస్కెసి ఆధ్వర్యంలో జరిగిన ఈ జాబ్ మేళాలో సదాశివపేట చెందిన ఎవరెస్ట్ ఆర్గానిక్స్ లిమిటెడ్ వారు పాల్గొనడం జరిగిందని, ఇందులో గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు, కళాశాలకు చెందిన విద్యార్థులు 100 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం అలివేలు మాట్లాడుతూ ఈ మినీజాబ్ మేళాలో 25 మంది అభ్యర్థులు సంస్థలోని వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవరెస్ట్ ఆర్గానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ రాజశేఖర్, సంస్థ హెచ్ఆర్ ప్రతినిధులు, కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ కెప్టెన్ డాక్టర్ భవాని, ప్లేస్ మెంట్ అధికారి డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, టిఎస్కెసి కోఆర్డినేటర్ డాక్టర్ కవిత, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగానే రోడ్డు ప్రమాదాలు-ఎస్ ఐ రాజ్ కుమార్

పినపాక నియోజకవర్గప్రతినిధి,, పిబ్రవరి 05,, తెలంగాణ పత్రిక : నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఎస్సై రాజ్ కుమార్ వాహనదారులకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారుల పైన కేసులు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ ని బంధనలు, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అతివేగంగా, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమన్నారు. కుటుంబ సభ్యులందరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆటోలలో పరిమితిని మించి



ప్రయాణికులను ఎక్కించవద్దని సూచనలు చేశారు. వాహనదారులు అన్ని రకాల ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, టీఎస్పీఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు

## వృధాగా పోతున్న నీరు... పట్టించుకోని అధికారులు...



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఉన్న 40 వేల నీటి సామర్థ్యం కలిగిన మిషన్ భగీరథ ట్యాంక్ నీరు చాలా రోజుల నుంచి వృధాగా పోతున్నప్పటికి సంబంధిత అధికారులు చూస్తూ చోద్యం చేస్తున్నారు. వేసవికాలం ప్రారంభం కానున్న సందర్భంలో సరైనంత నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతారు. ఆ నీరు ప్రజల అవసరాలకు అందాల్సిన సమయంలో ట్యాంక్ పైపుకు బిగించిన గేట్ వాల్ నుండి లీకేజీ కావడంతో వృధాగా పోతున్నాయి. ఇట్టి విషయంపై స్థానిక ఎంపీడీవో, మిషన్ భగీరథ అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలి... నీటి వృధాను అరికట్టాల్సిన అవసరం ఉంది.

# నూతన తహసీల్దార్ సుజాతకు పరీక్ష..!?

- చెరువుల పరిరక్షణలో తహసీల్దార్ పాత్ర ఎలా ఉండనుంది..!?
- తహసీల్దార్ బదిలీతో నిలిచిన గౌరమ్మ కుంట సర్వే..!?
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతున్న ప్రజలు..!?
- సర్వత్రా ఆసక్తిగా మారిన గౌరమ్మ కుంట సర్వే..!?

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని కుకునూరుపల్లి మండలంలో ఏ తహసీల్దార్ వచ్చినా పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వ భూములైన చెరువుల పరిరక్షణ వారికి పరీక్షగా మారింది. గతంలో కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి గ్రామంలో గల ధర్మ చెరువు అన్యాక్రాంతంపై తెలంగాణ పత్రికలో వచ్చిన ప్రత్యేక కథనం "అన్యాక్రాంతమైన ధర్మ చెరువు.. గ్రామంలో వచ్చింది భూమికి కరువు.." శీర్శికతో వచ్చిన కథనంపై స్పందించిన జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశాలతో ఆనాటి కుకునూరుపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి సర్వే జరిపి 1.20 ఎకరాల భూమిని సర్వే చేసి ఆ చెరువును పరిరక్షించారు. భూ ఆక్రమణ దారుల పట్ల కఠినంగా ఉంటామంటూ.. ప్రజల ఆమోదాన్ని పొంది తీవ్రమైన హెచ్చరిక చేసిన మాటలను ప్రజలు ఇంకా మరిచిపోలేదు.. అదే గ్రామంలో గౌరమ్మకుంటలో ఒక వ్యక్తి చెరువుకు అడ్డంగా గదులను నిర్మాణం చేసుకున్నాడనే అభిప్రాయాలను ప్రజల నుండి తెలుసుకున్న తర్వాత తెలంగాణ పత్రికలో మరో ప్రత్యేక కథనం "అక్రమ నిర్మాణమా..!?సక్రమ నిర్మాణమా..!?" అనే శీర్షికతో ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన ఆనాటి కుకునూరుపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి ఆ కుంటలో గల నిర్మాణంపై సర్వే


తెలంగాణ పత్రిక

తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనానికి స్పందించిన అధికారులు


తెలంగాణ పత్రిక

ఈ నిర్మాణం సక్రమమేనా..!!?

- చెరువు కట్టపై అడ్డంగా నిర్మాణమా..!?
- రెవిన్యూ అధికారులను బద్నామ్ చేసే ప్రయత్నమా..!?
- తహసీల్దార్ చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు
- నిర్మాణం ప్రభుత్వ భూమిలో ఉందా..!? లేదా..!?

నిర్వహించి, ఆ నిర్మాణం చట్టబద్ధమా..!? కాదా..!?అనే విషయాన్ని అందరికీ బహిర్గతం చేస్తామని, ఫైలు కూడా రూపొందించడం జరిగిందని తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆరా తీసి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పడం జరిగింది. రెవెన్యూ ఆర్ఐ, ఇరిగేషన్ ఏఈ, సర్వేయర్లతో కూడిన టీంను ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో స్పష్టం చేశారు. నూతనంగా వచ్చిన తహసిల్దార్ చెరువుల, కుంటల విషయంలో కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ ఆస్తులను కాపాడుతారా, ప్రభుత్వ భూముల పట్ల వచ్చిన కథనాల పట్ల సర్వే జరపడంలో ఎలా వ్యవహరిస్తారో చూడాలని కుకునూరుపల్లి మండల ప్రజలు విస్తృతంగా చర్చించుకోవడం ఆసక్తిగా మారింది. చెరువులు, కుంటల విషయంలో నూతన తహసీల్దార్ సుజాత చర్యలు ఎలా ఉంటాయో, తహసీల్దార్ సర్వే జరపకుంటే కలెక్టర్ కు ఫిర్యాదులు వెళ్లినా ఆశ్చర్య పడాల్సిన అవసరం కూడా లేకపోలేదు. ఈ వ్యవహారం నూతన తహసిల్దార్ సుజాతకు పరీక్షగా మారిందనే చెప్పుకోవచ్చు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 20 వార్డులు కాంగ్రెస్ పార్టీవే..!

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరే వరకు విశ్రమించం..!
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి కృష్ణ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక):త్వరలో జరిగే మున్సిపాలిటి ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 20 వార్డులు కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకోవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి కృష్ణ స్పష్టం చేశారు. బుధవారం ఆయన గజ్వేల్ లో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండాను ఎగిరేసేంతవరకు విశ్రమించమని పేర్కొన్నారు. గజ్వేల్ గడ్డపై ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలనను గడపగడపకు వెళ్లి, అన్ని వర్గాల ప్రజలకు వివరించి, ప్రజలకు కాంగ్రెస్ పార్టీని చేరువ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కథనరంగంలోకి దూకనున్నారని ఆత్మవిశ్వాసం వెలిబుచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, ప్రజల కనీస అవసరాలు పట్టించుకోలేదని, బిఆర్ఎస్ నేతలు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి సొంత ఆస్తులు పెంచుకున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని బిఆర్ఎస్ కు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం అన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలి...

- సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

సిద్ధిపేట, ఫిబ్రవరి05(తెలంగాణ పత్రిక):అసమానతలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవం, సామాజిక న్యాయ సాధన కోసం, శ్రామికుల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న మతో న్మాదానికి వ్యతిరేకంగా లాల్, నీల్ శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు నిచ్చారు.దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్యక్షతన దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారిత పై రాష్ట్ర సదస్సు జరిగింది.ఈ సదస్సు కు ముఖ్య అథిదిగా హజరైన జాన్ వెస్లీ మాట్లాడుతూ అణగారిన వర్గాల, శ్రామికుల దళితుల అనైక్యతలు రాకుండా విశాల ఐక్యత దృక్పథంతో సంఘటిత ఉద్యమం చెపట్టాలన్నారు. భూమి, వనరులు, బడ్జెట్ లను సాధించుకొవాలన్నారు. దేశ బడ్జెట్ లో దళితులకు అయిదు శాతం నిధులు కేటాయించలేదన్నారు. అంబేద్కర్, రాజ్యాంగం మూలంగానే ప్రధాని కాగలిగానని చెపుతున్న మోడి అంబేద్కర్ ను, రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్న నోరు మెదపడం లేదన్నారు. అణగారిన వర్గాల అంతిమ లక్ష్య సాధనకు మార్క్స్, పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కొసం పాటుపడాల న్నారు.జాన్ వెస్లీ కి అత్మీయ సన్మానంసిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికైన జాన్ వెస్లి ని డిబిఎఫ్ అత్మీయ సన్మానం చెసింది.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, సినియర్ దళిత నేత జెబి రాజు, జాతీయ అంబేద్కర్ సంస్థ నేత యం.నర్సింగ రావు, ప్రొపెసర్ తడ్క యాదగిరి,



టిపియస్ కె ప్రతినిధి రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు వెంకట్రాములు, ప్రసాద్, పద్మ, కెవిపియస్ నేత స్కైలాబ్ బాబు, డిబిఎఫ్ నేతలు పి.శంకర్, డి.సంజీవ్ పులి కల్పన, మెట్ల శంకర్, చుంచు రాజేందర్, దాసరి ఎగొండ స్వామి, ఉమ, యాదమ్మ, న్యాయవాది దివాకర్, ఎస్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెదాంత్ మౌర్య, జాన్ మైఖెల్, గొల్ల పల్లి దయానంద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి రైతుల సంక్షేమానికి పెద్దపీట

- బిజెపి మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురాం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో భారత ప్రధాని నరేంద్ర మోడీ, సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2025 -26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో భాగంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా, ప్రవేశపెట్టిన బడ్జెట్ కి ధన్యవాదాలు తెలుపుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, అలాగే ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్,కి ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, అధ్యక్షతన బోయినిపల్లి మండల



కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ, చిత్రపటానికి పాలాభిషేకం

నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ పేదలు, మద్యతరగతి ప్రజలు , రైతుల సంక్షేమాన్ని దృష్టి లో పెట్టుకొని రూపొందించిన అన్ని వర్గాలకు సమన్యాయం చేసే విధంగా ప్రధానమంత్రి మోడీ, నాయకత్వంలో రూపొందించిన డ్రీమ్ బడ్జెట్ ఇది. వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడానికి, దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఈ బడ్జెట్ కీలక భూమిక పోషిస్తుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ రాజూరి, స్వామికుమార్, రమేశ్, అనిల్ ,సాయికుమార్ బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కల్యాణం, మెరుపుల గంగాధర్, సుంకపాక ప్రభు, ఇల్లందుల బాలయ్య, సారంపల్లి రాజు, నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లి ఎంపీడీఓను సన్మానించిన గ్రామస్తులు



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 05,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల నూతన ఎంపీడీఓగా పదవి బాధ్యతలు స్వీకరించిన రాంప్రసాద్ ను బుధవారం బిఆర్ఎస్ కుకునూరుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం ఐలయ్య ఆధ్వర్యంలో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లం ఐలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్, మాజీ సర్పంచ్ రెడ్డమైన కనకయ్య, మాజీ కో-ఆప్షన్ అజిమొద్దీన్, మాజీ ఉపసర్పంచ్ బాల గౌడ్, హరీష్ పంతులు, నర్సాగౌడ్, నరేందర్, లక్ష్మణ్ గౌడ్, సంతోష్, నాగరాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి...

- అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనం అని మాజీ సర్పంచుల ఫోరం జిల్లా నాయకులు ప్రభుత్వంపై విరుచుకపడ్డారు

నర్సంపేట ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక)సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి 05-02-2025రోజున హైదరాబాద్ లో సెక్రటే రియట్ వద్ద శాంతియుతంఘా జరిగే నిరసన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యక్రమానికి హైదరాబాద్ కి వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడం ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనము అని సర్పంచ్ ల ఫోరం వరంగల్ జిల్లా నాయకులు తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, తొగర్రాయి సర్పంచ్ ఓడేటి తిరుపతి రెడ్డి, ముద్దునూర్ సర్పంచ్ రేవూరి సురేందర్ రెడ్డి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు ఈ క్రింది విధంగ మాట్లాడుతూ సర్పంచుల ను ముందస్తు అరెస్ట్ చేసిగొంతును నొక్కి పట్టి మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లకుండా పోలీసులు వేవహరించడం మంచిది కాదు అని,మీరు కూడా మాకు సహకరించాలి అని ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది.ఈ విధంగానే మొండి వైఖరి ప్రభుత్వం చేస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు ఇప్పటి ప్రభుత్వం గతంలో మేము అధికారంలోకి వస్తే వెంటనే బిల్లు చెల్లిస్తామని మోసపూరితమైన వాగ్దానాలు చేయడం జరిగింది అలాగే మంత్రి సీతక్క సర్పంచ్ లను గత ప్రభుత్వం మోసం చేస్తోంది మేము అధికారంలోకి వస్తే వెంటనే సర్పంచుల బిల్లులు చెల్లిస్తామని హామీలు ఇచ్చి కనీసం సర్పంచ్ లు పడే బాధలకు స్పందన కూడా చేయడం లేదు మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్ ల సమస్యలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కానీ రాష్ట్రంలో దాదాపు 12,000 మంది సర్పంచులు రోజుకు ఒకచోట ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఏర్పడుతున్న పట్టింపు లేనట్టు మొసలి కన్నీరు కారుస్తుంది దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా సోయి తెచ్చుకొని సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థ ఎలక్షన్ నిర్వహిస్తే బాగుంటుంది లేకుంటే తగిన గుణపాఠం చెప్తామని సర్పంచుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని డిమాండ్ చేస్తున్నాము.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన బండి శ్రీకాంత్ కు సీఎం సహాయ నిధి కింద 60 వేల రూపాయల చెక్కును టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు బుధవారం గజ్వేల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిదని దానిని ఆపదలో ఉన్న పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ టౌన్ అధ్యక్షులు మోహన్ అన్నగారి రాజిరెడ్డి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మన్నేం రాజశేఖర్ రెడ్డి, రెండవ వార్డు అధ్యక్షులు కప్పు భాస్కర్, నాయకం శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలి



**- చిట్యాల సోమన్న**

పాలకుర్తి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన మహిళలందరికీ ఆత్మీయ భరోసా కల్పిస్తామని అధికారంలోకి వచ్చాక ఆత్మీయ భరోసా ఉపాధి హామీ కి లింకుపెట్టి ఉపాధి హామీకూలి పనికి పోయిన వారికి మాత్రమే పథకం వర్తిస్తుంది అనడం సరి అయినది కాదని ఇటువంటి అంశాలను లింకు పెట్టకుండ ప్రజల ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఆత్మీయ భరోసా అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం పాలకుర్తి శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచినప్పటికీ పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లకు సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. ఇండ్ల లబ్ధిదారుల సర్వే పారదర్శంగా జరగలేదని వాస్తవ లబ్ధిదారులను గుర్తించలేక పోయారన్నారు. పాత పెన్షన్ పెంపు లేకపోగా కొత్త పెన్షన్ ఊసులేదని , ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలు 100 రోజుల్లో పూర్తి చేస్తామని ,ఇప్పటికీ అమలు చేయలేక పోవడం ప్రభుత్వ అసమార్థతనానికి నిదర్శనం అన్నారు. మహిళలకు ఇస్తామన్న ఆత్మీయ భరోసా పథకం వాస్తవ లబ్ధిదారులకు చేరే విధంగా కృషి జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి విగ్నేష్, చందు, సిహెచ్ రాజు, ఎం. సాయి కిరణ్, పి. అజిత్, జి. అనిల్, రాజు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముగిసిన పోలింగ్

**- సాయంత్రం ఆరు గంటలతో ముగిసిన పోలింగ్**
**- ఆరు గంటల తర్వాత వరుసలో నిలబడిన వారికి ఓటు వేసే అవకాశం**
**- ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు ప్రముఖులు**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 70 అసెంబ్లీ స్థానాలకు సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. సాయంత్రం ఐదు గంటల సమయం వరకు దేశ రాజధానిలో 57.70 శాతం పోలింగ్ నమోదయినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆరు గంటల తర్వాత క్యూలో నిలబడిన వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు. నార్త్-ఈస్ట్ ఢిల్లీ నియోజకవర్గంలో అత్యధికంగా, న్యూఢిల్లీలో అత్యల్పంగా పోలింగ్ నమోదైంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి, కేంద్రమంత్రి జైశంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటలోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్ (ఈస్ట్), ఉత్తరప్రదేశ్‌లోని మిల్కిపూర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్యలోని మిల్కిపూర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాది పార్టీ, బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

# ఏఐసిసిటియు తెలంగాణ ప్రథమ మహాసభను విజయవంతం చేయండి

**- అన్ని రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**
**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ కట్టండి**
**- ట్రేడ్ యూనియన్ మండల మహాసభలో రాష్ట్ర నాయకులు సాంబయ్య డిమాండ**



పాలకుర్తి ఫిబ్రవరి 5(తెలంగాణ పత్రిక):ఫిబ్రవరి 9వ తేదీన చారిత్రాత్మక వరంగల్ లో నగరంలో ఏఐసీసీటియు ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఏఐసిసిటియు మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన సాంబయ్య మాట్లాడుతూ.. దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కార్మిక వర్గంపై నయా ఉదారవాద సంస్కరణల దాడిని ప్రారంభించిందని తెలిపారు. కార్మిక ఉద్యమంపై తీవ్రమైన పెను బారాలు మోపుతుందని, ఈ క్రమంలో కార్మికులను ఏకం చేసి ఐక్య సంఘటిత కార్మిక ఉద్యమాలను నిర్మించడానికి చారిత్రాత్మకమైన వరంగల్ నగరంలో ఈ నెల 9వ తేదీ ఆదివారం రోజున టీఎన్జీవో భవనంలో తెలంగాణ ప్రథమ మహాసభను అన్ని రంగాల కార్మిక శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉదారవాదం మార్కెట్ విధానాన్ని నడిపించడానికి ప్రయత్నాలు చేస్తుంటే దానికి వ్యతిరేకంగా ఏఐసిసిటియు కార్మికులను సంఘటితపరిచి కార్మిక ఐక్యతకు దోహదం చేస్తుందని తెలిపారు. ఏఐసిసిటియు తన ప్రస్థానాన్ని వీరోచితంగా కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక శక్తికి భద్రత లేని ఉద్యోగ విధానాలు ప్రవేశపెట్టడానికి నిరసిస్తూ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కార్మిక కర్షక హక్కుల పునస్సాధనలో తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభను వరంగల్ లో జరుపుకుంటున్నదని ఈ మహాసభకు అన్ని రంగాల ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కాట శ్రీనివాస్ ,కొనకటి కలింగరాజుఏఐసిసిటియు మండల అధ్యక్ష కార్యదర్శులుగా కాట శ్రీనివాస్, కొనకటి కళింగరాజులను మండల మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కాట శ్రీనివాస్ తెలిపారు. సకల రంగాల కార్మికుల హక్కుల పరిష్కారం కోసం ప్రభుత్వాలకు నివేదికల ద్వారా తమ సమస్యలను పరిష్కరించాలని తెలియజేయడంతో పాటు సమరశీల ఉద్యమాలు నిర్మించడానికి పోరాడుతామని నూతన కార్యదర్శిగా ఎన్నికైన కళింగరాజు తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులతో పాటు గౌరవ అధ్యక్షుడుగా బొమ్మిశెట్టి సోమనర్సయ్య, ఉపాధ్యక్షులుగా రాజ్ మహమ్మద్, వంగా అశోక్, సహాయ కార్యదర్శులుగా మునిగే అశోక్, తుడి రంజాన్, కోశాధికారిగా చెరుపెల్లి అఖిల్, గౌరవ సలహాదారులుగా వల్లపు యాదగిరి, గాయాల బాబు, జీడి సోమయ్యలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. మరొక 25 మందితో నూతన మండల కమిటీ సభ్యులు మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ మహాసభలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు బండి పెల్లి రవి కుమార్, కృష్ణ వీరమనేని యాకన్న, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీరుపై ఓసి ఐక్యవేదిక ప్రతినిధుల ఆగ్రహం...

**- చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో మల్లన్న పై ఫిర్యాదు..**
**- మరోసారి పునరావృత్తం కావొద్దంటూ హెచ్చరిక..**



చిగురుమామిడి,ఫిబ్రవరి05(తెలంగాణ పత్రిక):గ్రామాల్లో కులాలకు అతీతంగా అన్నదమ్ముల్లా అందరం కలిసి ఉంటున్నామని,తన రాజకీయ లబ్ధి కోసం కులాల మధ్య చిచ్చు రాజేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో సరైన బుద్ధి చెప్పక తప్పదని ఓసి ఐక్యవేదిక ప్రతినిధులు హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం ఓసి ఐక్యవేదిక ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇటీవల జరిగిన వరంగల్ బీసీ సభలో ఓసి సామాజిక వర్గాలైన వైశ్యులు,రెడ్లు,బ్రాహ్మణ,వెలమ తదితర కులాలను బహిరంగంగా అసభ్య పదజాలంతో విమర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాలలో ఓసీలు, బీసీలు,ఎస్సీలు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఒకరికొకరు సహకరించుకుంటూ జీవిస్తున్న సందర్భంలో కూలాల మధ్య అశాంతిని నెలకొల్పుతున్న తీన్మార్ మల్లన్న వెంటనే ఆ వాక్యాలను వెనక్కి తీసుకొని,క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం ఉద్యమించాలే తప్ప,రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఓ వర్గాన్ని బహిరంగ సభలో కించపరుస్తూ హేళన చేయడం సరైనది కాదని,మరోసారి పునరవృతమైతే కఠిన చర్యలు తప్పవని మల్లన్నను హెచ్చరించారు.అనంతరం చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ల్లో తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.ఈ సమావేశంలో ఓసి ఐక్యవేదిక ప్రతినిధులు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,చిట్టుమల్ల రవీందర్,చిట్టిమల్ల శ్రీనివాస్,గంగు నాగేందర్ శర్మ,కాటం సంపత్ రెడ్డి,కలువల రాజేశ్వర్ రెడ్డి,పోటు మల్లారెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,సంధి రాజిరెడ్డి,గడ్డం సురేందర్ రెడ్డి, బండి అంజిరెడ్డి,నల్లాల మధుసూదన్ రెడ్డి,నల్లాల రాజిరెడ్డి,కూతురు సంపత్ రెడ్డి,హనుమాన్ల రాజిరెడ్డి, కాటం రత్నాకర్ రెడ్డి,పీచు మల్లారెడ్డి,గడ్డం రామచంద్ర రెడ్డి, రేకుల శంకర్ రెడ్డి,చామకూర చంద్రశేఖర్ రెడ్డి,పూల లచ్చిరెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి,తాటికొండ సందీప్ రెడ్డి, దూలిమిట్ట నరసింహారెడ్డి,పన్యాల జగన్ రెడ్డి,పింగిడి రాంరెడ్డి,ఐరెడ్డి రాజిరెడ్డి,కాంతాల మైపాల్ రెడ్డి, వడియాల రవీందర్ రెడ్డి,ముస్కుల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపయోగం లేని కెనాల్‌ను వెంటనే రద్దు చేయాలి

**- సుందరగిరిలో 31మంది రైతుల రిలే నిరాహార దీక్షలు...**
**- రైతులకు మద్దతు తెలిపిన బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్...**



చిగురుమామిడి,ఫిబ్రవరి05(తెలంగాణ పత్రిక):గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సుందరగిరిలో తీయనున్న "డి"ఫోర్ లింకు కెనాల్ నుండి ఎల్21 మైనర్ కెనాల్ ద్వారా రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని,వెంటనే ఆ కాలువను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో భూములను కోల్పోతున్న బాధిత రైతులు బుధవారం రిలే నిరాహార దీక్షలను చేపట్టారు.ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ ఈ కాలువతో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని,కెనాల్ తీయడంతో 31మంది సన్న,చిన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితిలు ఉన్నాయని పలుమార్లు సంబంధిత అధికారుల ముందు గోడు వెళ్ళబోసుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం.కాలువ కింద విలువైన భూములు నష్టపోతున్న రైతుల రిలేనిరాహార దీక్షకు బహుజన సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా నిలిచారు.రైతులకు ఉపయోగం లేని కాలువను వెంటనే రద్దుచేసి, రైతుల బాధను అర్థం చేసుకొని వేరే దగ్గర నుండి చెరువులోకి నీరు వచ్చేలా చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్,సామాజిక వేత్త మంద శ్రీనివాస్,బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు ఎలగందుల శంకర్, దేగల వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, హనుమంతు,రైతులు మంతని మహేందర్, మంతని శ్రీనివాస్, జీల సమ్మయ్య,సంపత్,వంతడుపుల తిరుపతి,వెంకటేశ్వర్లు మహిళా రైతులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని అంగన్వాడీ టీచర్‌లు

**- స్థానికంగా ఉండని అంగన్వాడీ టీచర్లు**
**- ఇబ్బంది పడుతున్న అసిస్టెంట్ అంగన్వాడీలులి**
**- గర్భిణీలకు అందని పోషక పదార్థాలు అవకతవకలకు పాల్పడుతున్న సిబ్బంది.**



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 05.చందుర్తి మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్ లు సమయపాలన పాటించడం లేదని ఆయా అంగన్వాడి కేంద్రాలలోని అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామములో రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉండగా బుధవారం రోజున ఓ అంగన్వాడి టీచర్ ఉదయం 9 గంటల వరకు కేంద్రంలో ఉండవలసి ఉండగా , ఉదయం 9 గంటల 45 నిమిషాలకు అంగన్వాడి కేంద్రానికి వచ్చి విధులు నిర్వహిస్తుందని గ్రామస్తులు చెప్పుకొచ్చారు . ఇది ఇలా ఉండగా మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాల టీచర్ లు స్థానికంగా ఉండక సమయానికి అంగన్వాడీ కేంద్రానికి రాక వారు వచ్చేంత వరకు అసిస్టెంట్ అంగన్వాడీ లు చూసుకోవలసిన బాధ్యత ఏర్పడిందని వారికి ఇబ్బందిగా మారిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలోని లింగంపేట గ్రామంలోని ఓ అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు అందించే పోషక పదార్థాలు గుడ్లు పాలను అందించడం లేదని గర్భిణీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గర్భిణీలు అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి కోడిగుడ్లు ఇవ్వమని అడిగితే కోడిగుడ్లు రావడం లేదని మాటతో దాటేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన గర్భిణీ ఇలా చెప్పుకొచ్చారు . దీనిపై చందుర్తి అంగన్వాడి సూపర్వైజర్ ను వివరణ కోరగా ఈ విషయాలు మా దృష్టికి రాలేదని అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి సమయపాలన పాటించని అంగన్వాడీ టీచర్లపై అలాగే స్థానికంగా ఉండని టీచర్లపై పై అధికారులకు నివేదికలు సమర్పించి వారి ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల స్థాయి సమావేశం...



వీర్నపల్లి (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి) 05:జాతీయా బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం గారి సూచన మేరకు వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నాయకుల మండల స్థాయి సమావేశం నిర్వహించరు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం మాట్లాడుతూ.. బీసీలు నూటికి 60 శాతం ఉన్న విద్య ,ఉద్యోగ,రాజకీయాల్లో తమ వాటా తమకు దక్కేవరకు పల్లె పల్లెనా బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. మన పిల్లల భావితరాలు బాగుండాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం గ్రామ గ్రామాన బీసీ ఉద్యమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు మారవేణి మహేష్, వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమల మల్లేశం యాదవ్, మండల యూత్ అధ్యక్షులు దయ్యాల అంజి,ఉపాధ్యక్షులు సిర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జోగినిపెల్లి మల్లేశం, కార్యదర్శి మాడుగుల చిన్న లింబాద్రి, భూత ప్రశాంత్, కోశాధికారి బోడ చిన్న వెంకటి, కోశాధికారి వెలుగు మహేష్, కార్యవర్గ సభ్యులు దేశరాజు సత్తయ్య, తిరుపతి,బండారి మహేష్,గొడుగు సతీష్, సుంకరి దేవరాజు, సట్ల దేవరాజు, బోడ ప్రవీణ్, బూత హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి



**- తోట ఆగయ్య,,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు**

రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యవహార శైలిని తప్పు పట్టారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో బిఆర్ఎస్ ఒక్కరోజులో రాష్ట్రంలో సమగ్ర సర్వే నిర్వహించిన ఘనత కెసిఆర్ దని అన్నారు. ఆ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 62% బీసీలు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ జాతిపిత కేసిఆర్ అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి అందించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ విషయంలో కపట నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కేటాయించని పక్షంలో ప్రజలు కాంగ్రెస్ నాయకులను తిరగనివ్వరనే విషయం గుర్తించుకోవాలని అన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, మ్యాన రవి నాయకులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ షోకాజ్ నోటీసు

**- కుల గణనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యల నేపథ్యంలో నోటీసులు**

**- కుల గణన శాస్త్రీయ పద్ధతిలో జరిగిందన్న మహేశ్ కుమార్ గౌడ్**

**- పార్టీలో ఎవరు గీత దాటినా క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్న టీపీసీసీ చీఫ్**

కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ బుధవారం పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. కుల గణన సర్వేను తప్పుబడుతూ అభ్యంతరకరమైన భాషతో విమర్శలు చేయడం, కుల గణన ఫారంను దగ్ధం చేయడంపై వివరణ ఇవ్వాలంటూ ఈ నోటీసుల్లో పేర్కొంది.కుల గణన శాస్త్రీయ పద్ధతిలోనే జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 56 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆయన తెలిపారు. బీసీ సంఘాలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బీసీ సంఘాల నేతలు రాజకీయ నాయకుల ట్రాప్‌లో పడవద్దని విజ్ఞప్తి చేశారు.పార్టీలో ఎవరైనా సరే గీత దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు.

# ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అయినా మాకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలి

**- ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి కల్లెపెల్లి రఘువరన్**

**- ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు**

నల్లబెల్లి ఫీబ్రవరి 05 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయం లో ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీడివో నరసింహ మూర్తి, ఎంపివో పసర గొండ రవిగార్లకు మా ఈ పంచాయతీ ఆపరేటర్ల వేతనాల చెల్లింపుల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రతి వివరం ఆన్లైన్లో నమోదు మేము నమోదు చేస్తాము ఒక్కో కంప్యూటర్ ఆపరేటర్కు 9 నుండి 10 గ్రామపంచాయతీల విధులను క్లస్టర్ వారీగా చూసుకుంటున్నాము. పంచాయతీరాజ్ శాఖలో 2015లో ఈ పంచాయతీ వ్యవస్థ ప్రారంభమైన నుండి గ్రామపంచాయతీకి సంబంధించిన జనన, మరణ నమోదులు, టాక్స్ వివరములు, అనుమతులు, వృత్తి, వ్యాపార లైసెన్స్ జారి, అలాగే గ్రామ పంచాయతీకి సంబంధించిన చెక్కులు జారి,ఆన్లైన్ లావాదేవీలు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, ఈ పంచాయతీ పోర్టల్లో గ్రామపంచాయతీ వివరములు నమోదు నెలవారీగా రిపోర్టులు క్రోడీకరణ, ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్లో గ్రామపంచాయతీ వివరములు నమోదు, ఆన్లైన్ ఆడిట్, నెలవారి మాస నివేదికలు తయారు వంటి సేవలు గ్రామాలలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు నిర్విరామంగా చేస్తున్నాం. అంతే కాకుండా ఎన్నికల సమయంలో, డేటా ఎంట్రీ చేస్తాము ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి పనిలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వపరంగా వారికి కనీస గుర్తింపు లేకుండా ఉన్నారు.ప్రజాపాలన డాట ఎంట్రీ మొత్తం చేశాము రీసెంట్ గా టి పోల్ లో వచ్చిన ఓట్లను వార్డుల వారీగా రాత్రి పగలు ఆన్లైన్ నమోదు చేశాము. సకాలంలో రిపోర్టు ఇవ్వాలని ఉన్నతాధికారుల ఆదేశానుసారం రాత్రి పగలు అని తేడా లేకుండా కష్టపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రానికి జాతీయస్థాయిలో పంచాయతీ వార్డులు వస్తున్నాయంటే దానికి మూల కారణం మేమే అయినప్పటికీ మాకీ కనీస ఉద్యోగ భద్రత లేకుండా శ్రమకు తగిన వేతనం లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నాము. గతంలో పంచాయతీ కార్యదర్శులు సమ్మెబాట పట్టినప్పటికీ గ్రామపంచాయతీ



సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధులు నిర్వహించాముఇప్పటికైనా ప్రభుత్వం మమల్ని గుర్తించి గ్రీన్ ఛానల్ ద్వారా మాకు వేతనాలు అందించాలి అన్నారు,మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు మార్త నరేష్ సాటిక రజిని కాంత్ రెడ్డి, నాగరాజు అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల, ఫిబ్రవరి05,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. భుదవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ, వివిధ అన్ని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఫిబ్రవరి 10 నాడు అల్బెండజోల్ మాత్రలు అందచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల ద్వారా ఫిబ్రవరి 10 రోజున ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని, ఒక వేళ ఈ రోజున మిస్ అయిన పిల్లలకు ఫిబ్రవరి 17 నాడు మాప్ ఆప్ డే నాడు తప్పక అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వామ్యులు కావాలని, ఈ మాత్రల వలన సైడ్ ఎఫెక్టులు ఏమి ఉండవువని ప్రజల్లో,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి రజిత మాట్లాడుతూ



జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి వేయాలని, గ్రామాల్లో పట్టణంలో ముందుగా చాటింపు చేయాలని సూచించారు.1 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలందరికి సగము మాత్రను పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలని అన్నారు. 2 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసి పూర్తిగా నమలమని చెప్పాలని, మాత్రలను ఇచ్చే సమయంలో త్రాగు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నకు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించినారు.ఈ సమావేశం లో డి.డబ్ల్యూ.ఓ, లక్ష్మి రాజం, డిపిఆర్ఓ,వి.శ్రీధర్, ,మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్ ,జిల్లా విద్యా శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్



ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన దళిత సంఘ నాయకులు

ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన దళిత సంఘ నాయకులుతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ చేయడం పై హర్షం వ్యక్తంచేస్తూ, ఎస్సి వర్గీకరణకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కృషి చేయడం పై కృతజ్ఞతలు తెలిపారు.బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ అనుగుణంగా సమాజంలో నిరుపేద వర్గాలైన దళితులు వారికి కల్పిస్తున్న రిజర్వేషన్ సౌకర్యాలు అందరికీ లభింపచేయబడే విధంగా ఆలోచించి ఈరోజు ఉప కులాలలో ముఖ్యంగా మాదిగ వర్గం అనేది ఒక ప్రత్యేకత సంతరించుకున్నదిఅలాంటి వర్గంలో విద్య ఉపాధి ఉద్యోగాలలో వారు ఆశించిన మేరకు పొందలేకపోవడంతోని ఒక విధమైనటువంటి నిరాశతోని దళిత ఉపకులాలలో వర్గీకరణ జరిగినప్పుడు మాత్రమే వారికి విద్య ఉపాధి ఉద్యోగాలలో వారి జనాభా దామాషాకు అనుగుణంగా అవకాశాలు లభిస్తాయి అన్న భావనతోని దశాబ్దాల తరబడి ఉద్యమించడం జరిగిందియూపీఏ ప్రభుత్వం ఆనాడు వర్గీకరణకు సంబంధించి ఉషా మెహర కమిటీ వేయడం జరిగిందిఉషా మెహర కమిటీ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయింపచేసుకునే విధంగా తీర్పు రావడం ఆ తీర్పుకు అనుగుణంగా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడిన శాసనసభ శాసన మండలి సమావేశాలలో ముఖ్యమంత్రి సభలో ప్రకటింప చేశారు ఉపకుల వర్గీకరణ అమలుతోనే భవిష్యత్తులో నియామకాలు చేపట్టబోతాం పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాలు చేపట్టే లోపే వర్గీకరణ చట్టం రూపొందింపచేసి అమలు చేస్తాం అని వారు పేర్కొన్నారు దానికి అనుగుణంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక సబ్ కమిటీ వేయడం సబ్ కమిటీ కూడా ఈ అంశాన్ని పరిశీలించి ఒక ఏకసభ్య న్యాయ కమిషన్ వేయడం ఏకసభ్య న్యాయ కమిషన్ చేసిన సిఫారసులకు అనుకూలంగా వర్గీకరణ 3 క్యాటగిరిస్ గా ఒకటి అత్యంత నిరుపేద వర్గాలు ఏ విధమైనటువంటి ప్రభుత్వ రాయితీలు పొందలేనటువంటి వర్గాలను అత్యంత వెనుకబడ్డ వర్గాలుగా %ూ% క్యాటగిరి కింద 1% అలాగే %దీ% క్యాటగిరి కింద మాదిగ సమాజానికి సంబంధించిన ఉపకులాలు అన్నీ కలిపి వారు అధిక



శాతం ఉండడంతోని వారికి 9% కల్పింప చేయబడే విధంగా తదుపరి %జ% క్యాటగిరి 5% కల్పింపజేయబడే విధంగా రోస్టర్ పాయింట్స్ కూడా నిర్దేశించారు జగిత్యాలకు సంబంధించిన దళిత నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో వివక్షపై కాంగ్రెస్ నిరసన...

**- పాల్గొన్న ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్.**

**- జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు.**

రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్రానికి సరైన కేటాయింపులు చేయకపోవడంపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమానికి ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు పాల్గొన్నారు. సోమవారం టీపీసీసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర బడ్జెట్ పై నిరసనలు భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు భారీగా నిరసనకు దిగారు. నిరసన దీక్షకు హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వివక్షపూరితంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్లో నిధుల కేటాయింపు విషయంలో తెలంగాణ



రాష్ట్రానికి ద్రోహం జరిగిందని మండిపడ్డారు. కేంద్రంలోని ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు. నిరసన కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వేల్ముల స్వరూప, తిరుపతి రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, నళినీకాంత్, జిల్లాలోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

### -గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి05 తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తానని బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య తెలిపారు. బుధవారం నగరంలోని నిఖిల్?సాయి హోటల్?లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు అన్యాయం చేశాయని.. సమయానికి వేతనం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారన్నారు. విద్యాసంస్థల బకాయిల విడుదలకు పోరాటం చేస్తానన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్? సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలకు 20 రోజులు ఉందని, ప్రతి కార్యకర్త గెలుపు కోసం కష్టపడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రాష్ట్ర నాయకులు మల్లికార్జున్? రెడ్డి, మేడపాటి ప్రకాష్, టక్కర్ హనుమంత్ రెడ్డి లక్ష్మీనారాయణ, స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను నియంత్రించాలి....

### -బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్



గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మండలం పరిధిలోని వివిధ గ్రామలలో గల బెల్ట్ షాపులను వెంటనే నియంత్రించాలని బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డికి బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఆరు మోసాలు 66 అబద్ధాలలో ఒకటి అయిన బెల్ట్ షాపులు నియంత్రణ అని చెప్పి నేటికీ 13నెలలు అయినా గ్రామలలో బెల్ట్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అట్లాడుతూ మేము అదికారంలోకి వస్తె బెల్ట్ షాపులు నియంత్రిస్తామని, మాకు ప్రజల ప్రాణాలు ముఖ్యమని, బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి మాకు ఆదాయం ముఖ్యం కాదని చెప్పారని, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అదేవిధంగా ఆనాటి ములుగు ఎంఎల్ఏ, ఇనాటి మంత్రి సీతక్క ఆనాడు అసెంబ్లీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనాడు మాట్లాడుతూ అధ్యక్ష గ్రామలలో పగటి పూట వెళ్లాం అంటెనే భయం వేస్తుందని, బెల్ట్ షాపుల సమయపాలన సాయంత్రం 5నుండి 10 వరకు పెట్టాలని మాట్లాడడం జరిగిందికాని.. ఇప్పుడు అధికారం మీ కాంగ్రెస్ పార్టీది కదా.. మీకు నిజంగా మహిళల మీద ప్రేమ వుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేసి మీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం బెల్ట్ షాపులు నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వంజరి రాజు, సత్యం, శాతం స్వామి, కూర స్వామి, భీంకుమార్, చాకలిరాజు, నరసింహ రెడ్డి, అనిల్, ప్రసాద్, మహెష్, గణపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని కైవసం చేసుకుంటాం

### -గజ్వేల్ గడ్డ కాంగ్రెస్ అడ్డాగా మారడం ఖాయం
### - టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి
### - రెండవ వార్డు క్యాసారంలో ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ
### - క్యాసారం వార్డు కమిటీ అధ్యక్షునిగా కప్ప భాస్కర్ నియామకం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, గజ్వేల్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డగా మారడం ఖాయమని టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రెండవ వార్డు క్యాసారంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని యాదగిరి మాట్లాడుతూ గజ్వేల్ గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా మారడం ఖాయమన్నారు. అదేవిదంగా గజ్వేల్ మున్సిపాలిటీలో త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి ఒక ప్రభంజనం సృష్టిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గజ్వేల్ మున్సిపల్ పరిధిలోగల ప్రతి పేద ప్రజలకు అమలు చేసే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మోహన్ అన్నగారి రాజిరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ రెండో వార్డు కమిటీ అధ్యక్షునిగా కప్ప భాస్కర్ ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి గోపాలరావు పంతులు, తిగుల్ గ్రామ అధ్యక్షులు ఉప్పల ప్రవీణ్, నాయిని తిరుపతి, గజ్వేల్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, పంజాల రవి, కప్ప శంకర్, మామిడి కృష్ణ, కరుణాకర్ రెడ్డి, సతీష్, రవి, కయితి రాజు, సమీర్, బాలయ్యగారి రాజు, స్వామి, చింటూ, మీర్జాద్ జమీర్బేగ్, వడ్దారం స్వామి, రవి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం..

### మరియు జాతీయ పొగాకు నియంత్రణ విభాగం పై నా జిల్లా కుష్టి వ్యాధి సిబ్బంది మరియు పొగాకు నియంత్రణ సిబ్బందిఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 05)మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం కుష్టు వ్యాధి నివారణ కొరకే పక్షోత్సవాలు జరుపుకుంటున్నాం. 30.01.2025 నుండి 13.02.2025 వరకు ప్రతిగ్రామంలో కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం జరుపుకుంటున్నాం. . కుష్టు వ్యాధి లక్షణాలు చర్మంపై తెల్లని, ఎర్రని, రాగి వర్ణం కలిగిన మచ్చలు స్పర్శ జ్ఞానాన్ని కోల్పోయి ఉంటాయి మరియు పరిపెరల్ నరాలలో నొప్పి, వాపు కలిగి ఉండటం ప్రధాన లక్షణాలు. ఇలాంటి లక్షణాలు కలిగిఉన్న వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా మందులు లభిస్తాయి. ఈ సందర్భంగా సదాశివపేట పట్టణ ఆరోగ్య కేంద్రంనందు అందరూ కలిసి కుష్టు వ్యాధిపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలిఎవరికైనా చర్మం పైన పైన మచ్చలు ఉంటే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రంలో సందర్శించాలని సూచించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించినారు విద్యార్థులతో ప్రతిని చేయించారు ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి పొగాకు నియంత్రణ సూపర్వైజర్డాక్టర్ శ్రీకాంత్, సూపర్వైజర్ వినోదప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# జాయ్ డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్





తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 05) సదాశివపేటలో డాక్టర్ జశింత్ కుమార్ ఏర్పాటుచేసిన జాయ్ డెంటల్ క్లినిక్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. జాయ్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ జశింత కుమార్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు కళింపటేల్, బిఆర్ఎస్ నాయకులు శమీ, పెద్ద గౌడ్, రాజు, 19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ, నాని,రఘు గౌడ్, కాజా జబ్బర్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రెండో వార్డు కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కప్పభాస్కర్



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ క్యాసారం రెండవ వార్డు కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కప్ప భాస్కర్ ను నియమించినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అన్నగారి రాజిరెడ్డి తెలిపారు. రెండవ వార్డులో బుధవారం జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కప్ప భాస్కర్ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కప్ప భాస్కర్ మాట్లాడుతూ రెండవ వార్డు అధ్యక్షునిగా తనను నియమించిన మోహన్ అన్నగారి రాజిరెడ్డికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని యాదగిరికి, మల్లారెడ్డికి, గోపాలరావు పంతులుకు, సయ్యద్ బాబాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనను నమ్మి ఈ అవకాశం కల్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పట్టణంలోని రెండో వార్డులో గతంలో తాను కౌన్సిలర్ గా పోటీ చేసిన అనుభవంతో మళ్లీ ఈసారి ప్రజలు తనను కౌన్సిలర్ గా గెలిపిస్తారని ఆశిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజాసేవకే తన జీవితం అంకితమని తెలుపుతూ ప్రజా శ్రేయస్సు కోసం శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..

### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-05 రానున్న స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటుదామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్? కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రెండో సారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై మొదటిసారి జిల్లాకు వచ్చిన ఆయనకు బుధవారం ఇందల్వాయి టోల్?ప్లాజా వద్ద బీజేపీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లోలం సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు నాయుడు రాజన్న, శ్రావణ్, కేపీ రెడ్డి, శ్రీనివాస్ వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కరెంటు పోల్స్ డిజిటలైజేషన్...



ఎలిగేడు, ఫిబ్రవరి05, (తెలంగాణ పత్రిక) - ఎలిగేడు మండలంలోని 33 కెవి, 11 కెవి కరెంటుపోల్స్ కి నెంబర్ డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా ధూళికట్ట, సుల్తాన్ పూర్, లోకపేట, శివపల్లి, బురహాన్ మియాపేట, గ్రామాలలో డిజిటలేషన్ పూర్తిచేసుకుని. ముప్పిరితోట, లాలపల్లి తదితర గ్రామాలలో పోల్స్ కు నెంబర్ కేటాయించి ఏ నెంబర్ పోల్ వద్ద సమస్య వచ్చిందో తెలుసుకోవడానికి కన్స్యూమర్ గుర్తుపట్టడానికి నెంబర్ కేటాయించి సమస్య తెలియజేయడానికి సులభతరం అవుతుందని తెలిపారు. పాల్గొన్నవారు ఏడి శ్రీనివాస్, ఏయ్ సంపత్, లైన్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, లైన్మెన్ భాస్కర్, హెల్పర్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి ట్రస్మా నూతన కార్యవర్గం ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 05 ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల యాజమాన్యాల సంఘం ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ ఎన్నికలు మంగళవారం సాయంత్రం స్థానిక దివ్యభాల విద్యాలయంలో జరిగాయి.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సారథ్యంలో ఎన్నికలు నిర్వహించారు..జిల్లా గౌరవ అధ్యక్షులు గా గాదె సోమిరెడ్డి,జిల్లా గౌరవ సలహాదారుగా మెరుగు మధు, జిల్లా అధ్యక్షులుగా పాలకూర్లవెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీరాములు, మహిళా కార్యదర్శిగా వెల్దుర్తి భాగ్యలక్ష్మి, కోశాధికారిగా వంగూరు పాండు,జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడిగా కృష్ణంరాజు ఎన్నికయ్యారు.త్వరలో జిల్లాలోని రెండు రెవెన్యూ డివిజన్ కమిటీలు పూర్తిస్థాయి జిల్లా కమిటీ నియామకం జరగనున్నదనీ పాలకూర్ల వెంకటేశం తెలిపారు.కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండవీటి మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున మల్లారెడ్డి, సింగన బోయిన సత్యనారాయణ, మల్లికార్జున్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ షోకాజ్ నోటీసు

కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ బుధవారం పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. కుల గణన సర్వేను తప్పుబడుతూ అభ్యంతరకరమైన భాషతో విమర్శలు చేయడం, కుల గణన ఫారంను దగ్ధం చేయడంపై వివరణ ఇవ్వాలంటూ ఈ నోటీసుల్లో పేర్కొంది.కుల గణన శాస్త్రీయ పద్ధతిలో జరిగింది: మహేశ్ కుమార్ గౌడ్కుల గణన శాస్త్రీయ పద్ధతిలోనే జరిగింద.

# ర్యాష్, మైనర్ డ్రైవింగ్‌లపె ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 5): ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు నగరంలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం మత్తులో వాహనాలను నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని, అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరుయువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక



శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ..పాదచారులను భయభ్రాంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

**-మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ.**



వంగపేట,ఫిబ్రవరి,05 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్కకి, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ కి బీసీ లకు 42 % రిజర్వేషన్ కల్పించినందుకు మంగపేట మండల బీసీ సెల్ నుండి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే బీసీ కుల గణన చేసి బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరపున 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కల్పించకపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింద రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకపోయినా కూడా కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీలకు అండగా ఉంటుందని బహిరంగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగింద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తపరుస్తూ కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి మాట ఇచ్చింది అంటే కచ్చితంగా చేసి చూపిస్తుందని మరొకసారి ప్రజా ప్రభుత్వం నిరూపించింది వారు వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు..

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేయూత

**-బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం పరిధిలోని, కోనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ, గ్రామ కమిటీ సభ్యులైన, 1)వల్లెపు చంద్రమ్మ 2)కన్నెబోయిన వీరయ్య 3)గాడుదుల బాలయ్య లు అను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల అనారోగ్య కారణాల తో మృతి చెందారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన ఆ కుటుంబాలను ఆదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, బాధిత కుటుంబలకు, ఒక్కో కుటుంబానికి 10.000,పది వేల రూపాయల చొప్పున, మూడు కుటుంబాలకు 30.000 ముప్పై వేల రూపాయలను, గురువారం రోజున



కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. కుటుంబ పెద్ద దిక్కులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నటువంటి, ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి, అండగా నిలిచినా కోనాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ జెఎంఎం దహనం...

తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 5: ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభ శాసన మండలి లలో ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ స్థానిక అంబేద్కర్ సెంటర్లో బుధవారం దహనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిట్టి మల్ల మహేష్ మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దుచేసి దళితుల ఐక్యతకోసం 20% రిజర్వేషన్లను పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కార్యక్రమంలో దాసరి యాకయ్య,చదల యాకాంతం,మద్దెల రమేష్,బాణాల సంజీవ,బుర్గుల రజనీకుమార్,పగిడిపల్లి రాములు,ఆరె ఐలయ్య,బేతమాల్ల వెంకటయ్య,బింగి వెంకన్న,ఎడ్ల వెంకటయ్య,కాటమల్ల వెంకన్న,కారం రవి,ఇర్రి కృష్ణ, గార




వెంకన్న,బొడ్డువిజయ్,బాణాల వీరన్న, ఆశోద శశిధర్,ఆశోద ప్రవీణ్, బచ్చు యాకయ్య, గార సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారికి నిత్య కళ్యాణం

మఠంపల్లి, ఫిబ్రవరి 5(తెలంగాణ పత్రిక)మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహా మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.



# గజమాలలతో రాష్ట్ర మంత్రులకు ఘన సన్మానం...

**-జమ్మికుంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి.**

హుజురాబాద్ ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం కులగణన చేపట్టి విజయవంతంగా పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియజేసి నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి బీసీల జనాభా ప్రకారం వారికి రాజకీయ ఆర్థిక ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సందర్భంగా కుల గణన కోసం ఎంతగానో కృషి చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కు మంగళవారం రోజున గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు చేస్తూ ఘన సన్మానం చేసిన జమ్మికుంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



దేశిని స్వప్న కోటి, దొంత రమేష్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, తడక శ్రీకాంత్, బొంగోని వీరన్న, పంజాల అజయ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# మాతా శిశు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంమాతా శిశు కేంద్రాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ల హాజరు పట్టిక డైట్ విభాగాన్ని తనిఖీ చేశారు. విధుల పట్ల డాక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సుమన్ రావు ఆర్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# ఐదు లక్షల. (5,00,000)ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామము లో ఆకుల రాజయ్య, మనవరాలు ఆరోగ్య రీత్యా. నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం 5,00,000 అవుతాయి అని చెప్పిన వైద్యులు. అదే విషయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల నర్సింగం, దృష్టి కి తీసుకువచ్చారు వారు ఆకుల రాజయ్య, కుటుంబాన్ని తీసుకొని ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం,దగ్గరికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరించగా. ఆకుల రాజయ్య, మన కాంగ్రెస్ పార్టీ లో సీనియర్. నాయకులు ఈలాంటి నాయకులు 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ లో ఉంటడం అభినందనీయం అని అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది మీ మనవరాలుకు ఏం జరగదు అని ఓదార్చి వెంటనే మెడిపల్లి సత్యం, నిమ్స్ డైరెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వెంబడే ఆ పాప తండ్రి ఆకుల రవి, కి ఎల్ ఓ



సి,అందించడం జరిగింది. అలాగే ముందు ముందు కూడా పాప పరిస్థితి ఎలా ఉందో తెలియజేయగలరు ఏమైనా అవసరం ఉన్న నా వంతుగా సహాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఆకుల రవి,కుటుంబం సభ్యులు .ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం, కు మరియు వరాల నర్సింగం,కి ధన్యవాదాలు తెలియజేశారు.

# మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్ట్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తాజా మాజీ సర్పంచ్ లు ఐదు సంవత్సరాలు కష్ట నష్టాలు ఓర్చుకొని గ్రామాలు అభివృద్ధి చేసుకొనిగత 8 నెలలుగా అనేక రకాల ఉద్యమాలు చేస్తున్నం బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఇలా ప్రభుత్వము కళ్ళు మూసుకొని రాక్షస ఆనందం పొందుతుంది మా బిల్లులు ఇవ్వాలని ఎవరిని ఇబ్బంది పెట్టకుండా మేము శాంతియుతంగా ధర్నాలు రాస్తారోకాలు చేస్తుంటే ముందస్తు అక్రమ అరెస్టులు చేస్తున్నారు అయ్యా ముఖ్యమంత్రి, హెూమ్ మినిస్టర్, మా బిల్లులు ఇచ్చిన తర్వాతనే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆశిస్తున్నాము తాజా మాజీ సర్పంచులు బోయినిపల్లి మండలం అక్కనపెల్లి కర్ణాకర్, గుంటి శంకర్, చిందం రమేష్, బూర్గుల నందయ్య, మాట్లాడారు.




# ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెల తనిఖీ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ రోజు ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధుసుధన్, ఎలక్షన్ సూపరిండెంట్ హకీం, ఎమ్మార్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల ఆరాధ్య దైవం గాంధారి మైసమ్మ మహా జాతరను విజయవంతం చేయాలి...

భీమారం ఫిబ్రవరి 5(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రంలో ఆదివాసి నాయకులు ఎమ్మార్వో సదానందం చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో సదానందం మాట్లాడుతూ గాంధారి కిల మైసమ్మ మహా జాతర ప్రతి సంవత్సరం మాగ శుద్ధ పౌర్ణమి రోజున జరుపుతారు. ఈ గిరిజన జాతర చాలాప్రసిద్ధి చెందిన ఈ గాంధారి ఖిలా యొక్క చరిత్రలను భావితరాలు తెలుసుకోవాలని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని గాందారి కి ల అందాలను తిలకించాలని



అన్నారు.ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంఘం నాయకులు మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాష్, మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 5): ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు నగరంలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం మత్తులో వాహనాలను నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని, అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి, తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరుయువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక



శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ..పాదచారులను భయభ్రాంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

**-మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ.**



వంగపేట,ఫిబ్రవరి,05 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్కకి, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ కి బీసీ లకు 42 % రిజర్వేషన్ కల్పించినందుకు మంగపేట మండల బీసీ సెల్ నుండి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే బీసీ కుల గణన చేసి బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరపున 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కల్పించకపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింద రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకపోయినా కూడా కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీలకు అండగా ఉంటుందని బహిరంగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగింద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తపరుస్తూ కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి మాట ఇచ్చింది అంటే కచ్చితంగా చేసి చూపిస్తుందని మరొకసారి ప్రజా ప్రభుత్వం నిరూపించింది వారు వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు..

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకుల చేయూత

**-బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం పరిధిలోని, కోనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ, గ్రామ కమిటీ సభ్యులైన, 1)వల్లెపు చంద్రమ్మ 2)కన్నెబోయిన వీరయ్య 3)గాదుదుల బాలయ్య లు అను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల అనారోగ్య కారణాల తో మృతి చెందారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన ఆ కుటుంబాలను ఆదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, బాధిత కుటుంబలకు, ఒక్కో కుటుంబానికి 10.000,పది వేల రూపాయల చొప్పున, మూడు కుటుంబాలకు 30.000 ముప్పై వేల రూపాయలను, గురువారం రోజున



కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. కుటుంబ పెద్ద దిక్కులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నటువంటి, ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి, అండగా నిలిచినా కోనాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ జెఎంఎం దహనం...

తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 5: ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభ శాసన మండలి లలో ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ స్థానిక అంబేద్కర్ సెంటర్లో బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిట్టి మల్ల మహేష్ మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ బిల్లును రద్దుచేసి దళితుల ఐక్యతకోసం 20% రిజర్వేషన్లను పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాసరి యాకయ్య,చదల యాకాంతం,మద్దెల రమేష్,బాణాల సంజీవ,బుర్గుల రజనీకుమార్,పగిడిపల్లి రాములు,ఆరె ఐలయ్య,బేతమాల్ల వెంకటయ్య,బింగి వెంకన్న,ఎడ్ల వెంకటయ్య,కాటమల్ల వెంకన్న,కారం రవి,ఇర్రి కృష్ణ, గార




వెంకన్న,బొడ్డువిజయ్,బాణాల వీరన్న, ఆశోద శశిధర్,ఆశోద ప్రవీణ్, బచ్చు యాకయ్య, గార సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం

మఠంపల్లి, ఫిబ్రవరి 5(తెలంగాణ పత్రిక)మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.



# గజమాలలతో రాష్ట్ర మంత్రులకు ఘన సన్మానం...

**-జమ్మికుంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి.**

హుజురాబాద్ ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం కులగణన చేపట్టి విజయవంతంగా పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియజేసి నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి బీసీల జనాభా ప్రకారం వారికి రాజకీయ ఆర్థిక ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సందర్భంగా కుల గణన కోసం ఎంతగానో కృషి చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కు మంగళవారం రోజున గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు చేస్తూ ఘన సన్మానం చేసిన జమ్మికుంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



దేశిని స్వప్న కోటి, దొంత రమేష్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, తడక శ్రీకాంత్, బొంగోని వీరన్న, పంజాల అజయ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# మాతా శిశు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంమాతా శిశు కేంద్రాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ల హాజరు పట్టిక డైట్ విభాగాన్ని తనిఖీ చేశారు. విధుల పట్ల డాక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సుమన్ రావు ఆర్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# ఐదు లక్షల. (5,00,000)ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామము లో ఆకుల రాజయ్య, మనవరాలు ఆరోగ్య రీత్యా. నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం 5,00,000 అవుతాయి అని చెప్పిన వైద్యులు. అదే విషయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల నర్సింగం, దృష్టి కి తీసుకువచ్చారు వారు ఆకుల రాజయ్య, కుటుంబాన్ని తీసుకొని ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం,దగ్గరికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరించగా. ఆకుల రాజయ్య, మన కాంగ్రెస్ పార్టీ లో సీనియర్. నాయకులు ఈలాంటి నాయకులు 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ లో ఉంటడం అభినందనీయం అని అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది మీ మనవరాలుకు ఏం జరగదు అని ఓదార్చి వెంటనే మెడిపల్లి సత్యం, నిమ్స్ డైరెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వెంబడే ఆ పాప తండ్రి ఆకుల రవి, కి ఎల్ ఓ



సి,అందించడం జరిగింది. అలాగే ముందు ముందు కూడా పాప పరిస్థితి ఎలా ఉందో తెలియజేయగలరు ఏమైనా అవసరం ఉన్న నా వంతుగా సహాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఆకుల రవి,కుటుంబం సభ్యులు .ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం, కు మరియు వరాల నర్సింగం,కి ధన్యవాదాలు తెలియజేశారు.

# మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్ట్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తాజా మాజీ సర్పంచ్ లు ఐదు సంవత్సరాలు కష్ట నష్టాలు ఓర్చుకొని గ్రామాలు అభివృద్ధి చేసుకొనిగత 8 నెలలుగా అనేక రకాల ఉద్యమాలు చేస్తున్నం బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఇలా ప్రభుత్వము కళ్ళు మూసుకొని రాక్షస ఆనందం పొందుతుంది మా బిల్లులు ఇవ్వాలని ఎవరిని ఇబ్బంది పెట్టకుండా మేము శాంతియుతంగా ధర్నాలు రాస్తారోకాలు చేస్తుంటే ముందస్తు అక్రమ అరెస్టులు చేస్తున్నారు అయ్యా ముఖ్యమంత్రి, హెూమ్ మినిస్టర్, మా బిల్లులు ఇచ్చిన తర్వాతనే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆశిస్తున్నాము తాజా మాజీ సర్పంచులు బోయినిపల్లి మండలం అక్కనపెల్లి కర్ణాకర్, గుంటి శంకర్, చిందం రమేష్, బూర్గుల నందయ్య, మాట్లాడారు.




# ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెల తనిఖీ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ రోజు ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధుసుధన్, ఎలక్షన్ సూపరిండెంట్ హకీం, ఎమ్మార్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల ఆరాధ్య దైవం గాంధారి మైసమ్మ మహా జాతరను విజయవంతం చేయాలి...

భీమారం ఫిబ్రవరి 5(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రంలో ఆదివాసి నాయకులు ఎమ్మార్వో సదానందం చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో సదానందం మాట్లాడుతూ గాంధారి కిల మైసమ్మ మహా జాతర ప్రతి సంవత్సరం మాగ శుద్ధ పౌర్ణమి రోజున జరుపుతారు. ఈ గిరిజన జాతర చాలాప్రసిద్ధి చెందిన ఈ గాంధారి ఖిలా యొక్క చరిత్రలను భావితరాలు తెలుసుకోవాలని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని గాందారి కి ల అందాలను తిలకించాలని



అన్నారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంఘం నాయకులు మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి05బోధన్? మున్సిపాలిటీ పరిధిలో పన్ను వసూళ్లను సబ్? కలెక్టర్? వికాస్? మహతో మంగళవారం పరిశీలించారు. పన్ను వసూళ్ల కోసం మున్సిపల్? ప్రత్యేకాధికారి అంకిత్? ప్రత్యేక బృందాలను నియమించిన విషయం తెలిసిందే. వందశాతం పన్నులు వసూలు చేయాలని సబ్? కలెక్టర్? సూచించారు.

# బైండ్ల'ను ఎస్సీ'బి'లో ఉంచడం అన్యాయం

**- సంఘం రాష్ట్ర నేత యాలాద్రి**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 5: బైండ్ల కులస్తులను ఎస్ సి బి లో నే ఉంచడం బైండ్ల కులానికి తీవ్ర అన్యాయమేనని ఆకుల సంఘం రాష్ట్ర నాయకులు జిలకర యాలాద్రి అసంతృప్తి,ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నిజానికి 50 వేల జనాభా ఉన్న బైండ్ల కులాన్ని 2001లో 13 వేలుగా ఉన్నట్లు నాటి గణనలో ఆనాటి ప్రభుత్వం సూచించిందని ఆవేదన వ్యక్తం చేమార్చాలనిఎస్సీకమిషనర్కువినతిపత్రంఇచ్చినప్పటికీ,మాదిగ,మాలలు కుట్ర చేసి వర్గీకరణ పేరుతో బైండ్లను మోసం చేశారన్నారు. వెంటనే ఎస్ సి ఎ లోకి మార్చాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.బైండ్ల కులం కోసం పోరాడని ప్రజాప్రతినిధులు తక్షణమే రాజీనామా చేయాలన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొలమానాలు ఏమిటి?



**-మండల మాల సంఘ నాయకులు తలారి**



చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ వైయస్సార్ సెంటర్ నందు మాలల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకై అనుసరిస్తున్న దుందుడుకు వైఖరికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. షెడ్యూల్డ్ కులాల స్థితిగతులను అంచనా వేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ షమీం అక్తర్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక శాస్త్రీయంగా భారత రాజ్యాంగానికి లోబడి ఆర్టికల్ 341 ఆధారంగా చేసుకొని వర్గీకరణ చేయమని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మండల మాల సంఘం నాయకులు తలారి నాగరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిజెపి ఆర్ఎస్ఎస్, అనుబంధ శక్తులు ఒత్తిడి మేరకు రాష్ట్ర శాసనమండలి లో ఆమోదం తెలపడం జరిగిందని, ఒకవేళ తాత్కాలికంగా కాంగ్రెస్ పార్టీ ప్రయోజనం పొందడానికి ఆమోదం తెలిపినప్పటికీ అది సుప్రీంకోర్టులో కొట్టివేసి అవకాశం మరలా ఉందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ బిల్లును శాసనమండలిలో ఆపాలని వారు అన్నారు. షెడ్యూల్డ్ కులాలలో ఉన్న వరస కులాలను దోపిడీ దారులుగా అన్ని రాజకీయ పార్టీలు చిత్రీకరిస్తున్నాయని, రాబోయే స్థానిక ఎన్నికల్లో మాలలు పాలక పార్టీలకు బుద్ధి చెబుతారని, రాబోయే రోజుల్లో మిలిటెంట్ పోరాటాలు మాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వారు అన్నారు. తంబళ్ల మంగయ్య, బదుగు గణేష్, పోతురాజు రాజారావు, ఎలమందల లక్ష్మణ్, దాసరి వెంకటేష్, దాసరి క్రాంతి, అల్లి రవీంద్ర, రాయి రాజా, బేతి వంశీకృష్ణ, తలారి అరవింద్, మందపాటి రామకృష్ణ, పానం నరేందర్, అల్లి మనోజ్ నందు నూరి మన్నెమ్మ, పోతురాజు మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



సారంగాపూర్ మండలం ఫిబ్రవరి 5(తెలంగాణ దినపత్రిక) :సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామములోని రజక సంఘం నూతన అధ్యక్షుడు మర్రిపెల్లి శ్రావణ్ , ఉపాధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మర్రిపెల్లి శ్రవణ్ మాట్లాడుతూ పెంబట్ల రజక సంఘం అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తాను అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# భారత్ చేరుకున్న వలసదారుల విమానం

**- అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్**

**- చట్టవిరుద్ధంగా దేశంలో ఉంటున్న భారతీయులను వెనక్కి పంపిన అమెరికా**

**- 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి అమృత్సర్ చేరుకున్న విమానం**

అగ్రరాజ్యం అమెరికాలో కొత్తగా ఏర్పాటైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా ఉంటున్న ట్రంప్.. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. సరైన ధ్రువపత్రాలు లేకుండా, చట్టవిరుద్ధంగా తమ దేశంలోకి అడుగుపెట్టిన భారత పౌరులను ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. దాంతో 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17 ఈరోజు మధ్యాహ్నం అమృత్సర్లోని ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టులో ల్యాండ్ అయింది. కాగా, ప్రత్యేక విమానంలో స్వదేశానికి వచ్చిన వారంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారని సమాచారం. అవసరమైన సోదాల అనంతరం వారిని విమానాశ్రయం నుంచి బయటకు పంపనున్నట్లు తెలుస్తోంది. ఇక రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్కు రానున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు.

# మహాత్మా జ్యోతి భాపులే విద్యాలయం ఆకస్మిక తనిఖీ





**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-హాస్టల్స్ లోని స్టోర్ రూమ్, కిచెన్ గది క్లీన్ గా ఉండాలి**

సిరిసిల్ల, ఫిబ్రవరి05,(తెలంగాణ పత్రిక)మహాత్మా జ్యోతి భాపులే విద్యాలయంలోని స్టోర్ రూమ్, కిచెన్ గది నిత్యం క్లీన్ గా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి వద్ద ఉన్న మహాత్మా జ్యోతి భాపులే విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, వసతి గదులు, స్టోర్ రూం, కిచెన్ పరిశీలించారు. ఆహార పదార్థాలు నిల్వ చేసే, అలాగే సిద్ధం చేసే గదులు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం 7 వ, 8వ తరగతి సిలబస్ ఎంతమేరకు పూర్తి అయింది ఆరా తీశారు. అన్ని తరగతుల సిలబస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అన్ని తరగతుల విద్యార్థులతో నిత్యం ఆయా పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని పేర్కొన్నారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా ప్రణాళిక ప్రకారం సిద్ధం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారం నిర్వహిస్తే కఠినచర్యలు..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-05 వ్యభిచారం నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకునే అమ్మాయిలను కొందరు వ్యభిచార కూపంలోకి లాగుతున్నారని, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక స్థితిగతులను ఆసరాగా చేసుకొని మభ్యపెడుతున్నారన్నారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారమిచ్చిన వారి వివరాలు బయటికి ఇవ్వబోమని చెప్పారు.

# కుష్టు లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 విద్యార్థులకు కుష్టు లక్షణాలు ఉంటే వైద్యులకు సమాచారం ఇవ్వాలని జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ భార్గవి అన్నారు. బుధవారం బోర్గాం(పి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లెప్రసీ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శరీరంపై రాగి రంగు మచ్చలు ఏర్పడితే భయపడకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎంవో శ్రీనివాస్, టీబీ కో-ఆర్డినేటర్ రవి, డాక్టర్ సంతోష్, పాఠశాల హెడ్?మాస్టర్? శంకర్?, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో విద్యుత్ కోతల్లేకుండా చూడాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05రంజాన్ మాసం సందర్భంగా నగరంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ కోరారు. ఈ మేరకు బుధవారం ట్రాన్స్?కో ఎస్ఈ రవీందర్?కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి ఒకటి నుంచి రంజాన్ మాసం ప్రారంభమవుతుందని, తీవ్రమైన ఎండల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా డి1, డి6 సబ్? స్టేషన్ ఏరియాలో మొబైల్ ట్రాన్స్ఫార్మర్ను అందుబాటులో ఉంచి సహకరించాలని కోరారు.

# తనకు కేసీఆర్ ఫోన్ చేశారనే వార్తలపై ఈటల రాజేందర్ స్పందన

**- ఈటలను మళ్లీ బీఆర్ఎస్ లోకి రావాలని కేసీఆర్ పిలిచారంటూ ప్రచారం**


**- తనంటే గిట్టని వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఈటల**

**- తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని వ్యాఖ్య**



బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి ఫోన్ కాల్ వెళ్లిందని... మళ్లీ కలిసి పని చేద్దామని కేసీఆర్ పిలిచారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఈ ప్రచారంపై ఈటల స్పందించారు.ఇదంతా తప్పుడు ప్రచారమేనని ఈటల కొట్టిపడేశారు. తానంటే గిట్టని వాళ్లు, సోషల్ మీడియాలో ఉండే సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తారని ఆయన మండిపడ్డారు. ఈ ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కేసీఆర్ గురించి తాను స్పష్టంగా తన అభిప్రాయాలను చెపుతున్నప్పటికీ... కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పార్టీలు మారడం అనేది పిల్లల ఆటకాదని ఈటల వ్యాఖ్యానించారు. తామంతా బాధ్యత గల పొలిటీషియన్లమని చెప్పారు. వాళ్లది వాళ్ల పార్టీ, తమది తమ పార్టీ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సరైన సమాచారం లేదని... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో కూడా శాస్త్రీయత లోపించిందని విమర్శించారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే బీసీ-ఈ గ్రూపు తీసుకొచ్చారనేది తప్పుడు వాదన అని ఈటల అన్నారు. అంతకు ముందే కొన్ని ముస్లిం కులాలు బీసీ-బీ గ్రూపులో ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న కులాలను గుర్తించిన తర్వాతే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి చేయకుండా కులగణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని... దీనివల్ల ప్రజలకు ఉపయోగం లేదని చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పుడు తాను విద్యార్థి సంఘాలలో చురుకుగా ఉండేవాడినని ఈటల తెలిపారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో తాను చదువుకున్నానని... విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నానని చెప్పారు. విద్యార్థుల హక్కుల కోసం ఎప్పుడూ నిలబడతానని అన్నారు. ఎంతో నిబద్ధతతో రాజకీయాలు చేస్తున్న వ్యక్తిని తానని చెప్పారు.

# రోడెక్కుతున్న పల్లీల రైతులు



మహబూబ్ నగర్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, వికారాబాద్ ఇలా తెలంగాణవ్యాప్తంగా వేరుశనగ రైతులు రోడ్డెక్కుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండిచిన పంటకు గిట్టుబాటుధర కల్పించాలంటూ ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కేవలం రెండు రోజుల్లోనే క్వింటా ధర ఏకంగా మూడువేలు తగ్గిపోవడంతో నష్టాలు తప్పవంటూ ఆందోళన చెందుతున్నారు. తెలంగాణాలో వేరుశనగ పంటపై ఆధారపడ్డ రైతులు ఎక్కువగానే ఉన్నారు. అయితే ఇప్పుడు ఈ రైతులకు పెట్టిన పెట్టుబడి తిరిగి వెనక్కు రావడం అటుంచితే నిండా అప్పుల్లో మునిగిపోయే దుస్థితి ఏర్పడింది. తాజాగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో క్వింటా వేరుశనగ ధర ఏడువేల రూపాయల నుంచి ఏకంగా రెండు రోజుల్లో నాలుగువేలకు పడిపోయింది. ఇదేమని ప్రశ్నించేందుకు వెళ్లిన రైతులకు అధికారుల నుంచి బెదిరింపులు ఎదురవ్వడంతో రెచ్చిపోయారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ ను చొక్కా చిరిగేలా కొట్టారు. వికారాబాద్ జిల్లాలో సైతం వందలాదిగా రోడ్డెక్కిన పల్లీ రైతులు, గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఆందోళనలు చేశారు. రైతులు ఇంతలా రోడ్డెక్కడానికి ప్రధాన కారణం లాభాలు పక్కన పెట్టి కనీసం గిట్టుబాటు ధరకూడా రాకపోవడమే. గతంలో 500 రూపాయలు ఉండే ఎరువుల బస్తా ఇప్పుడు 1800 రూపాయలు పలుకుతోంది. విత్తానాల ఖర్చు పెరిగిపోయింది. పురుగు మందుల ధరలు సరేసరి. కూలీల ఖర్చులు సైతం భారంగా మారాయి. ఇలా పెరిగిన ధరలను భరించి, ఆరుగాలం శ్రమించి, వేరుశనగ సాగు చేస్తే ఏకంగా రెండు రోజుల్లో క్వింటాకు మూడువేల రూపాయలు అమాంతం పతనమవ్వడంతో రైతులు తట్టుకోలేకపోతున్నారు. తెల్లవారుజామున మూడు గంటలకు జోరున మంచుకురుస్తున్నా పల్లీలు కోసేందుకు వెళ్లి, రోజంతా పొలంలో శ్రమించి, మార్కెట్‌కు తీసుకొస్తున్నామనారు. ఇక్కడకు వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ, మిల్లర్లు కుమ్మకై ధరలు తగ్గిస్తున్నారని తెలంగాణలో వేరుశనగ రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అధిక వడ్డీలతో బయట అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాం, ఇప్పుడు కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కు రాకపోతే ఎలా బతకాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణా వేరుశనగ రైతన్న. అయితే దీనిపై మార్కెట్ కమిటీ మరోలా స్పందిస్తోంది. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈ ఏడాది వేరుశనగ పంటలో ఆశించిన స్థాయిలో నాణ్యత లేదు. పంట నాణ్యత లేకపోవడం వల్లనే ధరలు అమాంతం పడిపోయాయి. ఇదే విషయం రైతులకు వివరించే ప్రయత్నం చేస్తున్నామంటున్నారు. మా పంటకు నాణ్యత లేకపోతే రెండు రోజుల క్రితం క్వింటా ఏడువేల రూపాయలకుపైగా ఎందుకు ధర పలికింది. ఇప్పుడు కేవలం రెండు రోజుల్లోనే ఎందుకు ఇంతలా పతనమైంది. ఇందంతా మార్కెట్ కమిటీ అధికారులు చేస్తున్న కుట్ర, కావాలనే రైతులను ముంచుతున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇలా తెలంగాణ వ్యాప్తంగా వేరుశనగ రైతల పరిస్థితి దయనీయంగా మారింది. పంటలకు కనీసం గిట్టుబా టుధర కల్పిస్తామంటూ ప్రకటనలు చేసే ప్రభుత్వాలు, పల్లీ రైతలను ఆదుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇలాగే వదిలిస్తే గతంలో పత్తి రైతుల ఆత్మహత్యల తరహాలో పల్లీ రైతుల ఆత్మహత్యలు తప్పవం టూ హెచ్చరిస్తున్నారు రైతులు. తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే రైతులకు న్యాయం చేయాలనే డి?మాండ్ చేస్తున్నారు.

## తీన్మార్ మల్లన్న పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తంగళ్ళపల్లి రెడ్డి సంఘం



**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 05:** తీన్మార్ మల్లన్న పై బుధవారం తంగళ్ళపల్లి మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ.. మొన్న రెండు తారీకునాడు జరిగిన బిసి బహిరంగసభలో పాల్గొని రెడ్డికులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రెడ్డికులం వారు బీసీల ఉచ్చ తాగుతున్నారని రెడ్డి సామాజిక వర్గం తలదించుకునేలా అసభ్య పదజాలం వాడారని కక్షపూరితంగా మాట్లాడారని ఇతర బహిరంగ సభలపై వేదికలపై కూడా రెడ్డి కు లస్తులను కించపరిచే విధంగా మాట్లాడిన మాటలు రెడ్డి సామాజిక వర్గ ప్రతిష్టలు భంగం కలిగే విధంగా ఉన్నాయని రెడ్డిల పైన ఇతర కులస్తులు దాడులు చేసే విధంగా మాట్లాడారని, దీనివల్ల తెలంగాణలో అభద్రత వాతావరణం ఉంటుందని సమాజంలో ఇతర కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయని తెలియజేస్తూ

గౌరవ ప్రధానమైన పట్టుభద్రుల పదవిలో ఉండి ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రజలు రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు స్వేచ్ఛను కాలరాసే విధంగా వాక్యాలు ఉన్నాయని ఇలాంటి వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నఅలియాస్ చింతపండు నవీన్ ను వెంటనే శాసన సభ మండల నుండి బర్తఫ్ చేసి రెడ్డి సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ నుండి బహిష్కరించాలని ఈసందర్భంగా రెడ్డి సంఘం తరపున ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమానతతోనే సమాజాభివృద్ధి...

విద్య, వైద్యం, సాంకేతికత.. ఏ రంగం చూసినా మహిళల ప్రాధాన్యత పెరుగుతూనే ఉంది. ఆధునిక యుగంలో స్త్రీలు కూలిపనుల దగ్గర నుంచీ ఫైలట్ వరకూ అన్నింటా భాగస్వామ్యులు అవుతున్నారు. తమను తాము అభివృద్ధి చేసుకుంటూ ఆర్థికంగా కుటుంబానికి చేయూతనిస్తున్నారు. 'ఈ పని పురుషులు మాత్రమే చేయాలి' అనే సనాతన భావాలను పటాపంచలు చేస్తూ వారితో సమానంగా స్త్రీలూ పనిచేసి చూపిస్తున్నారు. మహిళలకు అలవాటు లేక అన్ని పనులూ చేయలేకపోవచ్చు. కానీ అవకాశం వస్తే చేసే సామర్థ్యం వారిలో ఉంటుంది. దీన్ని అందరూ గుర్తించాలి. సమాజంలో వేళ్లూనుకున్న సనాతన భావాలను నేటి యువత చెరిపేస్తూ ముందుకెళుతోంది. 'ఇది ఆడవాళ్ల పని, అది మగవాళ్ల పని' అని తేడా లేకుండా ''ఇంటిపని ఇద్దరిదీ'' అని ఆచరణాత్మకంగా ముందుకు అడుగులు వేస్తోంది. ఈ మార్పును అందరూ స్వాగతించాలి. అప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుంది. స్త్రీల కంటే పురుషులు అధికమనే భావం మన సమాజంలో నరనరాన ఇంకిపోయింది. దానికి కారణం సనాతన పురుషాధిక్య భావజాలం.. ఆధునిక వ్యాపార విష సంస్కృతి.. పెరుగుతున్న మతతత్వ ప్రభావాలు. ఈ పాత చింతకాయపచ్చడి అభిప్రాయాలు ఇంకా చాలామంది వదిలించుకోవడం లేదు. అవే అమ్మాయిలను ముందుకు వెళ్లకుండా అడ్డుపడుతున్నాయి. కానీ అభ్యుదయ ఆలోచనలతో ఉన్న వారు తమ పిల్లల్ని స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు లేకుండా సమానతా భావాలతో ప్రోత్సహిస్తున్నారు. దాంతో వారంతా తమ భవిష్యత్తు లక్ష్యాల్ని నెరవేర్చుకునే క్రమంలో ముందుంటున్నారు. నేల నుంచి నింగి వరకూ ఎగురుతూ 'ఏ విషయంలోనూ తగ్గేదే లేదు' అని నిరూపిస్తున్నారు. అందుకే 'అబ్బాయిలయితే ఏదో ఉద్ధరిస్తారు.. అమ్మాయిలయితే ఏదో తీసుకుపోతారు' అనే ఆలోచనలకు స్వస్తి చెప్పి, ఇద్దరినీ సమానంగా చూడాలి. ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో..: చదువుకుని ఉన్నతస్థాయికి ఎదుగుతున్న మహిళలు డాక్టర్ అయినా, లాయర్ అయినా, జర్నలిస్ట్ అయినా.. పురుషులతో పోల్చి చూస్తే వారికి ఆయా సంస్థల్లో బాధ్యతల్లోగానీ, చెల్లించే జీతాల్లో గానీ అసమానతలు కొనసాగుతున్నాయి. స్త్రీలు అంత సమర్థులు కారనే భావన అన్ని రంగాల్లో కనిపిస్తోంది. ఇలాంటి భావాలకు ఫుల్‌స్టాప్ పెడుతూ ఎందరో స్త్రీలు సొంత సంస్థలను నిర్వహిస్తూ, ఆయా సంస్థల్లోనూ కీలకమైన బాధ్యతలు చూస్తున్నారు. కొన్ని సంస్థల్లో సిఇఓల స్థాయిల్లో కంపెనీలను నిర్వహిస్తూ విజయపథంలో నడిపిస్తున్నారు. స్టార్టప్‌లతో మొదలై కోట్ల టర్నోవర్లకు చేరుకుంటూ అటు కుటుంబాలను, ఇటు వ్యాపారాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మహిళలు ఎందరో ఉన్నారు. రాజకీయాల్లో.. వ్యాపారాల్లో.. సైన్యంలో.. అంతరిక్షంలోనూ.. దేశం అభ్యున్నతికి పాటుపడుతున్నారు. ప్రస్తుతం మనదేశ ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా పనిచేస్తున్న నిర్మలా సీతారామన్.. ఇందిరాగాంధీ తర్వాత రెండో మహిళా రక్షణమంత్రి కూడా. ఫోర్బ్స్ 2024లో ప్రపంచంలోని వంద మంది అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో సీతారామన్ 32వ స్థానంలో ఉన్నారు. గీతా గోపీనాథ్. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న భారతీయఅమెరికన్ ఆర్థికవేత్త. ఆమె తన వృత్తి నైపుణ్యంతో ఇతర దేశాలను ఆర్థిక ప్రమాదాల నుండి బయటకు తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. మరొకరు ఫైనాన్స్ ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో అన్షులా కాంత్ ఒకరు. ఆమె కూడా ఈ జాబితాలో నిలిచారు. ఆమె చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, వరల్డ్ బ్యాంక్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్. ఆమె స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తన వృత్తిని ప్రారంభించి- క్రమంగా ప్రపంచబ్యాంక్ స్థాయికి చేరుకున్నారు. ఇలా ఎందరో తమ తమ రంగాలలో పురుషులను మించి, రాణిస్తున్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి, బాధ్యతలు నిర్వహించడానికి లింగ, వయసు అడ్డుకావని నిరూపిస్తున్నారు. ఇప్పటికైనా సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలకు సమ ప్రాధాన్యత ఇవ్వకపోతే దేశం, సమాజం పురోగతిని సాధించలేవు. ఇంటిపని ఇద్దరిదీ..: సహజంగా ఉదయం నిద్ర లేచిన దగ్గర నుండీ ఇంట్లో ఆడవాళ్లు వంటగదిలో దూరిపోతారు. గిన్నెలు కడగడం, బట్టలు ఉతకడం, ఇల్లు శుభ్రం చేయడం వంటి పనుల్లో మునిగితేలతారు. పురుషులు మాత్రం ఆ పనులకూ మాకూ ఎలాంటి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తారు. కానీ కాలం మారుతోంది. మహిళలు కూడా బయటకు వచ్చి పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ సమానంగా ఇంటిపనులు చేసుకోవాలి. ఆ మార్పు ఎక్కడ నుంచి మొదలవ్వాలి అని ప్రశ్నించుకుంటే. మన నుంచే .. మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. పిల్లలకు బాల్యదశలో ఉన్నప్పుడే నేర్పించాలి. ఇంట్లో ఆడపిల్ల ఉందంటే, చిన్నప్పటి నుంచే ఇంటి పనులు చెబుతూ ఉంటారు. పనులు నేర్పించడం తప్పు కాదు. కానీ, కేవలం ఆడపిల్లలకు మాత్రమే నేర్పాలనే ఆలోచన మానుకోవాలి. అబ్బాయిలకు అన్ని పనులూ నేర్పించాలి. స్త్రీ-పురుషులు ఇద్దరూ సమానమనే విషయం పిల్లలకు చెప్పాలి. అప్పుడు క్రమంగా వాళ్లు పెద్దయినా ఆలోచనల్లో తప్పక ఆ మార్పు కనిపిస్తుంది.



పిల్లల పెంపకంలో: %పిల్లల్ని కనేది ఆడవాళ్లే కాబట్టి .. వారిని పెంచే బాధ్యత కూడా వాళ్లదే అనుకుంటారు. దీనికి కారణం మహిళను సంతానం కనడానికే అనే సనాతన భావన.. ఆమెను ఓ యంత్రంలా, పనిచేసే బానిసగా చూడటం చాలామంది మెదళ్ళలో నాటుకుపోయింది. పిల్లల్ని కనడం ఓ ఎత్తు అయితే, వారిని పెంచడం సహనంతో కూడిన బాధ్యత. అయితే మారుతున్న ఈ కాలంలో ఉద్యోగం చేసే తల్లులూ చాలామంది ఉన్నారు. ఈ క్రమంలో పిల్లల పెంపకం తండ్రులు కూడా తీసుకు ంటున్నారు. చంటి పిల్లలకు స్నానం, డ్రెస్ చేయించడం, తగిన ఆహారం తయారుచేయడంలో బాధ్యత వహిస్తున్నారు. ఏడ్చిన సందర్భాల్లో ఆడిస్తున్నారు. ఈ మార్పు స్వాగతించ తగ్గదే. అయినా పూర్తిస్థాయిలో లేదనే సర్వేల వెల్లడి. విదేశాల్లో అయితే తండ్రులకు పిల్లల సంరక్షణ కోసం ఏకంగా శిక్షణ ఇస్తున్నారు. అలాంటి వాతావరణం మనదేశంలో కూడా రావాలి. చంటిపిల్లల్ని పట్టుకోవడం అంటే ఎంతో సహనం ఉండాలి. అందుకు ప్రతిఒక్క తండ్రి మానసికంగా సిద్ధపడాలి. అది తల్లి బాధ్యతే అని కాకుండా తండ్రి కూడా చూసుకోవాలి. ఇప్పుడు వారికీ మెటర్నిటీ లీవ్ ఇస్తున్నారు. అలాంటి అవకాశం లేకపోతే సెలవు పెట్టుకోవాలి, వర్క్ ఫ్రం హెూం విధానం అడిగి, పిల్లల పెంపకంలో సహకరించాలి. అప్పుడే మార్పు సాధ్యపడుతుంది. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు తమ ప్రతిభతో సమాజంలో అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. ఈ పితృస్వామ్య సిద్ధాంతాలను నాశనం చేస్తూ ఉన్నతస్థాయిలకు చేరుకుంటున్నారు. వారికి తోడుగా, అండగా ఉంటూ సమభావనతో ఉండాల్సిన బాధ్యత మన అందరిదీ. ఆవైపు అందరం కలిసి అడుగులు వేద్దాం.. సమానతా భావాలను పెంపొందిద్దాం..

క్రీడలు..: స్కూలు దశలో ఉన్నప్పుడే పిల్లలకు ఆటలు పరిచయం అవుతాయి. అబ్బాయిలకు కబడ్డీ, క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, సైక్లింగ్, పరుగు పోటీల్లో పాల్గొంటే ప్రోత్సహించిన తల్లిదండ్రులు అమ్మాయిలను మాత్రం 'ఎగరకు, పొట్టి బట్టలు వేసుకోకూడదు' అంటూ ఆంక్షలు విధిస్తారు. ఇది లింగ వివక్షే. ఒకవేళ ఆడినా చిన్న చిన్న ఆటలకే పరిమితం చేస్తారు. దాంతో స్కూలు స్థాయిలోనే వారు ఆగిపోతున్నారు. ఇక అక్కడ నుంచి పెళ్లి, పిల్లలు అంటూ చాలామంది వారిని వెనక్కిలాగే ప్రయత్నాలు చేస్తున్నారని ఓ సర్వేలో వెల్లడైన వాస్తవాలు.

క్రీడల్లో కూడా కుస్తీ, బాక్సింగ్, కబడ్డీ, వెయిట్‌లిఫ్టింగ్ మహిళలకు తగినవి కాదని చాలామంది అభిప్రాయం. ఈ మూస ఆలోచనా ధోరణులను సవాలు చేస్తూ చాలామంది క్రీడాకారిణులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారు. సిడ్నీలో 2000 సంవత్సరంలో కరణం మల్లీశ్వరి కాంస్యం సాధించి, ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న తొలి భారతీయ వెయిట్‌లిఫ్టర్‌గా నిలిచారు. ఆమెలో ఉన్న ఆత్మవిశ్వాసమే ఆ స్థాయిలో నిలబెట్టింది. ఇది దేశంలోని ఎందరో యువతులకు స్ఫూర్తినిచ్చింది. ఇలా ఎం.సి. మేరీకోమ్, సానియా మీర్జా, సైనా నెహ్వాల్, పి.వి. సింధు, సాక్షి మాలిక్, మీరాబాయి చాను.. ఇలా ఎందరో క్రీడాకారిణులు అవరోధాలను అధిగమించారు. ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్, ఆసియా క్రీడల్లో పతకాలు సాధించి, భారత్ గర్వపడేలా చేశారు. వీరంతా పెళ్లిళ్లు చేసుకున్నారు. పిల్లల్నీ కన్నారు.


మన రాష్ట్రంలో కొమురం భీం జిల్లా బురుగూడకు చెందిన శకుంతల వ్యవసాయ కూలీ. నలుగురు ఆడపిల్లలు. రోజంతా కష్టపడాల్సిందే. అలాంటి ఆమె పరుగు పోటీల్లో పాల్గొంటున్నారు. ఇప్పుడు ఆమెకు 47ఏళ్లు. అయినా జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని, పతకాలు సాధిస్తున్నారు. ఈ మధ్య ఉత్తర్‌ప్రదేశ్‌లో నిర్వహించిన పోటీల్లో 45 సంవత్సరాల కేటగిరీలో పాల్గొని, కాంస్యం అందుకున్నారు. అందుకే మన అమ్మాయిలనూ క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిద్దాం.

# మహేష్ తో ప్రియాంక తీయనున్న సరికొత్త మూవీ

తర్వాతి మాసంలో,అద్భుతమైన 'ఆర్ఆర్ఆర్' హిట్ తర్వాత, దాదాపు మూడు సంవత్సరాలు గ్యాప్ తీసుకున్న రాజమౌళి, ఇప్పుడు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో ఒక మెగా ప్రాజెక్ట్‌లో చేతులు కలిపేందుకు సిద్ధమయ్యారు. ఈ కొత్త చిత్రం ప్రపంచవ్యాప్తంగా పాన్ వరల్డ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా రూపొందించబడుతుంది. టాలీవుడ్‌లో రాజమౌళి పేరు ఒక బ్రాండ్ కావడంతో, ఆయన తదుపరి చిత్రంపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ ప్రాజెక్టు, ప్రస్తుతం '%యావీదీ% 29' అని పేరుపొందింది, కానీ చిత్రంలోని ఇతర వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడవ్వలేదు. అయితే, ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తారని గాసిప్ లు వినిపిస్తున్నాయి. ప్రియాంక చోప్రా ఈ చిత్రంలో నటించేందుకు ఆంగ్లంలో మంచి పారితోషికం తీసుకుంటున్నట్లు వార్తలు ప్రచారం అవుతున్నాయి. ప్రత్యేకంగా, ప్రియాంక చోప్రా 30 కోట్ల రూపాయలు తీసుకుంటున్నారని కొన్ని మీడియా రిపోర్టులు చెప్తున్నాయి. ప్రియాంక చోప్రా, ప్రస్తుతం అమెరికాలో సెటిల్ అయిన తర్వాత హాలీవుడ్‌లోనూ మంచి గుర్తింపు సంపాదించింది. ఆమెకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ దృష్ట్యా, ఈ భారీ పారితోషికం ఆమెకు ఇవ్వడంలో అంగీకారం వచ్చినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో, టాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఆమె మరింత ప్రాముఖ్యతను పెంచుకోగలుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. మహేష్ బాబు ఈ చిత్రంలో తన కొత్త లుక్‌తో అభిమానులను ఆకట్టుకునే విధంగా కష్టపడుతున్నాడు. రాజమౌళి దర్శకత్వంలో మరొక మాస్టర్‌పీస్ రూపుదిద్దుకోబోతున్నట్లు అనిపిస్తోంది. SSMB 29μ చిత్రానికి సంగీతాన్ని ఎం.ఎం. కీరవాణి అందిస్తున్నారు. ఈ చిత్రానికి కథను,రాజమౌళి తండ్రి వి జయేంద్ర ప్రసాద్ రాశారు. మహేష్ బాబు-రాజమౌళి కాంబినేషన్ ప్రేక్షకులలో భారీ అంచ నాలను కలిగిస్తోంది.







Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# స్థానిక ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన తప్పిదం

# ప్రజెంట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయవద్దని కోరారు

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ హాల్ నందు ఈ సమావేశంలో,ఈనెల10 న ఎస్సీ కులాల మాజీ జెడ్పిటిసి,ఎంపీటీసీ, ప్రతినిధులతో సమావేశం.షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (ఎస్సి హెచ్ పీ ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుండి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ ఎంపీటీసీ,జడ్పిటిసి,వార్డు సభ్యుల ఎస్సీ రిజర్వేషన్ 2019 లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో జనరల్ లో కలిపి తప్పిదం చేశారని అన్నారు.అదే విధానం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి మరోసారి తప్పిదం చేయకుండా 2014 స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఆధారంగా ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడక ముందు ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల సమస్యలు పరిష్కరించుకోవడానికి ఎన్నికల ముందు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఉద్యమానికి మాట ఇచ్చిందన్నారు.ఆ మాట మీద కట్టుబడి అసెంబ్లీ ఎన్నికల్లో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసినారని తెలియజేశారు.ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని



లేని పక్షములో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఆనాటి నుండి ఈనాటి వరకు ఒక సంవత్సరం కాలం గడిచిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 10 న కొత్తగూడెం సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో సమావేశం ఎస్సీ కులాల మాజీలు జెడ్పిటిసి,ఎంపీటీసీ, వార్డు నెంబర్లు,సర్పంచులు ఉప సర్పంచ్లు,వివిధ పార్టీల,సంఘాల నాయకులు,అభ్యుదయ, సామాజిక స్పృహ కలిగిన ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరై స్థానిక ఎన్నికల రిజర్వేషన్ పై చర్చించుకోవడానికి తప్పకుండా కదలి రావాలని బొమ్మెర కోరారు.

# ఈ సారైనా అవకాశం దక్కేనా..

# ఏళ్లుగా పార్టీ కోసం నిరంతరంగా కృషి

**- కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్న రవీందర్ యాదవ్..- పదేళ్లుగా ఎమ్మెల్యే తో ఇబ్బందులు పడినా పార్టీ గెలుపుకు ఎనలేని కృషి..-విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి రాక..- ఎన్నో ఇబ్బందులు, కష్టాలు తట్టుకొని ముందుకు..- కష్టకాలంలోనూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యువనేత..- కేటీఆర్, కవితకు అత్యంత సన్నిహితుడిగా ఉన్నరవీందర్ యాదవ్..- పార్టీ కార్యక్రమాలను ఉధృతంగా ముందుకు తీసుకువెళ్లడం విజయం..- అందరి చూపు రవీందర్ యాదవ్ వైపే..- శేరిలింగంపల్లి యువనేతకు అవకాశం ఇవ్వాలని కార్యకర్తల విజ్ఞప్తి..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక): హైదరాబాద్ అనగానే ఇప్పుడు అందరికి గుర్తుకు వచ్చేది హైటెక్ సిటీ. కీలకమైన ఐటీ ప్రాంతమంతా శేరిలింగంపల్లి నియోజవర్గంలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో ఉప్పెనలా యువనేత రవీందర్ యాదవ్ దూసుకు వస్తున్నారు. 20 ఏళ్లుగా భారాసలో కొనసాగుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. విద్యార్థి దశ నుంచే గులాబీ జెండా పట్టారు. ప్రత్యేక తెలంగాణ కోసం రోడ్డెక్కి ఆందోళన చేశారు. పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెల్లడమే కాకుండా అన్ని తానై కార్యకర్తలకు అండగా నిలుస్తూ వస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మంది వస్తుంటారు.. అధికారం పోగానే పోతుంటారు. కానీ ఏళ్లుగా నమ్ముకున్న సిద్ధాంతం, ఆరాధ్య దైవంగా భావించే అధినేత కేసీఆర్ మాటలు శిరసా వహిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఊహ తెలిసినప్పటి నుంచి చేతపట్టుకుంది గులాబీ జెండా.. మా గుండెల్లో కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేస్తుంటారు. అలాంటి నేతకు ఏళ్లుగా భారాస మొండి చెయ్యి చూపిస్తూ వస్తుంది. అందరికి ఆత్మీయుడుగా ఉన్నా.. రాజకీయ సమీకరణాలతో పార్టీ మొదటి నుంచి అన్యాయం చేస్తోందన్న భావన స్థానిక ప్రజల్లో వ్యక్తం అవుతోంది. అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్యే ను గెలిపిస్తే..అధికారం పోగానే కారు దిగి కాంగ్రెస్ లోకి వెళ్లారు. ఇప్పుడు శేరిలింగంపల్లిలో పార్టీకి పెద్ద దిక్కుగా రవీందర్ యాదవ్ ఉన్నారు. ఎన్ని కష్టాలు పడినా పార్టీ కోసం తన శక్తి వంచన మేర శ్రమిస్తున్నారన్న భావన స్థానిక ప్రజల్లో వ్యక్తం అవుతోంది. ఈ సారైనా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ అవకాశం ఇస్తాడా..? అని జోరుగా చర్చించుకుంటున్నారు. కార్యకర్తలు మాత్రం సీనియర్ నేతగా పార్టీ కోసం విస్తృతంగా శ్రమిస్తున్న రవీందర్ యాదవ్ కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.. విద్యార్థి దశ నుంచి రవీందర్ యాదవ్ నాటి టీఆర్ఎస్వీ నేటి బీఆర్ఎస్వీలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జ గా ఉన్నారు. ఉద్యమంను స్థానికంగా బలోపేతం చేయడంలో రవీందర్ యాదవ్ ఎనలేని కృషి చేశారు.శేరిలింగంపల్లి అంటే ఎక్కువగా సెటిలర్స్ ఉంటారు. అలాంటి ప్రాంతంలోనూ పార్టీని బలంగా జనంలో ఉ



ంచగలిగారు. 2014లో పార్టీ అధికారంలోకి వచ్చింది.
ఆ తర్వాత అధికారంను చూసి వలసలు పెరిగాయి. గాంధీ సైతం అప్పుడే పార్టీలోకి వచ్చారు. వచ్చినప్పుడు కూడా పార్టీ నిర్ణయాన్ని రవీందర్ యాదవ్ శిరసావహిస్తూ కలిసి పని చేస్తూ ముందుకు వెళ్లారు. తర్వాత కొన్నాళ్ల నుంచే రవీందర్ యాదవ్ తో పాటుగా ఉద్యమకారులను అణిచివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కానీ రవీందర్ యాదవ్ తన సొంతగా పార్టీ కోసం పని చేస్తూ విజయం కోసం కృషి చేయగలిగారు. ఉద్యమకారులకు అన్యాయం.. ఇప్పుడైనా న్యాయం జరిగేనా.. పదేళ్లుగా పార్టీ అధికారంలో ఉన్నా నమ్ముకున్న ఉద్యమకారులకు అన్యాయమే జరిగింది. వలస నేతలతో తీవ్ర ఇబ్బందులు పడినా ఏనాడు అధినేత కేసీఆర్ నిర్ణయాన్ని వ్యతిరేకించ లేదు. దాదాపు 20 ఏళ్లకు పైగా పార్టీ కోసం పని చేస్తూ జెండాను మోస్తున్నారు. ఇప్పుడు సామాన్య కార్యకర్తలా ప్రతి దానిలో ముందుండి నడిపిస్తూ కార్యకర్తలకు భరోసాను ఇస్తున్నారు. ఇన్నాళ్లు అన్యాయం జరిగినా ఇప్పుడైనా న్యాయం జరుగుతుందని విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. కార్యకర్తలు సైతం రవీందర్ యాదవ్ కు న్యాయం చేయాలని కోరుతున్నారు..

# మానవత్వాన్ని చాటుతున్న జర్నలిస్టు కిరణ్ గండికోట

# మానవసేవయే మాధవసేవ కిరణ్ జర్నలిస్ట్

**- నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు తన వంతు సహాయ సహకారాలు- సొంత ఖర్చులతో సేవలు అందిస్తున్న జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గండికోట - జర్నలిస్ట్ కిరణ్ కు పలువురి అభినందనలు**



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,,ఫిబ్రవరి 5,, తెలంగాణ పత్రిక : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో గత కొన్ని నెలలుగా కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి ఎన్నో ఇబ్బందులు పడుతూ ఫుట్ పాత్ మీద జీవనం సాగిస్తున్న వృద్ధుడు బాబూరావు.అతని దుర్భర జీవితాన్ని, కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి అతను పడుతున్న బాధను గమనించిన జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గత నెలలో ఉచిత వైద్య సేవలు అందేలా సహకరించి,తన స్వంత డబ్బుతో రెండు నెలలకు సరిపడా ఖరీదైన మందులు ఇప్పించాడు. సొంత అయిన వాళ్లే పట్టించుకోని పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న వారిని చూసి పలకరిస్తే ఎక్కడ సహాయం అడుగుతారేమోనని పరిచయం ఉన్న వాళ్ళు పక్కకి తప్పుకొని వెళ్తున్న నేటి రోజుల్లో, తనకేమీ కానటువంటి తనకు సంబంధం లేని నిర్భాగ్యుల పట్ల కిరణ్ కుమార్ ఔదార్యాన్ని చూపిస్తున్నాడు.చలికి వణుకుతూ ఫుట్ పాత్ మీద ఉన్నటువంటి అనాథలకు దుప్పట్లను స్వెటర్లను పంపిణీ చేసి నిర్భాగ్యుల పట్ల తన మానవత్వాన్ని చాటుకున్నాడు. కాళ్లకు ఇన్ఫెక్షన్ అయిన బాబూరావును కిరణ్ స్వయంగా ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి దగ్గరుండి తాను కూడా ఫస్ట్ ఎయిడ్ చేయడంలో సహాయ పడ్డారు. మానవసేవే మాధవసేవ అని పెద్దలు చెప్పిన మంచి మాటే స్ఫూర్తిగా కిరణ్ కుమార్ సేవలు నిలుస్తాయి. వయస్సులో చిన్న వాడే అయినా కిరణ్ ఆలోచనలు, పనులు గొప్పవి అనడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవాలని కిరణ్ కోరుతున్నారు.కిరణ్ కుమార్ సేవలను పలువురు అభినందిస్తున్నారు. ఇటువంటి మంచి కార్యాలు కార్యక్రమాలు చేస్తున్న కిరణ్ జర్నలిస్టుగా ఉండడం జర్నలిస్టులకే గర్వకారణం.

# పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో

# ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ పూజలు

## పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని అయ్యప్ప స్వామి పూజలో తెలంగాణా రాష్ట్రం లోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా దేవాలయం నిర్మించి, విగ్రహ ప్రతిష్ట జరిపి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ద్వితీయ వార్షకోత్సవం నిర్వహించారు. బుధవారం దేవాలయంలో,పూజారి మాధవన్ నంబూద్రి, పూజారి బృందావనం నరసింహ మూర్తి,ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గణపతి హెూమం, కళశాభిషేకం, అన్నదానం, పడిపూజామహెూత్సవము నిర్వహించారు. 700 మందికి అన్నదానం. ఈ సందర్బంగా సుమారు 700 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల.పూజా కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



శ్రీనివాస రావు. పాల్గొని పూజలు చేశారు.కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, బోగిని శ్రీను, నాగ భూషణం, లింగాపురం పావని, భట్టు మంజుల, మారుతి నాగేశ్వరరావు, మల్లెల నాగేంద్రంలి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరా (శివాలయం )ఆలయ నూతన కమిటీ

# ఏకగ్రీవంగా ఎన్నిక - నూతన అధ్యక్షులుగా బండారు నరేంద్ర

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 05,,తెలంగాణ పత్రిక పినపాక మండలం సీతంపేట గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుదవారం దేవస్థానంలో సమావేశమైన సభ్యులు తొలుత పలు అభివృద్ధి అంశాలపై , శివరాత్రి మహెూ త్సవం గురించి చర్చించారు. అనంతరం ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులుగా బండారు నరేంద్ర, కొండేరు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులుగా అరే శంకరయ్య , ప్రధాన కార్యదర్శి గా బండారు రామ చందర్ రావు, కోశాధికారిగా అరే లెనిన్ ప్రసాద్, కొండేరు కృష్ణ మూర్తి తో పాటు16 మంది సభ్యులుతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు బండారు నరేంద్ర, కొండేరు వెంకటేశ్వర్లు సంయుక్తంగా మాట్లాడుతూ రాబోయే శివరాత్రి మహెూత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు రాకుండా , ప్రజలకు ఎటువంటి సమస్యలు కలగకుండా



ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజ రాజేశ్వర ఆలయ నూతన కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# గురుకులం ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు స్వచ్ఛంద సేవ సంస్థ

# ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ వితరణ

పినపాక నియోజకవర్గ ప్రతినిది,, పిబ్రవరి 05,,తెలంగాణ పత్రిక :పినపాక మండలం లోని విప్పల గుంపు పాఠశాల నందు మహర్షి స్వచ్ఛంద సేవ సంస్థ వారు నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, ఐదవ తరగతి లో ప్రవేశ పరీక్ష వ్రాయు విద్యార్థులకు బుధ వారం మహర్షి స్వచ్ఛంద సంస్థ వారు స్టడీ మెటీరియల్ ను అందజేయడం జరిగింది. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కే నాగయ్య పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పెద విద్యార్థులకు ప్రవేశ పరీక్ష కోసం ప్రిపేర్ అవడానికి స్టడీ మెటీరియల్ ను అందించడం అభినందనీయం అని అన్నారు. సమాజానికి ఉపయోగపడే సేవలు స్వచ్ఛందంగా చేస్తున్న మహర్షి స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు తోల శ్రీనివాస్ రావు కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క స్టడీ మెటీరియల్ ను బాగా చదివి గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షలో వత్యంత ప్రతిభ కనబరిచలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులను ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. ను మండల విద్యాశాఖ తరుపున సన్మానం చేశారు . స్టడీ మెటీరియల్ను కిస్టారం, కొత్తూరు, అమరారం,, విప్పల గుంపు పాఠశాలల విద్యార్థులకు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రాంగో పాల్, డి ఆర్ పి లు శ్రీకాంత్, రాజేష్ లు , ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లచ్చు, జమామూర్తి, ప్రశాంత్, సిఆర్పిలు పాపారావు, సాంబశివరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# నిర్మల్ గ్రామీణ కేజీబీవి పాఠశాలలో

# విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 5:– భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, నిర్మల్ గ్రామీణ కేజీబీవి పాఠశాలో గురువారం విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి. రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తీ కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం–2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098, 181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు.



విద్యార్థులచే భేటీ బచావో భేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపిఓ మురళి, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్స్ అఫ్ ఇండియా మేడిపల్లి మండల కమిటీ ఎన్నిక

# అధ్యక్షుడిగా కూరెళ్ల ఉపేందర్ ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 5 ( నిజం చెబుతాం ) వర్కింగ్ జర్న లిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) మేడిపల్లి మండల అడహాక్ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి ప్రమోద్ కుమార్ తదితరుల పర్యవేక్షణలో మేడిపల్లి మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం మేరకు మేడిపల్లి మండల అధ్యక్షుడిగా కూరెళ్ళ ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా వావిలాల చంద్రశేఖర్, కోశాధికారిగ శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరితో పాటు ఉపాధ్యక్షులుగా చంద్ర శేఖర్, సురేష్ చౌదరి, సంయుక్త కార్యదర్శిగా నందీశ్వర్,కార్యనిర్వాహక కార్యదర్శిగావెంకన్న ఎన్నికయ్యారు. శంకరాచారి, ప్రవీణ్,నరేందర్, కిరణ్ నాయక్, ఎంఎస్ జార్జ్, కమలాకర్, ప్రకాష్, రత్నకుమార్,దీపక్, కృష్ణ, ఎల్లేష్ తదితరులు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించిన రాష్ట్ర కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సన్మానించారు.

# చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్

# కల్పించాలి:ధూళిపాల ధనుంజయ నాయుడు




తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 05 చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన హుజూర్నగర్ ఆర్డిఓ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు 50శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, అలాగే ఎంతో కాలంగా బీసీలు ప్రధానంగాడిమాండ్ చేస్తున్నట్లుగా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోటతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరినప్పటికీ కేంద్రం పెడచెవిన పెట్టిందని, నిన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధంగా 56శాతం గా ముస్లింలతో కూడిన బీసీల జనాభా ఉన్నదని అంతే అదే జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 56శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని, బడ్జెట్లో కూడా నిధులు జనాభా ప్రాతిపదికగా కేటాయించాలని ఉపాధి అభివృద్ధికి ఖర్చు చేయాలని సబ్సిడీ రుణాలను వృత్తిదారులందరికీ అందించాలని ఆయన కోరారు.బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలుచేయాలని ముఖ్యంగా ముఖ్యంగా అన్ని జిల్లాల్లో బీసీ భవన్ లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రై సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కందుల వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి నాయకులు దొంతగాని సత్యనారాయణ గోపన బోయిన వెంకటేశ్వర్లు జక్కుల రమేష్ జక్కుల అంజయ్య కర్నే శ్రీనివాస్ జక్కుల రమణ పాల్గొన్నారు

## వ్యవసాయ బావిలో పడి రైతు మృతి

తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 5 వైరా మండలం పరిధిలోని వల్లాపురం గ్రామంలో మొక్కజొన్న పంటకు సాగునీరు పెట్టేందుకు పొలానికి వెళ్లిన రైతు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గ్రామానికి చెందిన వడ్డేపూడి రమేష్ (43) తనకున్న ఎకరం పొలంతో పాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. బుధవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో తాను సాగు చేస్తున్న మొక్కజొన్న పంటకు మోటర్ల సహాయంతో తాగునీరు పెట్టెందుకు పొలం వద్దకు వెళ్ళాడు. రమేష్ పొలం వద్ద విద్యుత్ మోటార్ నడుస్తూ పొలం వద్ద ఎవరు కనబడకపోవడం గమనించిన మరో రైతు యలమాటి లక్ష్మణ్ రమేష్ కోసం గాలించగా పొలాల సమీపంలో ఉన్న బావి వద్ద రమేష్ చెప్పులు, కండువా కనిపించాయి. దాంతో స్థానిక రైతు లక్ష్మణ్ రమేష్ భార్య కృష్ణవేణికి, స్థానికులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినాడు. ఆ తర్వాత స్థానికులు రమేష్ కోసం బావిలో గాలించుగా మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య కృష్ణవేణి, కుమార్తె కీర్తి ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## అంతర్జాతీయ కరాటే క్రీడాకారునికి ఘన సన్మానం



మందమరి టౌన్ ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక)మందమర్రి పాత బస్టాండు ప్రాంతానికి చెందిన అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు పఠాన్ జమీల్ ఖాన్ ఇటీవల . భారత క్రీడారత్న అవార్డు . స్వీకరించిన సందర్భం గా మందమర్రి పాత బస్టాండ్ లోని బెల్లం చాయ్ షాప్ లో . జమీల్ ఖాన్ ను ఘనంగా సత్కరించడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో అవార్డు లు అందుకోవాలని . పాత బస్టాండ్ వర్తక వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య ఆకాంక్షించారు. . ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేష్, వ్యాపార సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జైన శ్రీధర్, నిజాం తదితరులు పాల్గొన్నారు

## ముత్యంపేట ప్రాథమిక పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ



మల్లాపూర్:ఫిబ్రవరి05 2025 (తెలంగాణ పత్రిక) మండలంలోని ముత్యంపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బుధవారం మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ముత్యంపేట మండల ప్రాథమిక పాఠశాల క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ముత్యంపేట పాఠశాల తరఫున క్యాలెండర్ చేయించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు గంగాధరను అభినందించారు. ఈక్యాలెండర్ ఆవిష్కరణలో పాఠశాల విద్యార్థులతో పాటు సి ఆర్ పి తెడ్డు దేవరెడ్డి, ఉపాధ్యాయుడు జగన్మోహన్ పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ ని సన్మానించిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



మందమరి టౌన్ ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక): నూతన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఘనంగా శాలువా తో సన్మానించిన. ఆత్మీయ జ్ఞాపకను అందజేసిన మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం నాయకులు -మందమర్రి మున్సిపాలిటీకి నూతనంగా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ శ్రీ రాజలింగు ని సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించటం జరిగింది పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్. వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మనీరాజ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్,పట్టణ గౌరవ సలహాదారులు నక్క తిరుపతి, ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి అనిధర్ రెడ్డి,నక్క పవన్,ప్రచార కార్యదర్శి రామసాని సురేందర్,చింతకింది రవి, జాడి ముకుందం,సభ్యులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ సురేష్ కన్నుమూత

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 5: ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో వ్యక్తి కన్నుమూసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మూల స్తంభం తండాకు చెందిన డోజర్ డ్రైవర్ గుగులోతు సురేష్(39) కుటుంబ కలహాలతో జనవరి 28న, పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స కోసం మహబూబాబాద్ లోని ధరణి హాస్పిటల్ కు తరలించారు. ట్రీట్మెంట్ పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం కన్నుమూశాడు.సురేష్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారికి లివర్ మార్పిడి అవసరమై సహాయం కోరిన తల్లిదండ్రులు

జగిత్యాల ఫిబ్రవరి 5 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన చక్కటి రుద్రనీల్ 2 సంవత్సరాల వయసు గల అబ్బాయి లివర్ పూర్తిగా దెబ్బతిని, అనారోగ్య సమస్యతోబాధపడుతు న్నాడు.ప్రస్తుతం హైదరాబాద్‌లోనినీలోఫర్ హాస్పిటల్లో చికిత్స పొందుతు న్నాడు. ఆ బాలుడి తల్లిదండ్రులు లివర్ ట్రాన్స్‌ప్లాంట్ (మార్పిడి) కోసం ఆర్థిక సహాయం కోరుతున్నారు.ఆ అబ్బాయి యొక్క కాలేయం పూర్తిగా దెబ్బతిన్నది,అందువల్ల తక్షణమే లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ చికిత్సకు అవసరమైన అన్ని పరీక్షలు పూర్తి అయినప్పటికీ,వాటికి సంబంధించిన ఖర్చులు అధికంగా ఉన్నాయి.గత 4 నెలలుగా హైదరాబాదులో చికిత్స తీసుకుంటున్న ఈ అబ్బాయి, ప్రస్తుతం ఆపరేషన్ చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కోరుతున్నారు.రోగి తల్లి హారిక,తండ్రి రాజు కాగా,సహాయం అందించేందుకు గూగుల్ పే / ఫోన్ పే నంబర్: 7396428500 అందుబాటు లో ఉంది.ఈ బాధిత కుటుంబం నుండి కోరిన సహాయం,ఈ లివర్ మార్పిడి ఆపరేషన్‌ను పూర్తిచేసేందుకు అత్యంత కీలకమైంది.దాతలు ఎవరైనా ముందుకు వచ్చి,అబ్బాయి ఆపరేషన్ కు సహకరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



## మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ చొరవతో ఐలాపురం కు బస్సు సౌకర్యము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు.

ఏటూరునాగారం ఫిబ్రవరి5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్‌బీ ఆరు సంవత్సరాల తర్వాత ఐలాపూర్ కు బస్సు సౌకర్యం.ప్రజల సమస్యలు తెలిసిన నాయకురాలు మంత్రి సీతక్క ఐలాపూర్ లో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర, ప్రజల సౌకర్యార్థం కోసం భక్తుల సౌకర్యం కోసం, అదేవిధంగా కొండాయిలో జరిగే గోవిందరాజులు నాగులమ్మ ల జాతరకు విశేష భక్తజనం తమ మొక్కులను చెల్లించడానికి వస్తున్న క్రమంలో ప్రజలు గాని భక్తులు గాని ఇబ్బంది పడకుండా ఉండడానికి ప్రజల సమస్యలు తెలుసుకుని వారి వారి సౌకర్యార్థం కోసం వివిధ శాఖల అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తున్న మంచి మనసున్న మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయానికి ప్రజలు ధన్యవాదములు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు అదేవిధంగా ఫారెస్ట్, ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యానికి వీలుగా ఉండే విధంగా, వారిని ఒప్పించి మేప్పించి సహకరించే విధంగా మంత్రి సీతక్క చేశారని అన్నారు.మండల ప్రజల తరఫున మంత్రి సీతక్క కి జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు.



## శాస్త్రవేత్తల కృషి వల్లే శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నాం

### -వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గాని

వనపర్తి ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): సైన్స్ ఫెయిర్లు విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసే విజ్ఞాన కేంద్రాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో మూడు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫేర్ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి.ఈ మూడు రోజుల పాటు ఎంతోమంది విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు సైన్స్ ఫెర్'కు హాజరై విద్యార్థులను అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు. చివరి రోజు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను వీక్షించా రు. విద్యార్థుల మెడికల్ క్యాంపును సందర్శించి విద్యార్థులందరిని అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి వల్లే ఈరోజు మనం విద్యా, వైద్యరంగం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృ ద్ధిని సాధిస్తున్నామని శాస్త్రవేత్తల కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



## స్పందన నాట్య కళామండలి అధ్వర్యంలో పాటల పోటీలు

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 05స్పందన నాట్య కళామండలి అధ్వర్యంలో మహా శివరాత్రి పండగ సందర్భంగా ఫిబ్రవరి 23న గాన గంధర్వుడు శ్రీ ఎస్పీ బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పందన నాట్య కళామండలి అద్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణబాబు తెలిపారు. బుదవారం పాటల పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ పాటల పోటీలలో పాల్గొనే కళాకారులు ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన పాటలకే ప్రాధాన్యత ఇవ్వబడును. విజేతలకు మొదటి బహుమతి రూ.10,000, రెండవ బహుమతి రూ.8,000 మూడవ బహుమతి రూ.6,000 నాల్గవ బహుమతి రూ.4,000 ఐదవ బహుమతి రూ.2,000 ఇవ్వబడును. ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటలు కాకుండా ఇతర గాయకులకు చెందిన పాటలు పాడిన వారికి 5 గురికి జ్యూరీ, 10 మందికి కన్సోలేషన్ తో పాటు 10 ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు కొట్టు బాబు తెలిపారు. ఇట్టి పాటల పోటీలలో పాల్గొనే కళాకారులు ఎంట్రీ ఫీజు రూ.150 లు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 83411 0919770134 60121 9396768922 లలో సంప్రదిం చవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన నాట్య కళామండలి గౌరవ అధ్యక్షులు గొట్టె రామయ్య, ప్రధానకార్యదర్శి ధూళిపాళ రామక్రిష్ణ ప్రసాద్, ప్రచారకార్యదర్శి గోపనబోయిన వేంకటేశ్వర్లు, కోల శ్రీను, చిలకరాజు లింగయ్య, నలమాధ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## కులగణన దేశానికే రోల్ మోడల్ తెలంగాణ

### బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



తెలంగాణ పత్రిక,హైదరాబాద్ ఫిబ్రవరి5:తెలంగాణ చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) దేశంలోనే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం నాడు ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా పూర్తి చేసిన సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) ఒక చారిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బలహీన వర్గాల జనాభా గణాంకాలపై చర్యలు చేపట్టడం ఆనందకరమని ఈ సర్వే నివేదికకు పూర్తి చట్టబద్ధత కల్పించాలని ఉద్దేశంతో కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రిమండలి అమల్లోకి తెచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 6 నవంబర్ 2024న సర్వే ప్రారంభించగా 25 డిసెంబర్ 2024 నాటికి పూర్తి అయ్యిందని 50 రోజులు సర్వే ముగిసిన సమయానికి మొత్తం కుటుంబాల సంఖ్య గ్రామీణ ప్రాంతాలలో 66,99,602 గా తేలిందని నగర ప్రాంతాలలో ఆ సంఖ్య 45,15,532 గా ఉందని మొత్తం 1,12,15,137 కుటుంబాలు అంటే 96.09% గా ఉందని సరిగ్గా ఏడాది కాలంలో పూర్తి చేసిన నివేదిక ప్రజల ముందు ఉంచడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46.25% ఉన్న బీసీలు మైనార్టీలలోని బీసీలు కలుపుకొని 56.33% ఉండడం బీసీలందరికీ సమాజంలో సముచితమైన గౌరవ స్థానం కల్పించాలన్న ఆలోచన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. పకడ్బందీగా అమలు ఇతర రాష్ట్రాలలో ఇలాంటి ప్రక్రియ న్యాయస్థానాల ముందు నిలవకపోవడంతో అలాంటి తప్పిదం జరగకుండా సర్వే పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకున్నారని, అందుకు బీసీ సామాజిక వర్గాలకు న్యాయం జరగాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా గత 75 సంవత్సరాలలో ఎన్నో వినతులు వచ్చిన బలహీనవర్గాలు, ఇతర కులాలు, ఉపకులాలకు, సంబంధించిన వివరాలు సేకరించబడలేదని అందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక):మందమర్రి మండలంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పట్టణ ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ కడారి శ్రీధర్ కోరారు.బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు పట్టణానికి చెందిన పాత్రికేయులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికలు, చానల్లో రిపోర్టర్లుగా ఉండి ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని అన్నారు.అందులో చాలామంది ఎక్కువగా పేదలు ఉన్నారని, కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇంటిలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని ఇండ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

## ఎస్ ఐ శ్వేత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 05.మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కొక్కుల శ్వేత మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వం తో మాట్లాడి ఎక్స్ గ్రేషియాతో పాటు వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా కల్పించి తక్షణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ మహేష్,మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్, మాజీ కౌన్సిలర్ గంగయ్య, సత్తు శ్రీనివాస్, జాడి రాజు,గోళ్ళే సంపత్,బండారి వినోద్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగ పరీక్ష కేంద్రాల తనిఖీ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05ప్రైవేటు జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షల నిర్వహణను బుధవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని కాకతీయ, ఎస్ఆర్, వెక్టర్, సత్య వోకేషనల్ కళాశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్ష కేంద్రాల్లో జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. ప్రతి కేంద్రానికి సీసీ కెమెరాలు అమర్చామని, అవి పని చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వ్యాధినిరోధక టీకాలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరి -డాక్టర్ దుర్గా భవాని

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 05,,తెలంగాణ పత్రిక :ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలిపారు. బుధవారం ఆమె పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల పోతిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి, అక్కడ టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. టీకా ఏ మోతాదులో వేస్తున్నారో పరిశీలించారు. అనంతరం తల్లిదండ్రులు బిడ్డల ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం ఉన్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05ఆర్మూర్ మండలం మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో ఒకరికి జైలుశిక్ష పడింది. వేల్పూర్? పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేల్పూర్? మండలంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా రామన్నపేట్? గ్రామానికి చెందిన తెడ్డు రమేశ్? మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. అనంతరం మేజిస్ట్రేట్? ఎదుట హాజరుపర్చగా రెండురోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 5, (తెలంగాణ పత్రిక):ప్రస్తుత సమాజం లో అందరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం మునగాలలోని తెలంగాణ గవర్నమెంట్ మోడల్ స్కూల్ విద్యార్థులకు, సైబర్ అవగాహన దివాస్ సందర్భంగా, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, ప్రస్తుతం జరుగుతున్న జంప్ డిపాజిట్ స్కాం, మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలు, క్రిప్టో కరెన్సీ లాభాల సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సైబర్ అవగాహన దివాస్ సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ వారు అందరూ సైబర్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, వాట్సాప్ లో వచ్చిన ఏపీకే ఫైల్ ఇన్స్టాల్ చేయవద్దని, లోన్ ఆప్ లలో లోన్ తీసుకోకూడదని, క్రెడిట్ కార్డు మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి నేరాల గురించి అవగాహన కల్పించారు . సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా cybercrime.gov.in ని సంప్రదించాలని, పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు. అనంతరం మునగాల సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వాడకంలో తగు జాగ్రత్తలు తీసుకొని ఎడల సైబర్ క్రైమ్ మోసాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపద్యాయులు , విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు రేషన్‌షాపులు తెరిచి ఉంచాలి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05:చందూర్ మండలకేంద్రంలో రెండు రేషన్‌షాపులు తెరిచి సరుకులు పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. బుధవారం తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చందూర్‌లోని రెండు షాపులతోపాటు ఘన్‌పూర్‌లోనూ ఇదే డీలర్ ఉండడంతో సకాలంలో సరుకులు పంపిణీ చేయడం లేదన్నారు. ఈ విషయంపై అధికారులు దృష్టి పెట్టి, ఇబ్బందులు తీర్చాలని కోరారు.

## నూతన మున్సిపల్ కమిషనర్'ను ఘనంగా సన్మానించారు -మాజీ కౌన్సిలర్ నక్క రాములు



వనపర్తి ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ 7వ వార్డు మాజీ కౌన్సిలర్ నక్క రాములు, వార్డు సీనియర్ సిటిజన్స్ మున్సిపల్ కమిషనర్'ని మర్యాదపూర్వకంగా కలిసి వారి చాంబర్లో వారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా 7వ వార్డు అభివృద్ధి సమస్యలపై 7వ వార్డు మాజీ కౌన్సిలర్ నక్క రాములు యాదవ్, కాలనీ ప్రెసిడెంట్ నారాయణ, దాస్, శ్రీనివాసులు, ఉస్మాన్, లియాకత్ అలీ, పజిల్ బిగ్ అడ్వకేట్ సత్యనారాయణ శ్రీశైలం చీర్ల రాజు బి.శ్రీను వార్డు అభివృద్ధి సమస్యలపై సహకరించాలని మున్సిపల్ కమిషనర్'ని కోరడం జరిగింది.

## మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డి హౌస్ అరెస్ట్

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 05మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలనీ హైదరాబాద్ లోని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డి ని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సర్పంచ్ లు అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు సంవత్సరన్నర కాలం పూర్తయిన నిధులు విడుదల చేయకపోవడంతో మాజీ సర్పంచ్ లు అప్పులు తీర్చే మార్గం లేక పరువు కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వం బిల్లులను విడుదల చేయకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరైంది కాదని వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.



# సామాజికవేత్త ముసుగులో భూదందాలకు మద్దతు

### - 50 సంవత్సరాల రిజిస్ట్రేషన్ పేపర్లు ఉండగా ధరణిలో దొంగ పహాని పుట్టించి భూ కబ్జా చేయడానికి ప్రయత్నం

### - భూ కబ్జాదారుడే దొరగా చలామణి దీనికి మద్దతుగా సామాజికవేత్తల ముసుగులో మోసాలు



హుజురాబాద్ ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట పట్టణంలోని కోరపల్లి రోడ్డుకు ఆనుకుని ఉన్నటువంటి సర్వేనెంబర్ 464, 465,లో రిటైర్డ్ ఎంప్లాయ్ ఏనుగు జయపాల్ రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి వైయస్ 66 సంవత్సరాలు సొంత గ్రామం మర్రివానిపల్లి మండలం ఇల్లందకుంట జిల్లా కరీంనగర్ ప్రస్తుత నివాసం కరీంనగర్ ఇతను 2000 సంవత్సరంలో పట్టేధార్ అయినటువంటి వడ్డేపల్లి బుచ్చి రాజలింగం తండ్రి వెంగయ్య రిటైర్డ్ టీచర్ 1953 నుండి పట్టేదారిగా ఉన్నాడు ఇతను 1975లో యాంసానిచంద్రమౌళి, అయిత భద్రయ్య కు పట్టా చేయడం జరిగింది తదనంతరం 1800 గజాలు ఏనుగు జైపాల్ రెడ్డి ,ఏలేటి భూమిరెడ్డి మర్రివానిపల్లి కొనుగోలు చేయడం జరిగింది. ఇందులో నుండి దాదాపుగా 1500 గజాల అమ్మడం జరిగింది అందులో 1000 గజాల వరకు ఇల్లులు కూడా కట్టుకోవడం జరిగింది. అందులో జూపాక ఏసురత్నం, వనపతి రెడ్డి ,చంద్రగిరి పోచాలు, సత్య ప్రకాష్ ఐస్క్రీమ్ వాళ్లు, తర్వాత చివరిలో గుండెరాజు ఆటో డ్రైవర్ ,మూవీ లింగారెడ్డి, కొత్త పెల్లికి చెందిన ఓమ్ని రుమాన్ కొనుగోలు చేసినారు మొత్తం 1800 గాజాలో నాకు ఉన్నటువంటి 297 చదరపు గజములు స్థలం ఉన్నది. మిగతాది మొత్తం అమ్మడం జరిగింది. అందులో ఇల్లులు కట్టుకున్నారు అయితే 2004లో గుండె రాజు కు రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న స్థలాన్ని అమ్మినటువంటి118 గజములు దగ్గర ఈ లొల్లి ప్రారంభం అయింది. గుండె రాజును ఇల్లు కట్టనీయకుండా నాకు ఇందులోనుండి దారి ఉందని కట్టనీయకుండా మొట్టమొదలు కాటిపెల్లి రాజు అనేటువంటి అతను పోలీస్ స్టేషన్ పోయి మమ్మల్ని పిలిపించడం జరిగింది. అట్టి సమయంలో మాకు ఉన్నటువంటి దస్తావేజులు చూయించిన తరువాతవాటి సిఐ కూడా నీ దగ్గర ఉన్న పేపర్లను తీసుకురమ్మని తెలిపినారు. కానీ అతను తీసుకురాలేదు 2004 సంవత్సరంలో ఎంఆర్ఓ సంతకం పోర్జర్ చేసి ఒక పహాని పుట్టించి బుచ్చి రాజలింగం ఇతని తల్లికి అమ్మినట్టు ఒక దస్తావేజు పుట్టించి 2020 సంవత్సరం ధరణిలో 465 లో 5 గుంటలు 464లో 4 గుంటల భూమిని ఆన్లైన్లో వచ్చే విధంగా చేసుకోవడం జరిగింది. దాదాపు 10 గుంటలు భూమి చేసుకున్నాడు కానీ అక్కడ ఐదు గుంటల భూమి కూడా లేదు రెండు గుంటల భూమి కూడా ఖాళీగా లేదు. మరి దాదాపు దీని యొక్క ఖరీదు మూడు కోట్ల రూపాయలు అవుతాయి మరి ఇతని గత చరిత్ర చూసినట్టయితే ఇతని సొంత ఊరు కనుకుల గిద్దె ఇతని మీద హుజురాబాద్ లో పలు కేసులున్నాయి వీణవంకలో కూడా కేసు ఉంది ఇతను చేసే పని సుతారి పని మరి ఈ మూడు కోట్ల రూపాయల భూమి ఎలా కొన్నాడు అనేది ఒక క్వశ్చన్ మార్క్ అయితే ఈ వడ్డపల్లి బుచ్చిరాజు లింగం అనేటువంటి వ్యక్తి 1999లో తీర్థయాత్రలకు వెళ్లి ఈరోజు వరకు కూడా రాలేదు అతను లేడు ఆచూకీ లేదు మరి ఇంటి వాళ్ళకే దొరికనటువంటి వ్యక్తి 2004లో అమ్మినట్టు ఎట్లా రాయించుకున్నారు అలాగే అతను ఆ కాలంలోనే గవర్నమెంట్ టీచర్ కాబట్టి ఆయన ఇంగ్లీషులో సంతకం పెట్టేవాడుఆయన సర్వీస్ బుక్కు లో గాని అతను మాకు చేసినటువంటి రిజిస్ట్రేషన్ పేపర్లలో కూడా ఇంగ్లీష్ సంతకమే పెట్టాడు కానీ వీళ్ళు ఒక తెలుగు సంతకం పెట్టి సాదా బయానము అందులో తండ్రి పేరు తప్పుగా రాసింద్రు ఇవన్నీ పెట్టి కోర్టులో ఇతనిదే ఒరిజినల్ డాక్యుమెంట్ నాదే అని వారే నా భూమిని కబ్జా చేస్తున్నట్టు కోర్టు పోయి ఒక పిటిషన్ వేసినాడు మేము ఎమ్మార్వో దగ్గరికి పోతే ఎమ్మార్వో విచారణ జరిపి ఇది దొంగ డాక్యుమెంట్ అని నా యొక్క సంతకాన్ని ఫోర్జరీ చేసి ధరణికి వచ్చే విధంగా చేశాడని ఒక నివేదిక సమర్పించినాడు దీని ఆధారంగా ఇతనిపై పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు అయినది ఇప్పటికి కూడా కండిషన్ బెయిల్ పై ఉన్నాడు ఈ సమస్య ఇలా కొనసాగుతుండగా నిన్న మొన్నటి వరకు సామాజికవేత్త ముసుగులో తిరుగుతున్నటువంటి ఎండి షాబీర్ అలీ మరియు అంబాల రాజు వీరు డబ్బులకు ఆశించి బయటికి తీస్తే ఎంతో కొంత లాభం జరుగుతుందని లాభార్జనతోనే ఈ సామాజిక వ్యక్తుల ముసుగులో వీళ్లను బయటికి తీసుకొచ్చి అట్టి భూమిలో నిరాహార దీక్ష చేయించి ఇటు ప్రభుత్వ అధికారులపై రెవెన్యూ అధికారులపై పోలీసు వ్యవస్థపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వీరు సామాజిక వేత్త ముసుగులో చలామణి కావడానికి ఈ మార్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఇదంతా కూడా ప్రజలు చూస్తున్నారు ఇలాంటివారిలను ప్రజలు నమ్మొద్దని తాటిపల్లి రాజు ఒక పెద్ద లోఫర్ ఇలాంటి వ్యక్తికి మీరు మద్దతిస్తూ పాత్రికేయులను తప్పుదోవ పట్టించేటువంటి ప్రయత్నం గత 15 రోజుల వడ్డీ జరుగుతుంది



కనుక ప్రతి విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు ప్రజలారా ఇలాంటివన్నీ నమ్మొద్దని కోరుకుంటున్నాం ఇంకా ధనవంతులను గానిఅందులో భూమిని వీళ్ళు ఒకటి వేసి నిరాహార దీక్ష చేయండి తర్వాత ప్రజాప్రతినిధులపై తప్పుడు ఆరోపణలు చేయించుకుంటూ నిన్న ఒక ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. వాస్తవానికి ఆ ప్రెస్ మీట్ పెట్టినటువంటి స్థలం కొత్త పెల్లికి చెందినటువంటి ఉమెన్ ఉమ్మేరుమాన్ ఇంకా వారు కూడా స్పందించి నిన్న పోలీస్ స్టేషన్లో బిజీయా చేయడం జరిగింది. వీరిపై కాత్రపల్లి రాజు కాత్రపల్లి సంధ్యారాణి తాటిపల్లి లక్ష్మి అలాగే ఎండి షాబిన్ అలీ అంబాల రాజులపై నిన్న కేసు నమోదు కూడా చేయడం జరిగింది ప్రజలు గుర్తించాల్సిన విషయం ఏమిటంటే మేము 50 సంవత్సరాల నుండి దాదాపు 75 సంవత్సరాల నుండి ఇది పట్టా భూమి 75 సంవత్సరాల నుండి కబ్జాలనే ఉన్నాను ఈ 75 సంవత్సరాల కింద ఏదైతే యాంసాన్ని చంద్రమౌళి హైదరాబాద్ కొనుగోలు చేసినప్పుడు ఈ కాత్రేపల్లి రాజు అనేటువంటి వ్యక్తి పుట్టాలి ఊరే కాదు అతను కూడా ప్రజలు గుర్తించాలి ఇట్లాంటి సామాజికవేత్త ముసుగులో ఎవరైతే భూములు కొనుగోలుదారులపై బ్లాక్ మెయిలింగ్ వ్యవహారం చేస్తున్నటువంటి వీరుపై ప్రభుత్వం చట్టరితే చర్య తీసుకోవాలని ఇది ప్రజలకు తెలవడం కోసం ప్రజలు నిజాన్ని తెలుసుకోవడం కోసం ఇది మా యొక్క ప్రయత్నం తప్ప మాకు అన్ని హక్కులున్నాయి ఏదో మేము మా భూమి పోతుందని అది కాదు మేము తప్పు చేయలేదు మాకు 1975 నుండి అప్పులు ఖాళీగా ఉన్నాం ఏదో తప్పుడు కాగితం సృష్టించి ఓన్లీ ధరణిలో ఆన్లైన్లో వచ్చినంత మాత్రాన కాదు కనుక ప్రభుత్వం గుర్తించాలి ఈ సామాజిక వేత్త ముసుగులో బ్లాక్ మెయిల్ చేస్తున్నటువంటి వారిపై చట్టరితే చర్య తీసుకోవాలని ప్రజలందరూ గుర్తించాలి ఇలాంటి వారు ఎక్కడన్నా వచ్చి ఇంకెవరినైనా ఇబ్బందులు పెడితే తక్షణమే పోలీస్ కాని కలెక్టర్ కాని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని తెలపడం జరిగింది.

## పెంచికల్ దిన్నె మాజీ సర్పంచ్ కి ఘన నివాళులర్పించిన : కాంగ్రెస్ పార్టీ



నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-ఫిబ్రవరి 5:నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామ పంచాయతీ 1987 నుండి 1995 వరకు గ్రామానికి సుపరిపాలన ను అందించిన మాజీ సర్పంచ్ వీరపనేని నరసింహారావు పార్థివ దేహానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన పెంచికల్ దిన్నె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు , మండల పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వీరమాచనేని కృష్ణయ్య , మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పూట్కూరి భార్గవ్ సైదులు , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగ ఆర్కే , పార్టీ సీనియర్ నాయకులు వల్లంచట్ల కృష్ణయ్య , కట్ట సుధాకర్ , సిద్ధప్పంగ సైదులు , కోడిరెక్క పవన్ , కందుల మురళి , కోడి బిక్షం , షేక్ జానీ , సుల్మాన్ ,రవి తదితరులు పూలమాలలతో ఘన నివాళులర్పించారు.

# వైన్ షాప్ రెన్యువల్ పేరుతో ముడుపులు..

## వైన్ షాప్ రెన్యువల్ కావాలంటే మేడంకు ముడుపులు ముట్టల్సిందేనా?

హుజురాబాద్ ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక, మండల కేంద్రాల్లో ఉన్నటువంటి వైన్ షాప్ లను రెన్యువల్ చేయాలంటే పెద్ద మేడంకు ముడుపులు పుడితేనే అవుతాయని పెద్ద మేడం హుకుం జారీ చేసినట్టు తెలిసింది. వివరాల్లోకి వెళితే జమ్మికుంట ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్నటువంటి వైన్ షాప్ లలో లైసెన్స్ గడువు ముగిస్తున్న తరుణంలో మళ్లీ వైన్ షాప్ లైన్స్ కావాలంటే పెద్ద మేడంకు షాప్ కు సుమారు 60 వేల నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం, సంవత్సరం పేరు మీద లక్ష రూపాయలు ముడుపులు చెల్లించి నెలనెలకు మాముల రూపంలో ప్రతి వైన్ షాప్ నుండి సుమారుగా 10000 నుండి 20 వేల వరకు వసూలు చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మళ్లీ లైసెన్స్ పేరుతో 60000 నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో షాప్ యజమానులు బెంబేలు ఎత్తుతున్నారు. వైన్ షాప్ నడిపిస్తున్నది ఎక్సైజ్ శాఖ కు ముడుపులు అందివ్వడానికే షాపులు నడిపిస్తున్నట్లుగా ఉందనే విధంగా అధికారులు



వ్యవహరిస్తున్నారని స్థానిక వైన్ షాప్ యజమానులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం జమ్మికుంట ఎక్సైజ్ శాఖ అనుసరిస్తున్న విధానాలపై దృష్టి సాధించి కఠిన చర్యలు తీసుకొని మద్యం అమ్మకాల్లో ఎలాంటి కల్తీలు లేకుండా బెల్ట్ షాపులను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు. కోరుకుంటున్నారు.

# సైట్ టీబి ఇంజక్షన్ తో క్షయ నిర్ధారణ మరింత వేగం డి ఎం అండ్ హెచ్ ఓ కోటాచలం

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 05సైట్ టీబి ఇంజక్షన్ తో క్షయ వ్యాధి నిర్ధారణలో మరింత వేగం పుంజుకోనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. బుధవారం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో నిశ్చయ్ సివిర్ క్యాంపు నందు జిల్లాలో తొలిసారి సైట్ టిబి ఇంజక్షన్ ను ప్రారంభించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా వ్యక్తులను గుర్తించడంలో మరింత ఉపయోగకారిగా సైట్ టీబీ ఇంజక్షను ఉంటుందన్నారు.మన జిల్లాలో టీబీ నిర్ధారణకు కళ్లపరీక్ష, ఎక్స్ రే ద్వారానే కాక సైట్ టిబి ఇంజక్షన్ ద్వారా రోగి యొక్క సంబంధిత వ్యక్తులకు వ్యాధి సోకిందా లేదా అనే విషయాన్ని త్వరగా తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నాజియా తబుస్సం, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జయ మనోరి, పల్మనాలజిస్ట్ డాక్టర్ పాపిరెడ్డి,వైద్యాధికారులు డాక్టర్ వేణుగోపాల్



నాయక్ , డాక్టర్ పుష్పలత, సి హెచ్ ఓలు పద్మ, మనోహర రాణి, జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్, మాధవ్,వైద్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ మమత, శ్రీనివాస్ ,రమేష్ ఝాన్సీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ తో సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 5( తెలంగాణ పత్రిక)డిప్యూటీ కమిషనర్, ఉప్పల్, ట్రాఫిక్ సి ఐ , ఉప్పల్ లా అండ్ ఆర్డర్, ఉప్పల్, ఏసీపీ టీపీఎస్ టౌన్‌ప్లానింగ్‌తో పాటు ఫుట్‌పాత్ ఆక్రమణలకు సంబంధించి కమిషనర్ ఛాంబర్‌లో సమావేశం జరిగింది. సమావేశంలో ఉప్పల్ సర్కిల్‌లోని పలు చోట్ల ఆక్రమణల తొలగింపుపై చర్చించారులి ఉప్పల్ పరిధిలోని ఆక్రమణలను (వీధి వ్యాపారులు ఇతర అడ్డంకులు) తొలగించడం ద్వారా ఫుట్‌పాత్‌లను శుభ్రంగా ఉంచడమే ప్రధాన నినాదం ఇంకా సాధ్యమైన చోట ఆక్రమణలను స్వయంగా తొలగించాలని అభ్యర్థించబడింది

## కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులు

# అసెంబ్లీలో ఆమోదం చారిత్రాత్మకం

### రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక )శాసనసభలో కులగణన, ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందటం చారిత్రాత్మకం అనీ, దేశ చరిత్రలోనే ముఖ్య ఘట్టం అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుఅన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును హర్షిస్తూ బుధవారం స్థానిక,అంబేద్కర్ సెంటర్ లో ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు దండోరా శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహానికి,కొత్వాల,పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నీ రాజకీయ పార్టీలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాయి. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అన్నీ వర్గాల ప్రజలకు అండగా వుంటూ, ఇచ్చిన మాటను చేసిన వాగ్దానాలను నెరవేరుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ శాస్త్రీయంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించి, బలహీన వర్గాలకు మేలు చేసిందని,కొత్వాల, అన్నారు.ఈ కార్యక్రమంలో,ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు దండోరా



శ్రీను, కొత్తపల్లి శ్రీను, గజ్జి శ్రీను, కత్తి శ్రీను, గొడ్ల మోహన్ రావు, మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, బి.జె.పి. నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పోనిశెట్టి వెంకన్న, చింతల చెర్వు శ్రీనివాసరావు, సి. పి.ఐ నాయకులు అడుసుమల్లి సాయి బాబు, శ్రీను, టిడిపి నాయకులు కాపా కృష్ణమోహన్ రావు, ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు బంకా అన్వేష్, బోగిని సందీప్, అల్వాల్ సందీప్, ఆటో పెద్దిరాజు, బాషా. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ 21 మైనర్ కాలువను రద్దు చేయాలని రైతుల నిరాహార దీక్ష

చిగురుమామిడి, ఫిబ్రవరి 5 : గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ ద్వారా ఎల్21 మైనర్ కెనాల్ ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, తక్షణమే రద్దు చేయాలని చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ భూ బాధి తులు బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఎల్21 మైనర్ కాలువ ద్వారా ప్రయోజనం లేదని 32 మంది రైతులతో కూడిన సంతకాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. గ్రామ సభలో అధికారులు సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో సైతం అధికారులకు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయం చేస్తామని చెప్పిన అధికారులు నోటీసులు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్21 మైనర్ కెనాల్ రైతుల భూముల నుంచి నిర్మాణ పనులు చేపట్టడం పట్ల రైతులు సుమారు రెండు ఎకరాల వరకు భూములు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.

# అక్రమ ఇసుకపై
# మరింత దూకుడు పెంచిన రెవెన్యూ శాఖ

### రామవరం పంచాయతీలోని కొత్తూరు గ్రామం లో ఇసుక నిలువలు గుర్తింపు

## ఇసుక మాఫియా పై నిఘా పెంచుతున్న యంత్రాంగం

అశ్వరావుపేట. 6. (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండల పరిధిలోని అక్రమ ఇసుక నిలవలపై మరింత దూకుడు పెంచింది. రెవెన్యూ శాఖ అధికార యంత్రం మంగళవారం పట్టణ పరిధిలోని కొందరు అక్రమార్కులు వందల కొద్ది మెట్రిక్ టన్నుల ఇసుకను ఆనందపురం గ్రామ సమీపంలో ఓ రిసార్ట్స్ వెనక అక్రమంగా నిల్వచేసిన 24 క్యూబిక్ మీటర్ల ఇసుక నిల్వలను స్థానిక గిరిధర్ 2 స్వాధీనం చేసుకోవటం పై తెలంగాణ పత్రిక ఏజెన్సీలోని అక్రమ ఇసుక నిల్వలు స్వాధీనం కథనంపై స్థానిక తాసిల్దార్ పుల్లారావు మరింత దూకుడు పెంచారు. ములకలపల్లి మండలంలోని వీకే రామవరం గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామ పరిధిలోని బుధవారం నాడు సుమారు 25 ట్రాక్టర్ల ఇసుక నిల్వలను తాసిల్దార్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మూకుమ్మడిగా దాడి చేయడం అటువంటి సందర్భంలో ఇసుక మాఫియా చాకచక్యంగా తప్పించుకోవటం వంటి సంఘటనలు చక చక జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా తెలంగాణ పత్రిక కథనానికి స్థానిక రెవెన్యూ అధికారులు అక్రమ ఇసుక



నిలువలపై మరింత దూకుడు పెంచినట్లు తేటతెల్లమవుతుంది. ఇటువంటి దాడుల్లో అవసరమైతే కేసులు సైతం పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వ పరమైన వనరులను దొంగిలించుటకు ఎలాంటి అనుమతులు లేవని ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే మార్గాలను చూస్తున్నామని ఇటువంటి అక్రమ ఇసుకను స్వాధీనం చేసుకున్న తాసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరుగుతుందని దీనిని వేలంపాట నిర్వహించి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విధంగా విధి నిర్వహణ కొనసాగిస్తామని మీడియా ముఖంగా తాసిల్దార్ పుల్లారావు తెలపడం జరిగింది.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 05సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామం లోని ఎం పి పి ఎస్ ప్రాథమిక పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పెదవీడు ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సుధాకర్ అన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాలు వారు పాల్గొని ప్రసంగించారు. ఒక్కరోజు పరిపాలనలో విద్యార్థిని విద్యార్థులు నాయకులుగా ప్రజాప్రతినిధులుగా అధికారులుగా ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు .విద్యార్థినీ విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అల వర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులకు వారి పై చదువులకు తొలి మెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరూ ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలిపారు . ఈ సుపరిపాలన దినోత్సవం లో కలెక్టర్ గా ఎన్. నాజీయా ,డిఈ ఓ గా బి. శ్రీ సాయి తేజ ,ఎం ఈ ఓ గా సి హెచ్. చరణ్ తేజ ప్రధానోపాధ్యాయుడు గా ఏ. శ్రవణ్ కుమార్ , లు వ్యవహరించారు. సుపరి పాలన దినోత్సవం లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. హెచ్ ఎం ఎం సుధాకర్, ఎం. చంద్రశేఖర్, జి. శైలేజా, బి. నర్మద, జి. సంధ్య,వి. హారిణి,స్కవేంజర్ ఏ . భవాని అంగన్వాడీ టీచర్ జి. లింగమ్మ, అంగన్వాడీ ఆయా సి హెచ్. శోభ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శన

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): జిల్లాలో వేరుశనగ రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. బుధవారం చిట్యాల సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్ యార్డుకు నిత్యం ఎంతమంది రైతులు వేరుశనగ పంటను తీసుకొస్తున్నారు, వారికి ఏ విధమైన ధర లభిస్తుందని మార్కెటింగ్ అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ అమ్మకంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. రైతులు బదులిస్తూ వాతావరణం అనుకూలించక ఈ ఏడాది వేరుశనగ నాణ్యత లోపించిందని బదులిచారు. అంతేకాకుండా తమకు మంచి ధర దక్కడం లేదని, తమ పంటకు మంచి ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత ఏడాది వనపర్తి మార్కెట్ యార్డులో వేరుశనగకు మంచి ధర లభించిందని, అదే మాదిరి ఈ ఏడాది కూడా మంచి ధరకు కొనుగోలు చేస్తే తమకు



మేలు జరుగుతుందని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. కలెక్టర్ స్పందిస్తూ వేరుశనగ రైతుల ఇబ్బందులను, వారికి మంచి ధర కల్పించే అంశంపై ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఇతర అధికారులు, రైతులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు...



( తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక:ఫిబ్రవరి 5. )హైదరాబాద్ పట్టణంలో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు, మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ గోపగాని రమేష్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి పెరుమల్ల రమేష్ , కటకం నందన్ , దురుసోజు శివ, షేక్ పాషా,బొంకురి రాంబాబు, పోలేపల్లి కిరణ్, కాగు సతీష్, పులిగుజ్జ మహేష్ వారితో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలు ఎండగట్టేందుకు నేడు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.నూతనంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గోపగాని శ్రీను, నాయకులు తడకమళ్ళ రవి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# దేశ జనగణ నలో కుల గణన జరపాలి బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 05:దేశ జనగణనలో కుల గణన జరపాలని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీలకు 50 శాతం చట్టసభలలో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సూప రెంటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని 2 లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని బడ్జెట్లో నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించాలని ఉపాధి అభివృద్ధికి ఖర్చు చేయాలని సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందించాలని బిసి అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మించాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష



కార్యదర్శులు కళ్లెం కృష్ణ ఏషాల అశోక్ బీసీ నాయకులు బండి జంగమ్మ అన్యమైన వెంకటేశం కస్తూరి బిక్షపతి జల్లి రాములు గోపగాని రాజు పేరబోయిన బంగారి మెరిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై పన్నులు వేసి కార్పొరేట్ పెద్దలకు
# దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం

### - కేంద్ర బడ్జెట్ దారుణంగా ద్రోహం చేసింది- జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన

హుజురాబాద్ ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక) :దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంపై జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే నిరసన పిలుపులో భాగంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో జరిగిన నిరసనను ఉద్దేశించిసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ ప్రజల తక్షణా మౌలిక అవసరాలకు కేంద్ర బడ్జెట్ దారుణంగా ద్రోహం చేసింది.మూకుమ్మడి నిరుద్యోగం, వేతనాల కుంగుబాటు, ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిపోవడం కారణంగా ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలు వస్తున్నాయి.ప్రజల డిమాండ్ పరిష్కరించడానికి బదులుగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు మరిన్ని రాయితులు ఇవ్వడం జరిగినది .కార్మిక కర్షక లోకానికి కోతలు పెట్టడం కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. సంపన్నులపై బడా కార్పొరేట్ సంస్థలపై పన్నులు విధించడం, ఉపాధి కల్పనకు సహాయపడేలా ప్రభుత్వ పెట్టుబడులను విస్తరించడం, కనీస వేతనాలుకు హామీ బదులుగా అందుకు విరుద్ధమైన పంథాను కేంద్రప్రభుత్వం ఎంచుకుంది.ప్రైవేటు పెట్టుబడులను పెంపొందించి, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేయడం, నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది.ద్రవ్యోల్బణం పరిగణలోకి తీసుకుంటే ఆహార సబ్సిడీలు వ్యవసాయం దాని అనుబంధ కార్యకలాపాలు విద్యా, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, సామాజిక సంక్షేమం, పట్టణాభివృద్ధి రంగాలపై పెట్టే ఖర్చు గత ఏడాది కంటే బాగా తగ్గిపోయిందని విమర్శించారు. అందుకని ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం, ఉపాధి




అవకాశాలు సృష్టించడం, వేతనాలు పెంచడం ద్వారా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు 86 వేల కోట్ల వద్దే నిలిచిపోయింది.12 లక్షలకు ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం వల్ల ఒక వర్గాన్ని ఢిల్లీ ఎన్నికల కోసం పెట్టింది. కానీ ధరల పెరుగుదల, జీఎస్టీ వంటి పన్నులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో ప్రజల నుంచి పోరాటాలు చేస్తున్నాం.కాబట్టి ప్రస్తుత బడ్జెట్ సవరణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జక్కుల రమేష్ , మండల నాయకులు ఎన్డీగా రవీందర్రావు, ఆసాల సార య్య , రాజేశ్వరరావు, పోచాలు, కిరణ్, ప్రవీణ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత చదువులు
# చదివి ఉన్నత ఉద్యోగాలను సాధించాలి

## - వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): విద్యార్థులు తమ లక్ష్య సాధనకు స్కూల్ దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించారు.బుధవారం వనపర్తి జిల్లా పట్టణంలోని వున్న చాణక్య స్కూల్ యాజమాన్యం విన్నపం మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి, విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడంతో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను,వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవా లని, విద్యార్థిగా ఎదిగే క్రమంలో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టులలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడంతో పాటు మానసికంగా బాధను కలగజేస్తుందని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు.ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే



చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని, విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాని అన్నారు. హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు. రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు. ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీ ని అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు. విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చెన్నమ్మ తామస్, చాణక్య స్కూల్ ప్రిన్సిపాల్ సాజుపాల్, చాణక్య స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, 500 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

# పట్టిష్టమైన భద్రత నడుమ ఈవీఎంల గోదాము

### - జిల్లా కేంద్రలోని ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘాలో ఉంది-రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలి-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి):వనపర్తి జిల్లాలోని ఈవీఎంల గోదాము పట్టిష్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రలోని ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘాలో ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం దగ్గర నిత్యం విధులు నిర్వహిస్తున్న పోలీసుల వివరాలు అడిగి రిజిస్టరును పరిశీలించారు. గోదాము వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని సూచించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? అని ప్రశ్నించగా.. హౌసింగ్ డిఈ బదులిస్తూ 23ల20 విస్తీర్ణంలో, రూ. 5 లక్షల వ్యయంతో, సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తున్నట్లు



చెప్పారు. కాగా మోడల్ హౌస్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, హౌసింగ్ డిఇ విటోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కదంతొక్కిన మారుపేరు కార్మికుల డిపెండెంట్లు

గోదావరిఖని, ఫిబ్రవరి 5: సింగరేణిలో ఇంటిపేర్ల మార్పుతో.. మారుపేర్లతో పనిచేసి రిటైర్డ్ అయిన కార్మికుల వారసులు పోరుబాట పట్టారు. మారుపేర్లు, విజిలెన్స్ విచారణ పెండింగ్ కేసుల సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఎన్నికల ముందు మాటిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ సర్కారుపై భగ్గుమన్నారు. తమకు కొలువులు కల్పించాలని ఆసిఫాబాద్ జిల్లా బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని గోలేటి నుంచి కొత్తగూడెం దాకా చేపట్టిన పాదయాత్ర గోదావరిఖనికి చేరుకోగా, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్వాగతం పలికారు.నాయకులకు పూలమాల వేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కోరుకంటి మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం 30 ఏండ్ల క్రితం ఎంతో మంది నిరక్షరాస్యులను మారుపేర్లతో విధులోకి తీసుకొని పనులు చేయించిందని, అయితే రికార్డుల్లో మార్పు చేయకపోవడం పెద్ద సమస్యగా మారిపోయిందని చెప్పారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కోల్బెల్ట్లో 15మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే మారుపేరు డిపెండెంట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని, విజిలెన్స్ విచారణ లేకుండా చేస్తామని రేవంత్రెడ్డి మాట ఇచ్చి తప్పారని




ధ్వజమెత్తారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు అచ్చేవేణు, నారాయణదాసు మారుతి, కౌటం బాబు, కుడుదుల శ్రీనివాస్ ఉన్నారు.

## గ్రామ అభివృద్ధిలో యువత



మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 5, (తెలంగాణ పత్రిక)మునగాల ముకుందాపురం గ్రామంలో యువత గ్రామ అభివృద్ధిలో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. గత ప్రభుత్వ హయంలో చేపట్టిన మిషయన్ భగీరథ పథకంలో భాగంగా ఇండ్లలోకి పైపులు వేయడం వల్ల సీసీ రోడ్డు కు చాలా గుంతలు పడ్డవి. సంవత్సరాలు గడిచినా ఎవరు పట్టించుకోకపోవడంతో గ్రామ యువత ముందుకు వచ్చి రోడ్డు పై ఉన్న గుంతలను బుధవారం మరమత్తులు చేశారు. ఆ రోడ్డు గుండా చిలుకూరు మండలం మాధవ గూడెం, కొండాపురమం, బేతవోలు గ్రామాలకు వెళ్లి దారి రోడ్డు కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని తెలిపారు. గ్రామ యువకులు చేసిన పనులకు గ్రామస్తులు అభినందించారు గ్రామ అభివృద్ధికి మరెన్నో కార్యక్రమాలు చేసి గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని. ఈ కార్యక్రమంలో దామెర రవి, నర్రా నవీన్ రెడ్డి, రాజీవ్ రెడ్డి, కిషోర్ యాదవ్, మునీందర్, సైదులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి గుడిపూడి వెంకటేశ్వరరావు



(తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5.) విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూర్యాపేట లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్, న్యాయవాది గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు సూర్యాపేట లైన్స్ క్లబ్ సౌజన్యంతో గుడిపూడి వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో స్టడీ మెటీరియల్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్స్, డిక్షనరీ పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, సమాజంలో చదువుతూనే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొండేపల్లి లక్ష్మారెడ్డి, జిల్లా చైర్మన్ పటేల్ నర్సింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పీడీ యాకయ్య, ఉపాధ్యాయులు సహదేవ్, నవీన్ ప్రసాద్, రవి, కృష్ణవేణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామంలో మిషన్ భగీరథ

# నీళ్ల లేక అల్లాడుతున్న ప్రజలు

**-ఓట్ల కోసమే నాయకులు వస్తున్నారు తప్ప, మా నీళ్ల గోస తీర్చట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు. -ఈసారి మున్సిపాలిటీ ఓట్లకు పార్టీల నాయకులు మా ఊరు వస్తే తగిన బుద్ధి చెబుతామని అంటున్న గ్రామ ప్రజలు.**

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, ఫిబ్రవరి 05,, తెలంగాణ పత్రిక :గతంలో పనిచేసిన ప్రభుత్వాలు ప్రస్తుతం పనిచేస్తున్న ప్రభుత్వాలు ప్రజలకు అద్భుతంగా మంచినీళ్లు ఇస్తున్నాయని ప్రచార మాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటున్నా అందుకు విరుద్ధంగా మణుగూరు మండలంలోని అన్నారం గ్రామంలో చుక్కనీరు లేక గ్రామ ప్రజలు అల్లాడుతున్నారు. పక్కా మంచినీటి కనెక్షన్స్ ఇండ్లలోకి ఇవ్వకపోవడంతో నీళ్ల కోసం ఆందోళన చేస్తున్నారు. బుక్కెడు నీళ్ల కోసం అల్లాడుతున్నామని మిషన్ భగీరథ పైప్ లైన్ ఇండ్లలోకి ఇవ్వలేదని డ్రైనేజీ లోనే మంచినీళ్ల పైపును వదిలేశారని డ్రైనేజీ నీళ్లు మంచినీళ్లు కలిసి ఆ నీళ్లు తాగడం వల్ల విష జ్వరాల బారిన పడుతున్నామని ఈ మధ్యనే విష జ్వరాలతో మంచం పట్టి మరణించిన దాఖలాలు ఉన్నప్పటికీ స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ గాని పార్టీ నాయకులు గానీ ఇటువైపు అన్నారం గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనునిత్యం నీళ్ల కోసం ఒక యుద్ధం చేయాల్సి వస్తుందని డ్రైనేజీలోకి దిగి చుక్క చుక్క నీరు మగ్గుల్లో పట్టుకుని సేకరించుకోవాల్సి వస్తుందని ఉన్న సమయం అంతా నీళ్లు సేకరించడానికి సరిపోతుందని,పురుగు బూసి రాత్రి వేళలో కరిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము అన్నారం గ్రామ ప్రజలం తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు మండలం వాసులం కాదా మమ్మల్ని ఎందుకు ఇలా వదిలేసారని మున్సిపాలిటీ కమిషనర్ను నిలదీస్తున్నారు. వచ్చేది ఎండాకాలం కావడంతో నీళ్లతో అల్లాడుతున్నామని పిల్లాపాపలతో గుక్కెడు నీళ్ల కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని రోదిస్తున్నారు. ఈ సారి స్థానిక ము న్సిపాలిటీ ఎన్నికల్లో మా అన్నారం గ్రామానికి ఓట్లు అడగడానికి వచ్చిన పార్టీ నాయకులను నిలదీస్తామని ఎవరైతే మా గ్రామానికి ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చి మంచినీళ్లు అందిస్తారు, ఆ పార్టీకి ఓట్లు వేస్తామని తెగేసి చెప్తున్నారు. ఈసారి మా గ్రామానికి వచ్చిన పార్టీలకు స్పష్టమైన హామీ మం చినీళ్లు ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇస్తామన్న పార్టీకే ఓట్లు వేస్తామని అలా కాని పక్షంలో రాజకీయ పార్టీలను మా అన్నారం గ్రామంలో బహిష్కరిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్ల ద్వారా ఇంటింటికి మంచి నీళ్ల కనెక్షన్ ఇచ్చి ప్రతి కుటుంబానికి మిషన్ భగీరథ నీళ్లు అందిస్తున్నప్పటికీ మా అన్నారం గ్రామాన్ని వెలివేశారని ఒక్క చిక్కనీరు రాక అల్లాడుతున్నామని పార్టీ నాయకులు గానీ అధికారులు గానీ మా గ్రామవైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మా గ్రామంలో ఎన్నికలను బాయ్ కట్ చేస్తామని ఎవరైనా నాయకుడు మా ఊర్లో ఓట్లు అడగాలంటే ముందు ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ పక్కాగా మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇచ్చిన తర్వాతే ఓట్లు అడగాలని స్పష్టం చేశారు.. అలా ఇంటింటికి పక్కా మంచినీళ్ల కనెక్షన్ ఇస్తామని హామీ పత్రం రాసి ఇవ్వాలని ఆయా పార్టీలను హెచ్చరించారు. ఎన్నోసార్లు స్థానిక మున్సిపల్ మణుగూరు కమిషనర్ గారికి దరఖాస్తులు ఇచ్చిన పట్టించుకున్న దాఖలా లేవని గుక్కెడ నీళ్ల కోసం పిల్లాపాపలతో అల్లాడుతున్నామని రానున్న ఎండాకాలంలో మరింత నీళ్ల సమస్య ఎక్కువ కానుందని ఇకనైనా స్థానిక మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక ఎమ్మెల్యే స్థానిక నాయకులు పట్టించుకుని మా ఊరికి ఇంటింటికి నల్ల కనెక్షన్ ద్వారా మిషన్ భగీరథ నీళ్లు ఇస్తేనే మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేస్తామని స్పష్టం చేస్తున్నారు. ఓట్లు ఉన్నప్పుడే అన్నారం గ్రామ ప్రజలు నాయకులకు గుర్తు వస్తారని ఓట్లు అయిపోయిన తర్వాత మా వైపు తిరిగి చూసే నాథుడు లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా



యి తప్ప మా అన్నారం గ్రామంలో నీళ్లగోస తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. ఇకనైనా స్థానిక మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ చర్యలు తీసుకొని మా అన్నారం గ్రామ ప్రజలకు ఇంటింటికి పక్క నల్ల కనెక్షన్ ద్వారా మంచినీళ్లు అందించాలని లేనిపక్షంలో స్థానిక ఎమ్మెల్యే కు మరియు జిల్లా కలెక్టర్ మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ పై మూకుమ్మడిగా అన్నారం గ్రామ ప్రజలం ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

# బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్....

నంగునూరు, ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, బీ ఆర్ ఎస్ మండల ఇంచార్జి గుండు భూపేశ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ పామ్ రైతు సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, పిఏసిస్ చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, బీ ఆర్ ఎస్ నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, చెలికాని మల్లేశం, కూతురు రాజిరెడ్డి, చౌడు చర్ల జయపాల్ రెడ్డి, సంగు పురేందర్, కోల మహేందర్ గౌడ్, వీరా నాయక్, ఎడ్ల అరవింద్ రెడ్డి, గుడికందుల ఆనందం, సద్ది నాగరాజు, సాయి గౌడ్, రేకులపల్లి వెంకట్ రెడ్డి, రచ్చ సిద్దు, నిమ్మ శ్రీనివాసరెడ్డి, దాసరి రమేష్, చింటూ గౌడ్, అనిల్ రెడ్డి, దేవులపల్లి రమేశ్ తెలిపారు. బుధవారం నంగునూరులో క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఆసక్తి ఉన్న యువత ఈ టోర్నమెంట్ లో పాల్గొనవచ్చని అన్నారు. ఈ నెల 6 వ తేదీ వరకు నంగునూరులోని మండల పరిషత్తు కార్యాలయం సమీపంలోని గ్రామ శాఖ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు ఉల్లి చిన్న మల్లయ్య ఇంటి వద్ద క్రికెట్ టీంలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి. మొదటి బహుమతి రూ. ఒక లక్ష, రెండవ బహుమతి



రూ. 50 వేల నగదు బహుమతి ఉంటుంది అన్నారు. ఈ టోర్నమెంట్ లో గ్రేస్ బాల్ తో మ్యాచ్ లు నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్ సీ ఏ) నుండి ఎంపైర్ వస్తారన్నారు. ప్రతి క్రీడాకారుడు షూస్, తెల్ల రంగు దుస్తులు ధరించాలని చెప్పారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే టీంలకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడి ఆధార్ కార్డు జిరాక్స్ ఎంట్రీ తో పాటు జత చేయాలన్నారు. ప్రతి టీంలో 15 మంది మాత్రమే క్రీడాకారులుగా ఉండాలి అని చెప్పారు. ఎవరి కిట్టు వారే తెచ్చుకోవాలని అన్నారు. నంగునూరు మండల పరిధిలోని క్రీడాకారులు మాత్రమే ఈ టోర్నమెంట్ కు అర్హులు అని తెలిపారు. ఒక గ్రామానికి చెందిన క్రీడా కారులు ఒకే టీములో ఉండాలని సూచించారు. పూర్తి వివరాలు, టీంలు నమోదు చేసుకోవడానికి ఆకుబత్తిని రాము (8179611796), సందేబోయిన శ్రీకాంత్ (9704260576), యండి గఫూర్ (9951363765), తప్పెట పర్శరాములు (9000658945), గోవిందరాం రవి (9949195924), దాసరి రమేశ్ (9959036509), నాంపల్లి వెంకటేశ్ (9951505255)లను సంప్రదించాలని తెలిపారు.

## కుల గణన, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చారిత్రాత్మకం



నంగునూరు, ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక):బిసి కుల గణన సర్వే పూర్తి చేసి, పూర్తి నివేదికను అసెంబ్లీలో ఆమోదం పొందడం శుభ పరిణామమని కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు యండి ఇమ్రాన్, నాయకులు బడే అశోక్, పోల్ రెడ్డి నగేశ్, నవీన్, రాజు, గోపి, శ్రీధర్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో వారు బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా రాహూల్ గాంధీ ఆలోచనల మేరకు కుల గణన సర్వే నిర్వహిస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే కుల గణన చేయడమే కాక, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయడం గొప్ప విషయం అన్నారు. వర్గీకరణ బిల్లును క్యాబినెట్ ఆమోదం తరువాత అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షణీయమని తెలియజేశారు. రాష్ట్ర దేశ వ్యాప్త జన గణనలో కుల గణనను భాగం చేయాలంటూ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదం తెలపడం శుభ సూచకమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని చెప్పడానికి అసెంబ్లీ సమావేశంలో మంగళవారం ఆమోదం పొందిన తీర్మానాలే నిదర్శనం అని వివరించారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**

నంగునూరు, ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ మండల సమన్వయ కర్త గుండు భూపేశ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్, కూతురు రాజిరెడ్డి, చెలికాని మల్లేశం, గుడికందుల పద్మ, భిక్షపతి నాయక్, అకుబత్తిని రాము, రవి డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కులగణన సర్వే రిపోర్ట్ లో బీసీల సంఖ్యను తగ్గించడం సరైన విధానం కాదని, కులగణన సర్వే పూర్తిగా తప్పుడు సర్వే అని వారు ఆరోపించారు. ఎన్నికల ముందు బీసీ



డిక్లరేషన్ లో బీసీల రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ బీసీల ఓట్లను వేయించుకొని అధికారంలో రాగానే మాట తప్పుతున్నదని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా బీసీలకు పార్టీ పరంగా 42 శాతం టిక్కెట్లు ఇస్తామని చెప్పడం హేయమైన చర్య అని అన్నారు. కుల గణన సర్వే చేసి స్థానిక సంస్థల ఎన్నికలు చేపడుతామని సంవత్సరం నుండి కాలయాపన చేశారని విమర్శించారు. కులగణన సర్వేలో గతంలో కన్నా బీసీల సంఖ్యను తగ్గించడం సిగ్గు చేటుగా ఉందన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్న బిఆర్ఎస్

**- ఎన్నికల అధికారికి టీపీసీసీ కార్యదర్శి ఫిర్యాదు**



నంగునూరు, ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక):ఎన్నికల ప్రవర్తనా నియమావళిని బీ ఆర్ ఎస్ నాయకులు ఉల్లంఘిస్తున్నారని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల మండల అధికారి (సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం)ఎంపీడీఓ లక్ష్మప్పకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడు అమల్లోకి వచ్చి అరు రోజులు గడుస్తోందని, బి ఆర్ ఎస్ నాయకులు పేరుతో మెడలో బీ ఆర్ ఎస్ పార్టీ కండువాలతో గ్రామాలలో ర్యాలీగా తిరుగుతూ పార్టీ జెండాలను ఆవిష్కరణ చేస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 20 సంవత్సరాలుగా ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొనడమే కాక, బాధ్యతాయుతమైన పదవులను నిర్వహించిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎన్నికల కోడు అమల్లో ఉందనే విషయం తెలియదనుకోవడం పొరపాటు అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా తన పార్టీ కార్యకర్తలతో బీ ఆర్ ఎస్ పార్టీ జెండాల ఆవిష్కరణ కార్యక్రమాలు చేయించడం తగదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన బి ఆర్ ఎస్ స్థానిక నాయకుల పైన, వీరిని ప్రోత్సహించిన ఎమ్మెల్యే హరీశ్ రావు పైన కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చెలికాని యాదగిరి, జంగిటి శ్రీనివాస్, బాగు శ్రీకాంత్ యాదవ్, గౌరబోయిన సంపత్, ఆవుల నాగరాజు, విక్రమ్ రెడ్డి,మ్యాక సాగర్, సమ్మి బాబు, గడ్డం శివ, నీల రమేశ్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

# గుర్తుతెలియని లింక్స్ ఓపెన్ చేయవద్దు

**- గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక):సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని లింక్స్ ను ఓపెన్ చేయవద్దని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. సైబర్ జాగ్రూక్త దివస్ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం బుధవారం మైలారం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి, బిట్ కాయిన్స్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింక్స్ ఓపెన్ చేయవద్దని, ఫ్రీగా వచ్చే డబ్బులకు ఆశపడి ఉన్న డబ్బులు పోగొట్టుకోవద్దని తెలిపారు. సెల్ఫోన్తో అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలు అరికట్టడం సులభం అవుతుందని, ఆన్లైన్ యాప్ ద్వారా లోన్స్ తీసుకోవద్దని, మన బ్యాంకు ఆర్థిక లావాదేవీల గురించి ఇతరులకు తెలియపరచవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింక్స్ ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దని పేర్కొన్నారు. బ్యాంకు వివరాలు



ఓటీపీ నెంబర్ ఏటీఎం కార్డు నెంబర్, క్రెడిట్ కార్డు నెంబర్, ఎవరికీ తెలియపరచవద్దను, సైబర్ నేరాలు రకరకాల విధాలుగా సైబర్ నేరాలు చేయడానికి ప్రయత్నం చేస్తుంటారని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే బ్లూ కలర్ లింక్స్, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే రెస్పాండ్ కావద్దని మన యొక్క బ్యాంకు డీటెయిల్స్ ఓటీపీ నెంబర్లు ఎవ్వరికీ చెప్పవద్దని సూచించారు. మీకు తెలిసిన వారెవరైనా, మీ బంధువులు మీ స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు.

## రాష్ట్రంలో ఒకే రోజు కులగనన ఎస్సీ వర్గీకరణ నివేదికలకు అసెంబ్లీలో క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షదాయకం

### - మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి
### - గజ్వేల్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో ఒకే రోజు కులగణన, ఎస్సీ వర్గీకరణపై నివేదికలకు అసెంబ్లీలో క్యాబినెట్ ఆమోదముద్ర తెలపడం హర్షదాయకమని, రాష్ట్ర చరిత్రలో చరిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి దళిత సంఘాల నేతలు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో గత 30 ఏళ్ల నుండి సుదీర్ఘంగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు కొనసాగుతున్నాయని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చి అసెంబ్లీ సాక్షిగా ఆమోదం తెలపడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ అంటే ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ అని, మాట నిలుపుకునే ప్రభుత్వమని నర్సారెడ్డి పేర్కొన్నారు. గత పాలకులు దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి దళితుల ఓట్లు సంపాదించారు తప్ప దళితులకు ఎలాంటి న్యాయం చేయలేదని అన్నారు. కులగన ద్వారా రాజకీయంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, ప్రతిపక్ష పార్టీలకు దమ్ముంటే బీసీలను రాజకీయంగా స్థానం కల్పించాలని, బీజేపీకి దమ్ము ధైర్యం ఉంటే దేశవ్యాప్తంగా కులాలను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు, ఎస్సీ ఎస్టీలు, మైనారిటీలకు సరైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. బీసీ జపం చేస్తున్న కేటీఆర్ బీసీ



గణనలలో ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. అన్ని రంగాలలో వెనుకబడిన బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ బడ్జెట్లో మొండి చేయి చూపించిందని, రాష్ట్రంపై వివక్షతను చూపుతున్న ప్రధాని మోడీ పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రజలను ఎన్ని రకాలుగా మభ్యపెట్టినా తప్పుదోవ పట్టించినా అవినీతి అక్రమాలకు పాల్పడిన కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు నమ్మరని, కెసిఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి అనుకూలంగా, రేవంత్ రెడ్డికి అనుకూలంగా, ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అక్షారెడ్డి, మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్, ఊడేం శ్రీనివాసరెడ్డి, కుమార్, సమీర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం


### గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు



పెద్ద గూడూరు కొత్తగూడెం గంగారం ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగమైన బిజెపి కేంద్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి, ప్రగల్ బాలు పలకడమే తప్ప వారు ఇంతవరకు తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి ఏమి బడ్జెట్ తేని తెలంగాణ బిజెపి కేంద్ర మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలి. గూడూరు మండలానికి సి ఆర్ ఆర్ గ్రాంట్ కింద, రెండు కోట్ల 50 లక్షలు మంజూరు చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కు, పత్రికా ముఖంగా గూడూరు మండల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు నుండి విడతల వారీగా ఒక ఎకరం భూమి కలిగి ఉన్న రైతు నుండి రైతు భరోసా మొదలవుతుంది, రాష్ట్ర రైతులందరికీ విడుతలవారీగా నేరుగా అకౌంట్లో పడుతుంది. అలాగే నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులుఅర్హులందరికీ వస్తాయని అన్నారు. కుల గణన చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని వ్యాఖ్యానించారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి సర్వే చేసి, ఆ వివరాలు బయట పెట్టలేదు. దాని ప్రకారం బీసీలకు ఎన్నికలలో ప్రధాన్యత కల్పించలేదు. బీసీలకు 43% రిజర్వేషన్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పిస్తామని, నిండు అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. గూడూరు మండలం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, పార్టీ సూచించి పార్టీ అధిష్టానం ఎవరికైతే టికెట్ ఇస్తుందో, వారినే గెలిపించాల్సి న బాధ్యత, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మీద ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీనారాయణ, గుండెంగా మాజీ సర్పంచ్ రవి సింగ్ రాథోడ్, తేజావత్ రామ్ సింగ్ తండా మాజీ సర్పంచ్ మంగీలాల్, గుండెంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిస్తూ వంట సిద్ధం చేయాలి.. ప్రభుత్వ డైట్ మెనూ పక్కా పాటించాలి..

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 5: వంట తయారు చేసేప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ సిద్ధం చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ భోజన సిబ్బందికి సూచించారు.మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వసతి గృహాలను సందర్శించాలన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ పక్కాగా పాటించాలని,నాణ్యమైన, రుచికర ఆహారం అందించాలని చెప్పారు.స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం జిల్లా పాలనాధికారి ఆకస్మిక విజిట్ చేశారు. కిచెన్ షెడ్డు,డైనింగ్ హాల్,క్లాస్ రూమ్,స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు.బాలికలకు స్వచ్ఛమైన త్రాగునీరందించాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థినిల మానసిక, ఆరోగ్యస్థితులను గమనిస్తూ ఉండాలని,షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు,మానసిక వికాస తరగతులను నిర్వహించాల న్నారు.వసతి గృహంలోని పరిసరాలలో నిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు.విద్యతోపాటు క్రీడలు,మానసిక వికాసంపై మంచి ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు, కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసిల్దార్ కోని చింతల రాజు, ప్రిన్సిపల్ ఇల్లందుల సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### -వై జానకి జూనియర్ సివిల్ జడ్జి

వనపర్తి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):న్యాయస్థానాలలో కక్షిదారులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి, ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని వనపర్తి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వై.జానకీ అన్నారు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలల న్యాయస్థానం బాలల సంక్షేమ సమితి కార్యాలయంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కక్షిదారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదలు మహిళలు, పిల్లలు, వృద్దులు విపత్తులో ఉన్న బాధితులు మూడు లక్షల రూపాయలు సంవత్సర ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయ సేవలు అమలవుతున్నాయి అని వివరించారు ఉచిత న్యాయ సేవలు పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు, లోక్ ఆదాలత్ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్: 15100 సంప్రదించాలని ఉచిత న్యాయ సేవలతో కక్షిదారులకు ఆర్థిక ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో




ఏపీపీ రాజేష్, డి. కృష్ణయ్య సఖి కేంద్ర లీగల్ కౌన్సిల్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్- రాంబాబు, బాలల సంక్షేమ సమితి సభ్యులు మరియు పారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాస్ రెడ్డి, మధు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

( తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5.)తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై కేబినెట్ తీర్మానం బీసీల కుల గణన 42% నిర్ధారించినందుకు గాను కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు శాసనసభ్యులు మందుల సామేల్ చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశా రు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో ఏనాడూ లేని విధంగా ఈనాడు గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తున్న ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు చరిత్రలో ఇది సువర్ణ అవకాశమని చెప్పారు ఆనాడు ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఎన్నో రకాల ఉద్యమాలు చేసి నా ఆనాటి పాలకులు స్పందించలేదని అని అన్నారు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల డిమాండ్ న్యాయమైనదని అంగీకరించి వారికి రాజ్యాంగ ప్రకారం రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందాలనే ఉద్దేశంతో ఆమోదం తెలిపారని అన్నారు అలాగే బీసీ కులగ ణన 42 శాతం నిర్ధారించడం సాహసూపేతమైన నిర్ణయం అని ఆయన అన్నారు బీసీలకు చట్టప్రకారం రావాల్సిన



రిజర్వేషన్ ఫలాలు అందాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన పేరుతో ఇంటింటా సర్వే నిర్వహించి కులగణన నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ఎంతో అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గేలుసుకోవడం ఖాయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్ ,మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య , దుప్పటి మల్లయ్య, ఫతేపురం సుధాకర్, గజ్జి లింగయ్య, వంగాల దానయ్య, ఎర్ర నరేష్, రాము గౌడ్, గణేష్, రాకేష్, లకుపతి, తదితర గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 5:చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాలను సందర్శించి పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు గుట్ట పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ చేస్తూ ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే వాహనదారులు రోడ్డు పక్కన వాహనాలు ఆపి భక్తులకు అసౌకర్యం కలిగించవద్దని, వాహనదారులు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలకు మాత్రమే పార్క్ చేసుకోవాలని కోరారు.స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కొరకు క్యూ లైన్ లో వెళ్ళుటకు బారికెట్లు ఏర్పాట్లు చేసి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగింది. దొంగతనాలు జరగకుండా నివారించుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గుట్ట పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ



చేస్తున్నామని, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులను అదునుగా తీసుకొని దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున భక్తులు తగు జాగ్రత్తలు పాటించాల్సిందిగా కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ గాని డయల్ 100 కి గాని సమాచారం అందించాలని అన్నారు అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

## కమలాపూర్ లో ఘనంగా రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం

### - దళితుల కళ నెరవేర్చిన కాంగ్రెస్ సర్కార్ -పత్యేక అభినందనలు తెలిపిన దళిత నాయకులు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 5) ముప్పై సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న దళితుల ప్రధాన సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ దళిత నాయకులు పోడేటి బిక్షపతి చెరుపల్లి రామచంద్రం ఆధ్వర్యంలో ఘనంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా యావత్తు దళిత సమాజం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని దళితులందరూ కాంగ్రెస్ వెంటే నడుస్తారని తెలియజేస్తూ రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఓడితల ప్రణవ్ బాబు గారికి ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్ పుల్లూరి



శ్రీనివాసరావు నాంపల్లి ప్రభాకర్ పెరుమాండ్ల పరుశరాములు మార్కెట్ డైరెక్టర్లు గట్టు శ్రీధర్ గౌడ్ జనగాని శివకృష్ణ ఓరుసు తిరుపతి యూత్ కాంగ్రెస్ నాయకులు చేరాల రోహిత్ మొగిలిచర్ల శ్రీనివాస్ శనిగరపు రమేష్ గోల్కొండ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవలో భాగంగా ఆలయాన్ని సందర్శించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





కోడిమ్యాల ఫిబ్రవరి 05.తెలంగాణ పత్రిక..జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో ప్రాచీన ఆలయం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆలయ ఈవో, ఎండోమెంట్, ఎమ్మార్వో, ఎంపీడీవో, వివిధ రకాల డిపార్ట్మెంట్ తో కలిసి నృసింహస్వామి ఆలయ పరిసరాలలో గుట్ట క్రింద, గుట్టపైన పరిసరాలను కలెక్టర్ సందర్శించి ఆలయ అధికారులను, మండల అధికారులను, సూచనలు చేశారు.భక్తులు గుట్టపైకి దర్శనానికి వెళ్లే రహదారిలో మరమ్మతులు,గుట్టపైన డేంజర్ ప్లేసెస్ లో ఫోటోల కోసం, సెల్ఫీల కోసం, వెళ్లకుండా 15 ప్లేసులల్ల అక్కడక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఎట్లాంటి ఆటంకాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని,గుట్ట పైకి రోడ్డు మార్గాన వచ్చే వాహనాలకు బండి పార్కింగ్ అవసరాలకు పైనఆలయం ముందు బ్లేడు బండితో, జెసిబి ద్వారా నునుపు చేయాలని సూచించారు.ఇక్కడికి వచ్చిన భక్తులకు ఎట్లాంటి ఆ సౌకర్యాలు జరగకుండా,చూసుకోవాలని అన్నారు. అవసరమైతే మండల పరిధిలోని గ్రామపంచాయితీల కార్యదర్శులను ఉపయోగించుకోవాలని అన్నారు.కలెక్టర్ దృష్టికి ఆలయానికి సమీపంలో మద్యపానం, అమ్ముతున్నారని వారి దృష్టికి తీసుకపోగా ఈ విషయంపై కలెక్టర్ ఎక్సైజ్ శాఖ వారికి సూచన చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, మండల అధికారులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించా

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి. 5 ములుగు జిల్లా వెంక టాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కాపాడాలని వెంకటాపురం మండల తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి వలస గిరిజన ఇతరులు బహుళ అంతస్తులు నిర్మించటమే కాకుండా క్రయా విక్రయాలు చేస్తూ 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. నూగురు(జి) సర్వే నెంబర్ 23/1సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించాలని మండల తహసిల్దార్ గారిని కోరడం జరిగింది. వెంకటాపురం (జెడ్) సర్వేనెంబర్ 68,69 ఉన్న ప్రభుత్వ భూములకు ఎలాంటి పర్మిషన్ లేకుండా వలస గిరిజనేతరులు రాజకీయ నాయకుల, అధికారుల అండదండలతో విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బహుళ అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నారని ధ్వజంమెత్తారు. ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసుల చట్టాలను కాపాడవలసిన ప్రజాప్రతినిధులు,అధికారులు గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కొన్న అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, బొగ్గుల రాజ్ కుమార్, వినోద్, అర్జున్, తాటి నాగరాజు పాల్గొన్నారు.



# ఘనంగా చాడ రామరాజు పంతులు వర్ధంతి



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 05, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి స్వర్గీయ చాడ రామారాజు పంతులు వర్ధంతిని బుధవారం మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీకి రామరాజు పంతులు చేసిన సేవలను కొనియాడారు. ఆయన చేసిన సేవలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కాంగ్రెస్ నేతలు ఊడెం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, సమీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయి

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్




వనపర్తి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, రివిజన్ పిటిషన్స్ సహా ఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. సోమ గురువారాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాలలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కొడిమ్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు ఏబీవీపీ జిల్లా స్థాయి క్రీడల్లో గెలుపు



కొడిమ్యాల ఫిబ్రవరి 05.తెలంగాణ పత్రిక..జగిత్యాల జిల్లా స్థాయిలో ఏబీవీపీ జగిత్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ కాలేజ్ లెవెల్ క్రీడా పోటీలలో కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు కబడ్డీ ,మరియు కోకో విభాగంలో విజేతలయ్యారు.ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీలలో 14 జట్లు పాల్గొన్నాయి.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు కబడ్డీ,ఖో ఖో క్రీడల్లో విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడలలో పాల్గొన్న విద్యార్థి జట్లకు విజేత కప్ లను ప్రిన్సిపల్ లావణ్య చేతుల మీదుగా విద్యార్థులు అందుకున్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిడి అనూప్ రెడ్డి ని అభినందించారు,విద్యార్థులు ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని మరిన్ని క్రీడలలో పాల్గొని గెలుపు బాటలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయ విగ్నేశ్వర ఆలయంలో రోజారమణి ఆధ్వర్యంలో అన్నదానం



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం ( ) సమంత కుంబ్ 2025 శుభ సందర్భముగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి వస్తున్న శుభ సందర్భంలో జీయర్ భక్తురాలు రోజా రమణి కొత్తగూడెంలోని విజయ విగ్నేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శంకర్ బాబు, కోనేరు చిన్ని, కొదుమూరి శ్రీనివాస్ రావు, అయితా ప్రకాష్, పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంక శ్రీనివాస్, గునపాటి ఆనంద్, జీవీ, నగేష్, మరియు విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ నిర్ణయం చారిత్రాత్మక విజయం

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక):-ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనమండలి,శాసనసభలో ఆమోదం చారిత్రాత్మక విజయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనమండలి,శాసనసభలో ఆమోదం పొందిన సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మరోసారి రుజువైందని చెప్పారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంతోపాటు ఎస్సీల చిరకాల స్వప్నం రిజర్వేషన్ల కోసం సబ్ కమిటీ ఏర్పాటుతోపాటు ఆమోదం తెలపడం శుభ పరిణామం అన్నారు.న్యాయ సాంకేతిక సమస్యలు రాకుండా వర్గీకరణకు ఆమోదం తెలపడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతే అని అన్నారు.బడుగు బలహీన వర్గాలు,మైనార్టీలు,మాల,మాదిగలు తమకు రిజర్వేషన్లలో న్యాయంగా దక్కాల్సిన వాటా కోసం కొన్ని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారని అన్నారు.అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ సమస్యలకు పరిష్కారం చూపాలనే పట్టుదలతో కులగణన,ఎస్సీ వర్గీకరణకు నిర్ణయం తీసుకున్నదని చెప్పారు.వర్గీకరణతో ఎస్సీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# సిడిపిఓ లు, సూపర్వైజర్లు క్షేత్ర పర్యటనలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 5.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీ భవన నిర్మాణాలు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీడీపీఓ లు, సూపర్వైజర్లు నెలలో కనీసం 20 అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, కేంద్రాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా, పౌష్టికాహారం, బాలామృతం, బియ్యం తదితర సరుకుల స్టాకు రిజిస్టర్ లను పరిశీలించాలని, కేంద్రాలకు వచ్చే పిల్లల హాజరు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కొత్తగా నిర్మించే అంగన్వాడీ భవ నాలు నిర్మాణాలు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను జిల్లా సంక్షేమ అధికారిని పరిశీలించాలని సూచించారు.శిధిలావస్థలో ఉన్న భవనాల్లో కేంద్రాలను నడుపకూడదని తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ లకు స్వంత భవనాలు ఉండి విద్యుత్ సరఫరా లేని వాటికి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమున్న కేంద్రాలకు విద్యుత్ సరఫరాకు మీటర్ లను సరఫరా చేయాలనీ విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్ ను ఆదేశించారు. విద్యుత్ శాఖ ఏఈఈ, సూపర్వైజర్ జాయింట్ తనిఖీ చేసి విద్యుత్ సరఫరా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు త్రాగునీటి సరఫరాకు మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వాలని తెలిపారు. వచ్చే వేసవి లోగా అన్ని కేంద్రాలకు నీటీ సరఫరా అయ్యే విధంగా చూడాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సామ్ మామ్ పిల్లలపై శ్రద్ధ కనబరచాలని తెలిపారు. రిపోర్టింగ్ సరిగా నమోదు చేయాలనీ తెలిపారు. సూపర్వైజర్స్ పనితీరును, పర్యటనలను సిడీపీఓ లు పర్యవేక్షించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు పోషకాహారం సరఫరా లను తనిఖీ చేయాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్య ఎక్కువగా నమోదు చేయడం , పిల్లల హాజరు తక్కువగా ఉండడం గమనించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ ల పనితీరును మెరుగుపరచి పిల్లలు, బాలింతలు, గర్భిణీలు సంఖ్య పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని ఏ.ప్రమీల, టాస్క్ ఎస్ఈ శ్రావణ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ లు దుర్గా ప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ రమేష్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, సిడీపీఓ లు, సూపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మాదక ద్రవ్యాల ను తరిమేయాలి

## మిషన్ పరివర్తన అవగాహన సదస్సు:షీ టీం సీఐ కే.కరుణాకర్

తెలంగాణ పత్రిక, నల్లగొండ ఫిబ్రవరి 5:నెహ్రూ యువ కేంద్ర ఎన్జీవో వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో మాదక ద్రవ్యాల పై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ఎస్పీ ఆదేశాల మేరకు ముఖ్యఅతిథిగా కోట కరుణాకర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హాజరై మాట్లాడుతూ మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వాడకం పట్ల కలిగే అనర్థాలను గురించి మాట్లాడుతూ డ్రగ్స్ వాడిన వారిని గుర్తించే టెస్ట్ కీట్లతో అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా డ్రగ్స్ వాడడం వల్ల చట్టపరంగా కఠిన శిక్షలు ఉన్నాయని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రాగింగ్ పై సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.



# బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన శాసనసభ పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ,శాసన మండలి పార్టీ విప్ మాజి మంత్రి సత్యవతి రాథోడ్



కుత్బుల్లాపూర్ /ఫిబ్రవరి /05 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):తెలంగాణ శాసనసభలో శాసన మండలిలో తమను బీఆర్ఎస్ పార్టీ విప్‌లుగా నియమించిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ , మాజి మంత్రి సత్యవతి రాథోడ్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎర్రవల్లి లోని వ్యవసాయక్షేత్రంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత కేసీఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో, పార్టీ ఆదేశాలను పాటిస్తూ పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తాము అని తెలిపారు.అలాగే, పార్టీ నాయకత్వం తమకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ తిరిగి రాష్ట్రంలో మల్లి బిఆర్ఎస్ అధికారం చేపట్టే దిశగా తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

# నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో యువతరం యువత అసోసియేషన్ వారి సహకారాలతో ఆటల పోటీలు.



వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5. వెంకటాపురం వాజేడు మండలాల్లో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో యువతరం, యువతరం అసోసియేషన్ వారి సహకారాలతో,వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫేడు సంస్థ ప్రాంగణంలో వెంకటాపురం వాజేడు మండలాల సంబంధించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నీటిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి జీవివి సత్యనారాయణ గారు హాజరై మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారు గ్రామీణ ప్రాంతాల్లోని యువతి యువకులకు ఆటలు నిర్వహించడం అభినందనీయమని ఈ ఆటల ద్వారా యువకులలో దేహదారుఢ్యం పెంపొందడమే కాకుండా ఆత్మస్థైర్యం పొందుతుందని ధైర్యము విలువలు పెరుగుతాయని తద్వారా యువకులలో మంచి ప్రవర్తన పెంపొందించబడుతుందని అన్నారు. ఆటలు యువకులకు స్నేహభావాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ కబడ్డీ షటిల్ రన్నింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించి ఆ ఆటల పోటీలలో గెలుపొందినటువంటి విజేతలకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి జయ ఓంకార్ హాజరై మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచి అలవర్చుకోవడానికి ఆటలు ఎంతో దోహదపడతాయని ఆటల ద్వారా మనోధైర్యం పెరుగుతుందని అన్నారు.కాఫేడు సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు హాజరై మాట్లాడుతూ యువకులకు ఆటల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని వివిధ ఆటల పోటీల ద్వారా బాలబాలికల్లో స్నేహభావం పెంపొంది మంచి నడవడికలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన సుమారు 150 మంది యువతీ యువకులు హాజరై ఆటల పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు బహుమతుల ప్రధాన చేయడం జరిగింది.




# బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి సోషల్ మీడియా సి ఇ ఒ గా బొమ్మెర స్రవంతి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 5.కామారెడ్డి జిల్లా బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి సీఈవోగా బొమ్మెర స్రవంతిని నియమిస్తున్నట్లు న్యాయవాది, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాసరాజేశ్వర్ తెలిపారు. ఈనెల 4 న హైదరాబాద్లో జరిగిన బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సమావేశంలో కామారెడ్డి జిల్లా నుండి బీసీల గురించి నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఉత్సాహంగా పనిచేస్తున్న స్రవంతిని గుర్తించి ఆమెను కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా సీఈఓ గా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గం సోషల్ మీడియా సీఈఓ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఈ బాధ్యత అప్పగించిన వారి నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు.

# ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపిన యువనాయకుడు శివకుమార్



రాయికోడ్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 05 గత 30 ఏళ్లుగా ఎస్సీల ఉపకులాల వర్గీకరణ కోసం అలుపెరగకుండా అలసిపోకుండా జాతికి జరుగుతున్న అన్యాయాన్ని సహించకుండా నిరంతరం జాతి ఐక్యత కొరకు పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకి మద్దతు తెలిపి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి దామోదర రాజనరసింహ గారి నేతృత్వంలో శాసన సభలో జాతికి న్యాయాన్ని చేకూర్చి ఎస్సి వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలపడం జరిగింది

# పూడూరు ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రాము



కొడిమ్యాల ఫిబ్రవరి 05.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం పూడూరు జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రాము సందర్శించారు.పాఠశాలలోని రిజిస్టర్లు మరియు రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులు రాస్తున్న డైరీలను పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థుల యొక్క స్థాయిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులను ఉపాధ్యాయులందరికీ దత్తత ఇచ్చిన విషయాన్ని తెలుసుకున్నారు. విద్యాభివృద్ధి కోసం పాఠశాలలో అమలుపరుచుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతిలో అత్యున్నత ఉత్తీర్ణత సాధించుటకు ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందించారు.మధ్యాహ్న భోజనం తెలుసుకున్నారు.అంతేకాక జిల్లాలో అమలుపరచుచున్న అపార్ యొక్క స్థాయిని తెలుసుకున్నారు.

# యువత డ్రగ్స్,ఆన్లైన్ గేమ్స్ తో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు-ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక):-యువత డ్రగ్స్,ఆన్లైన్ గేమ్స్ తో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఇబ్రహీంపట్నం ఏసిపి కెపీవీ రాజు అన్నారు.బుధవారం ఆకులమైలారం గ్రామంలో ఆన్లైన్ గేమ్స్,డ్రగ్స్,చెడు వ్యసనాలు,పేకాట ఇతర వ్యసనాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆన్లైన్ గేమ్స్ వల్ల యువత సూసైడ్ చేసుకుంటున్నారని అలాంటి గేములకు ఎవరు అలవాటు పడవద్దు అని అదేవిధంగా డ్రగ్స్,ఇతర మత్తు పానీయాలకు అలవాటు పడొద్దని సూచనలు చేసారు.అనంతరం గ్రామంలోని వ్యక్తులతో మాట్లాడి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఏ సమస్యలు వచ్చినా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని తెలిపారు.సైబర్ నేరాల పట్ల యువత అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఐ తేజంరెడ్డి,పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

## గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు



**పెద్ద గూడూరు కొత్తగూడెం గంగారం ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగమైన బిజెపి కేంద్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి, ప్రగల్ బాలు పలకడమే తప్ప వారు ఇంతవరకు తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి ఏమి బడ్జెట్ తేని తెలంగాణ బిజెపి కేంద్ర మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలి. గూడూరు మండలానికి సి ఆర్ ఆర్ గ్రాంట్ కింద, రెండు కోట్ల 50 లక్షలు మంజూరు చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కు, పత్రికా ముఖంగా గూడూరు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు నుండి విడతలవారీగా ఒక ఎకరం భూమి కలిగి ఉన్న రైతు నుండి రైతు భరోసా మొదలవుతుంది, రాష్ట్ర రైతులందరికీ విడుతలవారీగా నేరుగా అకౌంట్లో పడుతుంది. అలాగే నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అర్హులందరికీ వస్తాయని అన్నారు. కుల గణన చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని వ్యాఖ్యానించారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి సర్వే చేసి, ఆ వివరాలు బయట పెట్టలేదు. దాని ప్రకారం బీసీలకు ఎన్నికలలో ప్రధాన్యత కల్పించలేదు. బీసీలకు 43% రిజర్వేషన్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పిస్తామని, నిండు అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. గూడూరు మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, పార్టీ సూచించి పార్టీ అధిష్టానం ఎవరికైతే టికెట్ ఇస్తుందో, వారినే గెలిపించాల్సిన బాధ్యత, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మీద ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీనారాయణ, గుండెంగా మాజీ సర్పంచ్ రవి సింగ్ రాథోడ్, తేజావత్ రామ్ సింగ్ తండా మాజీ సర్పంచ్ మంగీలాల్, గుండెంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్దిపేటను సందర్శించిన స్వచాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, సీఈఓ




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని డీఆర్సీసీ, స్వచ్ఛ బడులను స్వచాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాబిరాం, సీఈఓ డాక్టర్ దశరథ్ రాం సోమవారం సందర్శించారు. వారికి పూల మొక్కను అందచేసి సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ స్వాగతం పలికారు. డీఆర్సీసీ నిర్వహణను కమిషనర్ వారికి వివరించటం జరిగింది. పురపాలక సంఘం ద్వారా చెత్త సేకరణ వాహనం ఉదయాన్నే వార్డులలో ప్రతి ఇంటింటికి వెళుతూ ప్రతి ఇంటి నుంచి 100శాతం చెత్త సేకరణ చేస్తామని చెప్పారు. ప్రతి మంగళ, శుక్రవారం పొడి చెత్త సేకరణ.. ఇతర వారాలలో తడి చెత్త సేకరిస్తామని వారికి వివరించారు. ప్రతి ఒక్కరు తమతమ ఇంట్లో వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఇచ్చేలా ప్రతి ఇంటికి కూడా మున్సిపల్ సిబ్బంది వెళుతూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తడి చెత్త ద్వారా బుస్సాపూర్ రిసోర్స్ పార్క్ యందు బయోగ్యాస్ మరి వాటి స్థాయిలో సేంద్రియ ఎరువు తయారీ చేసి సేంద్రియ ఎరువును రైతులకు తక్కువ ధరలో విక్రయించడం జరుగుతుందని... బయోగ్యాస్ ను పట్టణంలోని హరిత, అక్షయ వంటి హొటల్ కు సైతం సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతి వార్డు నుంచి సేకరిస్తున్న పొడి చెత్తను డిఆర్సీసీకి తరలించి అటు పొడి చెత్తను పలు రకాలుగా విభజించి వాటి ద్వారా ఆదాయాన్ని చేకూరుస్తున్నామన్నారు. డీఆర్సీసీ లో పొడి చెత్త సేకరణ విధానం, సేకరించిన పొడి చెత్త విభజించు విధానం... పొడి చెత్తను కాంప్లెక్స్ చేసే విధానాన్ని వారు పరిశీలించారు. అనంతరం పట్టణంలోని స్వచ్ఛ బడి సందర్శించి.. స్వచ్ఛబడిలోని డిజిటల్ తరగతి గదిలో ఇంటింటి చెత్త సేకరణ చేయు విధానం, పట్టణంలోని మౌలిక సదుపాయాల నిర్వహణ వంటి వాటిని ప్రొజెక్టర్ ద్వారా వీక్షించడం జరిగింది. స్వచ్ఛ బడిలో ప్లాస్టిక్ వ్యర్థాల నుండి తయారుచేసిన ప్లాస్టిక్ టైల్స్ ను పరిశీలించారు. స్వచ్ఛ బడిలో తడి చెత్త ద్వారా తయారవుతున్న సేంద్రియ ఎరువు తయారీ విధానం కమిషనర్ వారికి వివరించారు. అనంతరం సీడ్ బ్యాంక్, స్టీల్ బ్యాంక్, జూట్ క్లాత్ బ్యాంక్ లను పరిశీలించారు. వారి వెంట కౌన్సిలర్ దీప్తి నాగరాజు, ఐటిసి జిఎం ఉమాకాంత్, రాజు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## కులగణన చేపడదామని మాటిచ్చి విజయవంతంగా పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05**కులగణన చేపడదామని మాటిచ్చి విజయవంతంగా పూర్తి చేసినందుకు కాంగ్రెస్" పార్టీ అధి నాయకులకు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు.రాజ నరేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణన చేపడుదామని మాటిచ్చి విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , పిసిసి అధ్యక్షులు.మహేష్ కుమార్ గౌడ్ కూ,ఓబిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం. ప్రభాకర్ గౌడ్ లకు కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు.రాజ నరేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర అధ్యక్షులు నాగరాజు,ప్రధాన కార్యదర్శి.దిగాంబర్, వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ మాజీ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ ప్రతినిధి లవంగ ప్రమోద్ సెల్ అధ్యక్షులు.టి రాజ్ గగన్ టౌన్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ సుభాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెట్రి ఆకుల.మహేందర్,జిల్లా.రాహుల్ పాల్గొన్నారు.

## బాబాయిని చంపిన కొడుకు కేసును ఛేదించిన పోలీసులు ఇద్దరు అరెస్టు

### తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి



వెల్దుర్తి మండలం ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా శివంపేట మండలం తిక్క దేవమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సామ్య తండా లో ఈనెల 1వ తేదీన జరిగిన మాలోత్ మదన్ లాల్ హత్య కేసును పోలీసులు చేదించారు. తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో బుధవారం డిఎస్పి వెంకటరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. మృతుడు మదన్లాల్ అన్న కుమారుడు భరత్ ఫ్రెండ్ అనే యువకుడు తన స్నేహితుడైన మేకల నవీన్ అనే వ్యక్తితో కలిసి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. భరత్ సేన్ కుటుంబానికి మృతుడి కుటుంబానికి భోగి బాదం నెలకొందని గతంలో 2016 సంవత్సరంలో మృతుని అన్న తారా సింగ్ మృతిచెందగా దానికి కారణం మదన్లాల్ అని భావించిన నిందితుడు భరత్ సెన్ హత్య చేసేందుకు పథకం రచించి ఈ నెల ఒకటో తేదీన మాట్లాడుకుందామని వెళ్లి కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ శివంపేట ఎస్సై పాల్గొన్నారు

## పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు శ్రద్ధగా చదువుకావాలి



**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక**వెల్దుర్తి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బుధవారం మేటివేటర్ సునీత పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఉదయం, సాయంత్రం వేళలో కచ్చితంగా చదువుకోవాలని, స్వాతికాహారం తీసుకోవాలని, పరీక్షలు అంటే భయం వీడి శ్రద్ధగా చదివి పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని నెల రోజులపాటు టీవీలు, సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు

## తీన్మార్? మల్లన్న దిష్టిబొమ్మ దహనం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05రెడ్డి కులస్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్? మల్లన్న దిష్టిబొమ్మను చందూర్? మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నకు ధైర్యం ఉంటే.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి రెడ్డిల ఓట్లు లేకుండా గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కులాల మధ్య చిచ్చుపెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి

### నేషనల్ స్పోర్ట్స్ మీట్ లో మెడల్స్ సాధించిన విద్యార్థులకు అభినందనలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 5:**నల్గొండ జిల్లా కేంద్రీయ విద్యాలయంలో విద్యాలయ మెనేజ్మెంట్ కమిటీ కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి విద్యాలయాన్ని సందర్శించారు .ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, టీచర్లు, స్టూడెంట్స్ కలెక్టర్ కి స్వాగతం పలికారు.కార్యక్రమం లో భాగంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యాలయం నందు అకాడమిక్స్ లో విజయాలు, జరగవలసిన కార్యక్రమాలు, ఎదుర్కొంటున్న చాలెంజెస్ ను మేడం కు వివరించారు.పీఎం యాక్టివిటీస్ లో భాగంగా ఇంతవరకు జరిగిన కార్యక్రమాలను కూడా వివరించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం నల్గొండ లో జరగుతున్న కార్యక్రమాలను ,వాటిలో సాధిస్తున్న విజయాలకు ప్రిన్సిపాల్,టీచర్స్, పేరెంట్స్, స్టూడెంట్స్ కి అభినందనలు తెలిపారు.విద్యార్థులు విద్యారంగంలో పైకి రావడానికి టీచర్లు తో పాటు పేరెంట్స్ కూడా బాధ్యత వహించాలని చెప్పారు.అనంతరం 53 ఆర్.డి కెవిఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్ ఖో ఖో లో మెడల్స్ సాధించిన 5 గురు విద్యార్థినులకు హైదరాబాద్ రీజినల్ ఆఫీసు నుంచి వచ్చిన క్యాష్ ను విద్యార్థినులకు ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో విఎంసి మెంబర్స్ శంకరయ్య, అనురాధ, నర్సిరెడ్డి టీచర్లు రవి కుమార్, సందీప్, నెహ్రూ లు పాల్గొన్నారు.





## హుండీల లెక్కింపు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 5.శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ లోని సహాయ కమిషనర్ రవీందర్ దేవాదాయ శాఖ నిజామాబాద్ ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగినది మూడు నెలలకు గాను హుండీలు విప్పగా నాణెములు %=ం% 64860/- మరియు నోట్లు %=ం% 463010/- కలిపి మొత్తం %=ం% 527870/- రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీధర్ రావు తెలిపారు. ఇట్టి హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు జూనియర్ అసిస్టెంట్ ఆలయ సిబ్బంది మరియు అక్కాపూర్ గ్రామ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు మరియు కొత్తగా వచ్చిన సహాయ కమిషనర్ రవీందర్ ని ఆలయ ఈవో సన్మానించారు.



## వసతి గృహం తనిఖీ





**గుండాల,తెలంగాణ పత్రిక :**గుండాల మండల కేంద్రంలోని సీతారాంపురం,గుండాల బిసి బాలుర వసతిగృహం,కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాలను మండల తహాశీల్దార్ ఎన్.జల కుమారి, మండల ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్ రెడ్డి లు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఏకాగ్రతతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు.అనంతరం వసతి గృహాల పరిశుభ్రతను మౌలిక వసతులను పరిశీలించి వార్డెన్ కు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ టి.కిరణ్ కుమార్,ఏపీఓ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

## గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు



**పెద్ద గూడూరు కొత్తగూడెం గంగారం ఫిబ్రవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగమైన బిజెపి కేంద్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి, ప్రగల్ బాలు పలకడమే తప్ప వారు ఇంతవరకు తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి ఏమి బడ్జెట్ తేని తెలంగాణ బిజెపి కేంద్ర మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలి. గూడూరు మండలానికి సి ఆర్ ఆర్ గ్రాంట్ కింద, రెండు కోట్ల 50 లక్షలు మంజూరు చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కు, పత్రికా ముఖంగా గూడూరు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు నుండి విడతలవారీగా ఒక ఎకరం భూమి కలిగి ఉన్న రైతు నుండి రైతు భరోసా మొదలవుతుంది, రాష్ట్ర రైతులందరికీ విడుతలవారీగా నేరుగా అకౌంట్లో పడుతుంది. అలాగే నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అర్హులందరికీ వస్తాయని అన్నారు. కుల గణన చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని వ్యాఖ్యానించారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి సర్వే చేసి, ఆ వివరాలు బయట పెట్టలేదు. దాని ప్రకారం బీసీలకు ఎన్నికలలో ప్రధాన్యత కల్పించలేదు. బీసీలకు 43% రిజర్వేషన్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పిస్తామని, నిండు అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. గూడూరు మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, పార్టీ సూచించి పార్టీ అధిష్టానం ఎవరికైతే టికెట్ ఇస్తుందో, వారినే గెలిపించాల్సిన బాధ్యత, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మీద ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్ములు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీనారాయణ, గుండెంగా మాజీ సర్పంచ్ రవి సింగ్ రాథోడ్, తేజావత్ రామ్ సింగ్ తండా మాజీ సర్పంచ్ మంగీలాల్, గుండెంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీన్మార్? మల్లన్న దిష్టిబొమ్మ దహనం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05రెడ్డి కులస్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్? మల్లన్న దిష్టిబొమ్మను చందూర్? మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నకు ధైర్యం ఉంటే.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి రెడ్డిల ఓట్లు లేకుండా గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కులాల మధ్య చిచ్చుపెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సిద్దిపేటను సందర్శించిన స్వచాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, సీఈఓ




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని డీఆర్సీసీ, స్వచ్ఛ బడులను స్వచాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాబిరాం, సీఈఓ డాక్టర్ దశరథ్ రాం సోమవారం సందర్శించారు. వారికి పూల మొక్కను అందచేసి సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ స్వాగతం పలికారు. డీఆర్సీసీ నిర్వహణను కమిషనర్ వారికి వివరించటం జరిగింది. పురపాలక సంఘం ద్వారా చెత్త సేకరణ వాహనం ఉదయాన్నే వార్డులలో ప్రతి ఇంటింటికి వెళుతూ ప్రతి ఇంటి నుంచి 100శాతం చెత్త సేకరణ చేస్తామని చెప్పారు. ప్రతి మంగళ, శుక్రవారం పొడి చెత్త సేకరణ.. ఇతర వారాలలో తడి చెత్త సేకరిస్తామని వారికి వివరించారు. ప్రతి ఒక్కరు తమతమ ఇంట్లో వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి ఇచ్చేలా ప్రతి ఇంటికి కూడా మున్సిపల్ సిబ్బంది వెళుతూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తడి చెత్త ద్వారా బుస్సాపూర్ రిసోర్స్ పార్క్ యందు బయోగ్యాస్ మరి వాటి స్థాయిలో సేంద్రియ ఎరువు తయారీ చేసి సేంద్రియ ఎరువును రైతులకు తక్కువ ధరలో విక్రయించడం జరుగుతుందని... బయోగ్యాస్ ను పట్టణంలోని హరిత, అక్షయ వంటి హోటల్ కు సైతం సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతి వార్డు నుంచి సేకరిస్తున్న పొడి చెత్తను డిఆర్సీసీకి తరలించి అటు పొడి చెత్తను పలు రకాలుగా విభజించి వాటి ద్వారా ఆదాయాన్ని చేకూరుస్తున్నామన్నారు. డీఆర్సీసీ లో పొడి చెత్త సేకరణ విధానం, సేకరించిన పొడి చెత్త విభజించు విధానం... పొడి చెత్తను కాంప్లెక్స్ చేసే విధానాన్ని వారు పరిశీలించారు. అనంతరం పట్టణంలోని స్వచ్ఛ బడి సందర్శించి.. స్వచ్ఛబడిలోని డిజిటల్ తరగతి గదిలో ఇంటింటి చెత్త సేకరణ చేయు విధానం, పట్టణంలోని మౌలిక సదుపాయాల నిర్వహణ వంటి వాటిని ప్రొజెక్టర్ ద్వారా వీక్షించడం జరిగింది. స్వచ్ఛ బడిలో ప్లాస్టిక్ వ్యర్థాల నుండి తయారుచేసిన ప్లాస్టిక్ టైల్స్ ను పరిశీలించారు. స్వచ్ఛ బడిలో తడి చెత్త ద్వారా తయారవుతున్న సేంద్రియ ఎరువు తయారీ విధానం కమిషనర్ వారికి వివరించారు. అనంతరం సీడ్ బ్యాంక్, స్టీల్ బ్యాంక్, జూట్ క్లాత్ బ్యాంక్ లను పరిశీలించారు. వారి వెంట కౌన్సిలర్ దీప్తి నాగరాజు, ఐటిసి జిఎం ఉమాకాంత్, రాజు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి

## నేషనల్ స్పోర్ట్స్ మీట్ లో మెడల్స్ సాధించిన విద్యార్థులకు అభినందనలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 5:**నల్గొండ జిల్లా కేంద్రీయ విద్యాలయంలో విద్యాలయ మెనేజ్మెంట్ కమిటీ కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి విద్యాలయాన్ని సందర్శించారు .ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, టీచర్లు, స్టూడెంట్స్ కలెక్టర్ కి స్వాగతం పలికారు.కార్యక్రమం లో భాగంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యాలయం నందు అకాడమిక్స్ లో విజయాలు, జరగవలసిన కార్యక్రమాలు, ఎదుర్కొంటున్న చాలెంజెస్ ను మేడం కు వివరించారు.పీఎం యాక్టివిటీస్ లో భాగంగా ఇంతవరకు జరిగిన కార్యక్రమాలను కూడా వివరించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం నల్గొండ లో జరగుతున్న కార్యక్రమాలను ,వాటిలో సాధిస్తున్న విజయాలకు ప్రిన్సిపాల్,టీచర్స్, పేరెంట్స్, స్టూడెంట్స్ కి అభినందనలు తెలిపారు.విద్యార్థులు విద్యారంగంలో పైకి రావడానికి టీచర్లు తో పాటు పేరెంట్స్ కూడా బాధ్యత వహించాలని చెప్పారు.అనంతరం 53 ఆర్.డి కెవిఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్ ఖో ఖో లో మెడల్స్ సాధించిన 5 గురు విద్యార్థినులకు హైదరాబాద్ రీజినల్ ఆఫీసు నుంచి వచ్చిన క్యాష్ ను విద్యార్థినులకు ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో విఎంసి మెంబర్స్ శంకరయ్య, అనురాధ, నర్సిరెడ్డి టీచర్లు రవి కుమార్, సందీప్, నెహ్రూ లు పాల్గొన్నారు.





# కులగణన చేపడదామని మాటిచ్చి విజయవంతంగా పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05**కులగణన చేపడదామని మాటిచ్చి విజయవంతంగా పూర్తి చేసినందుకు కాంగ్రెస్" పార్టీ అధి నాయకులకు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు.రాజ నరేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణన చేపడుదామని మాటిచ్చి విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , పిసిసి అధ్యక్షులు.మహేష్ కుమార్ గౌడ్ కూ,ఓబిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం. ప్రభాకర్ గౌడ్ లకు కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు.రాజ నరేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర అధ్యక్డులు నాగరాజు,ప్రధాన కార్యదర్శి.దిగాంబర్, వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ మాజీ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ ప్రతినిధి లవంగ ప్రమోద్ సెల్ అధ్యక్షులు.టి రాజ్ గగన్ టౌన్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ సుభాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సాకెట్రి ఆకుల.మహేందర్,జిల్లా.రాహుల్ పాల్గొన్నారు.

# హుండీల లెక్కింపు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 5.శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ లోని సహాయ కమిషనర్ రవీందర్ దేవాదాయ శాఖ నిజామాబాద్ ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగినది మూడు నెలలకు గాను హుండీలు విప్పగా నాణెములు %=o% 64860/- మరియు నోట్లు %=o% 463010/- కలిపి మొత్తం %=o% 527870/- రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీధర్ రావు తెలిపారు. ఇట్టి హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు జూనియర్ అసిస్టెంట్ ఆలయ సిబ్బంది మరియు అక్కాపూర్ గ్రామ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు మరియు కొత్తగా వచ్చిన సహాయ కమిషనర్ రవీందర్ ని ఆలయ ఈవో సన్మానించారు.



# బాబాయిని చంపిన కొడుకు కేసును ఛేదించిన పోలీసులు ఇద్దరు అరెస్టు

## తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి



వెల్దుర్తి మండలం ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా శివంపేట మండలం తిక్క దేవమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సామ్య తండా లో ఈనెల 1వ తేదీన జరిగిన మాలోత్ మదన్ లాల్ హత్య కేసును పోలీసులు చేదించారు. తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో బుధవారం డిఎస్పి వెంకటరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. మృతుడు మదన్లాల్ అన్న కుమారుడు భరత్ ఫ్రెండ్ అనే యువకుడు తన స్నేహితుడైన మేకల నవీన్ అనే వ్యక్తితో కలిసి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. భరత్ సేన్ కుటుంబానికి మృతుడి కుటుంబానికి భోగి బాదం నెలకొందని గతంలో 2016 సంవత్సరంలో మృతుని అన్న తారా సింగ్ మృతిచెందగా దానికి కారణం మదన్లాల్ అని భావించిన నిందితుడు భరత్ సెన్ హత్య చేసేందుకు పథకం రచించి ఈ నెల ఒకటో తేదీన మాట్లాడుకుందామని వెళ్లి కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ శివంపేట ఎస్సై పాల్గొన్నారు

# వసతి గృహం తనిఖీ




**గుండాల,తెలంగాణ పత్రిక :**గుండాల మండల కేంద్రంలోని సీతారాంపురం,గుండాల బిసి బాలుర వసతిగృహం,కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాలను మండల తహాశీల్దార్ ఎన్.జల కుమారి, మండల ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్ రెడ్డి లు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఏకాగ్రతతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు.అనంతరం వసతి గృహాల పరిశుభ్రతను మౌలిక వసతులను పరిశీలించి వార్డెన్ కు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ టి.కిరణ్ కుమార్,ఏపీఓ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు శ్రద్ధగా చదువుకావాలి

**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఫిబ్రవరి 5 తెలంగాణ పత్రిక**వెల్దుర్తి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బుధవారం మేటివేటర్ సునీత పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఉదయం, సాయంత్రం వేళలో కచ్చితంగా చదువుకోవాలని, స్వాతికాహారం తీసుకోవాలని, పరీక్షలు అంటే భయం వీడి శ్రద్ధగా చదివి పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని నెల రోజులపాటు టీవీలు, సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు



# ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

## -ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి. 5 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కాపాడాలని వెంకటాపురం మండల తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి వలస గిరిజన ఇతరులు బహుళ అంతస్తులు నిర్మించటమే కాకుండా క్రయా విక్రయాలు చేస్తూ 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. నూగురు(జి) సర్వే నెంబర్ 23/1సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించాలని మండల తహసిల్దార్ గారిని కోరడం జరిగింది. వెంకటాపురం (జెడ్) సర్వేనెంబర్ 68,69 ఉన్న ప్రభుత్వ భూములకు ఎలాంటి పర్మిషన్ లేకుండా వలస గిరిజనేతరులు రాజకీయ నాయకుల, అధికారుల అండదండలతో విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బహుళ అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నారని ధ్వజంమెత్తారు. ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసుల చట్టాలను కాపాడవలసిన ప్రజాప్రతినిధులు,అధికారులు గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు కొన్న అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, బొగ్గుల రాజ్ కుమార్, వినోద్, అర్జున్, తాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో యువతరం యువత అసోసియేషన్ వారి సహకారాలతో ఆటల పోటీలు





**వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5.** వెంకటాపురం వాజేడు మండలాల్లో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో యువతరం, యువతరం అసోసియేషన్ వారి సహకారాలతో,వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫేడు సంస్థ ప్రాంగణంలో వెంకటాపురం వాజేడు మండలాల సంబంధించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నీటిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి జీవివి సత్యనారాయణ గారు హాజరై మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారు గ్రామీణ ప్రాంతాల్లోని యువతి యువకులకు ఆటలు నిర్వహించడం అభినందనీయమని ఈ ఆటల ద్వారా యువకులలో దేహదారుఢ్యం పెంపొందడమే కాకుండా ఆత్మస్థైర్యం పొందుతుందని ధైర్యము విలువలు పెరుగుతాయని తద్వారా యువకులలో మంచి ప్రవర్తన పెంపొందించబడుతుందని అన్నారు. ఆటలు యువకులకు స్నేహభావాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ కబడ్డీ షటిల్ రన్నింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించి ఆ ఆటల పోటీలలో గెలుపొందినటువంటి విజేతలకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి జయ ఓంకార్ హాజరై మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచి అలవర్చుకోవడానికి ఆటలు ఎంతో దోహదపడతాయని ఆటల ద్వారా మనోధైర్యం పెరుగుతుందని అన్నారు.కాఫేడు సంస్థ డైరెక్టర్ లూర్డు రాజు హాజరై మాట్లాడుతూ యువకులకు ఆటల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని వివిధ ఆటల పోటీల ద్వారా బాలబాలికల్లో స్నేహభావం పెంపొంది మంచి నడవడికలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన సుమారు 150 మంది యువతీ యువకులు హాజరై ఆటల పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు బహుమతుల ప్రధాన చేయడం జరిగింది.

# బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన శాసనసభ పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ %డ% శాసన మండలి పార్టీ విప్ మాజి మంత్రి సత్యవతి రాథోడ్



కుత్బుల్లాపూర్ /ఫిబ్రవరి /05 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):తెలంగాణ శాసనసభలో శాసన మండలిలో తమను బీఆర్ఎస్ పార్టీ విప్‌లుగా నియమించిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ , మాజి మంత్రి సత్యవతి రాథోడ్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎర్రవల్లి లోని వ్యవసాయక్షేత్రంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత కేసీఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో, పార్టీ ఆదేశాలను పాటిస్తూ పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తాము అని తెలిపారు.అలాగే, పార్టీ నాయకత్వం తమకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ తిరిగి రాష్ట్రంలో మళ్లి బిఆర్ఎస్ అధికారం చేపట్టే దిశగా తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.



# ఈసీఐఎల్ లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్,

## మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్



**ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక)**ఈసీఐఎల్ చౌరస్తా నుంచి చక్రిపురం తెలంగాణ తల్లి విగ్రహం వరకు కుషాయిగూడ శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ట్రాఫిక్ విషయమై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.రోడ్డు కిరువైపులా దుకాణదారులు చిరు వ్యాపారులు రోడ్డుపై ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించవద్దని లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం సాయంత్రం నుంచి సంయుక్తంగా తిరుగుతూ అవగాహన కల్పించారు.బుధవారం నుంచి ప్రత్యేకంగా చేపట్టిన ట్రాఫిక్ అవగాహన తో రోడ్డు కిరువైపులా దుకాణదారులు చిరు వ్యాపారుల లో బాధ్యత పెరుగుతుందని ఫలితంగా ట్రాఫిక్ క్లియరెన్స్ ఏర్పడి వాహనదారులకే కాకుండా పాదచారులు ఇబ్బందులు లేకుండా గమ్యాలకు చేరుకోవడం జరుగుతుంది. చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ విజ్ఞాపన మేరకు ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ చేపట్టిన కుషాయిగూడ పోలీస్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు భాస్కర్ రెడ్డి, రామ లక్ష్మణ రాజు సిబ్బందికి చర్లపల్లి కాలనీల కుటుంబాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు,

# ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05**మోర్తాడ్ మండల కేంద్రంలోని తహసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి, ఉపాధి హామీ, పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ తదితర కార్యాలయల ను ట్రైనీ కలెక్టర్లు సందర్శించి అధికారులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ లు శుభం పవర్, సత్యం, అనూజ్, శశాంక్, మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల దేవి, ఎస్సై విక్రమ్, ఏపీవో శకుంతల, డిప్యూటీ తాసిల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి డిపో మేనేజర్ సునీత కు ఎండీ సజ్జనార్ సన్మానం

## సీపీఆర్ చేసి మహిళా ఆరోగ్యం కాపాడిన డీఎం



**తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 5** జగిత్యాల జిల్లా ప్రతినిధిజగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీతను ఆర్టీసీ ఎండి సజ్జనార్ అభినందించారు. జగిత్యాల కొత్త బస్టాండ్ లో ఇటీవల మహిళా ప్రయాణికురాలికి ఆరోగ్యం బాగాలేనందువల్ల ఆమెకు డీఎం సునీత సత్వరం సిపిఆర్ చేసి ఆసుపత్రికి పంపించి జీవితాన్ని కాపాడారు.మహిళా ఆరోగ్యాన్ని కాపాడి డీఎం చేసిన సేవలకు గాను ఆర్టీసి సంస్థ ఎండి సజ్జనార్ బుధవారం హైదారాబాద్ బస్ భవన్ సునీతకు అభినందనలు తెలియజేసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్టీసి డిపో ఉద్యోగులు కవిత, ఎస్టీఐ శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది బి ఆర్ రావు తదితరులు డిపో మేనేజర్ సునీత అభినందనలు తెలిపారు.

# విజయ విగ్నేశ్వర ఆలయంలో రోజారమణి ఆధ్వర్యంలో అన్నదానం

## పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు



**కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 5 ( తెలంగాణ పత్రిక)**కొత్తగూడెం ( ) సమంత కుంబ్ 2025 శుభ సందర్భముగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి వస్తున్న శుభ సందర్భంలో జీయర్ భక్తురాలు రోజా రమణి కొత్తగూడెంలోని విజయ విగ్నేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శంకర్ బాబు, కోనేరు చిన్ని, కొదుమూరి శ్రీనివాస్ రావు, అయితా ప్రకాష్, పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంక శ్రీనివాస్, గునపాటి ఆనంద్, జీవీ, నగేష్, మరియు విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యువతకు మాదక ద్రవ్యాల ను తరిమేయాలి

## మిషన్ పరివర్తన అవగాహన సదస్సు: షీ టీం సీఐ కే.కరుణాకర్



తెలంగాణ పత్రిక, నల్లగొండ ఫిబ్రవరి 5:నెహ్రూ యువ కేంద్ర ఎన్జీవో వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో మాదక ద్రవ్యాల పై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ఎస్పీ ఆదేశాల మేరకు ముఖ్యఅతిథిగా కోట కరుణాకర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హాజరై మాట్లాడుతూ మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వాడకం పట్ల కలిగే అనర్థాలను గురించి మాట్లాడుతూ డ్రగ్స్ వాడిన వారిని గుర్తించే టెస్ట్ కీట్లతో అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా డ్రగ్స్ వాడడం వల్ల చట్టపరంగా కఠిన శిక్షలు ఉన్నాయని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రాగింగ్ పై సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.

# మహాశివరాత్రి జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్ఐ



**పాలకుర్తి ఫిబ్రవరి 5 (తెలంగాణ పత్రిక):**పాలకుర్తి మండల కేంద్రం లోని ప్రముఖ పుణ్య క్షేత్రం వైనటువంటి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నెల 25 నుండి మార్చి 01 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల బందోబస్తు ఏర్పాట్ల కోసం బుధవారం పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ ఆలయంలోని కళ్యాణ మండపం. మెట్ల మార్గం, పరిసరాలను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల బందోబస్తుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ వెంకటయ్య, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు..

# యువత డ్రగ్స్,ఆన్లైన్ గేమ్స్ తో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

## -ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 05 (తెలంగాణ పత్రిక):**-యువత డ్రగ్స్,ఆన్లైన్ గేమ్స్ తో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఇబ్రహీంపట్నం ఏసిపి కెపీవీ రాజు అన్నారు.బుధవారం ఆకులమైలారం గ్రామంలో ఆన్లైన్ గేమ్స్,డ్రగ్స్,చెడు వ్యసనాలు,పేకాట ఇతర వ్యసనాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆన్లైన్ గేమ్స్ వల్ల యువత సూసైడ్ చేసుకుంటున్నారని అలాంటి గేములకు ఎవరు అలవాటు పడవద్దు అని అదేవిధంగా డ్రగ్స్,ఇతర మత్తు పానీయాలకు అలవాటు పడొద్దని సూచనలు చేసారు.అనంతరం గ్రామంలోని వ్యక్తులతో మాట్లాడి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఏ సమస్యలు వచ్చినా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని తెలిపారు.సైబర్ నేరాల పట్ల యువత అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఐ తేజంరెడ్డి,పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 105 సం.లు లచ్చమ్మ కన్నుమూత

## పాడె మోసిన మనుమరాళ్లు



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 5: మానుకోట జిల్లా ఇనుగుర్తికి మండల కేంద్రం కు చెందిన శతాధిక వృద్ధురాలు నరెడ్ల లచ్చుమ్మ(105)మంగళవారం రాత్రి కన్ను మూసింది. ఈమెకు ఐదుగురు కుమారులు నరేడ్ల నర్సయ్య,వెంకన్న, సోమన్న,నాగన్న ,లక్ష్మయ్య లతో సహా కూతురు భారతమ్మ ఉన్నారు.లచ్చుమ్మ తన సంతానంతో పాటుగా మనుమలు,మనుమరాండ్ర పట్ల ఆదరాభిమానాలు కురిపిస్తూ ఉత్సాహంగా గడిపేవారు.తమ బామ్మ, అమ్మమ్మ స్వర్గస్తురాలు కావడంతో ఆమె స్మృతులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురై వెక్కివెక్కి ఏడుస్తూ మహాప్రస్థాన యాత్రలో మనుమరాండ్రు పాడె మోశారు.

# బదిలీపై ఎస్బిఐ అటెండర్ వెంకటేశ్వర్లు

## నేలకొండపల్లిలో సుపరిచితుడుగా కొనసాగి.. కూసుమంచికి బదిలీ..!

## - ఘనంగా సన్మానించిన బ్యాంకు మేనేజర్ సిబ్బంది

**తెలంగాణ పత్రిక ప్రతినిధి/** నెలకొండపల్లిఅతను ఎస్ బి ఐ బ్యాంకులో 25 సంవత్సరాలుగా అటెండర్ గా పనిచేస్తూ పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ బి ఐకి బదిలీపై వెళుతున్న వెంకటేశ్వర్లు కు బ్యాంకు వినియోగదారులు బ్యాంకు మేనేజర్ సిబ్బంది ఘనంగా బుధవారం సన్మానించి వీడ్కోలు పలికారు. సుదీర్ఘకాలం పాటు నేలకొండపల్లి బ్యాంకులో పనిచేయడం వలన మండల కేంద్రంలోని ఖాతాదారులకు వినియోగదారులకు సుపరిచితుడుగా గుర్తింపు పొందినారు. ఈ సన్మాన కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు ఫీల్డ్ ఆఫీసర్ సత్య తదితరులతో పాటు బ్యాంక్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.